ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 30.06.2025 | సంపుటి : 11 | సంచిక : 342 | పేజీలు : 12 | వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# నక్సలిజాన్ని తుదముట్టిస్తాం

## నిజామాబాద్‌కు పసుపులో ప్రపంచకీర్తి

- నలభై ఏళ్ల పసుపు రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారు
- వారి సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉంది
- తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం
- నిజామాబాద్ జిల్లా పసుపు బోర్డు జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవంలో అమిత్ షా
- నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని వ్యాఖ్య
- కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) : తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా పసుపు ప్రపంచ స్థాయిలో కీర్తి ఘడించిందని, తెలంగాణ రాష్ట్రంలోని పసుపు రైతుల 40 ఏళ్ల కలను నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పసుపు బోర్డు కోసం బీజేపీ ఎంపీ అర్వింద్ తో పాటు రాష్ట్ర నేతలు ఎంతో పోరాటం చేశారని, ఎంపీ ధర్మపురి అర్వింద్ మాత్రం పట్టువీడని విక్రమార్కుడని గుర్తు చేశారు. ఇందూరు కేంద్రంగా పసుపు బోర్డు మంజూరు చేయడమే కాదు నిజామాబాద్కు చెందిన మిగతా 2లో..

"దేశ, ప్రపంచ స్థాయిలో నిజామాబాద్ పసుపు పంటకు గుర్తింపు దక్కేలా పసుపు బోర్డు ఏర్పాటుచేశాం. వ్యవసాయపరంగానే కాకుండా వ్యాపారపరంగా రైతులకు బోర్డు ఏర్పాటు మేలు జరగనుంది. పసుపు ప్రపంచమంతా ఎగుమతి కానుంది.బోర్డుకు అనుబంధంగా నిజామాబాద్‌లోనే భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ సహకార సంస్థల శాఖా కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నాం. ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎక్స్‌పోర్టింగ్ మరింత వేగంగా జరగడానికి దోహదపడుతుంది" - అమిత్‌షా,

## తెలంగాణ వ్యవసాయానికి సహకరించండి

### అమిత్‌షాకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

నిజామాబాద్(జనంసాక్షి):పసుపు రైతుల అనేక పోరాటాల ఫలితంగా పసుపు బోర్డు వచ్చిందని మంత్రి తుమ్మల అన్నారు. మోదీ ప్రభుత్వం రైతుల ఆకాంక్షలను గుర్తించి బోర్డును మంజూరు మిగతా 2లో..



## జనగణన మొదటి దశ ఏప్రిల్1 నుంచి..

### భారత జనాభా లెక్కల కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ప్రకటన

### ఈ మేరకు అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖ

న్యూఢిల్లీ(జనంసాక్షి):రాబోయే జనాభా లెక్కల కోసం గృహాల గుర్తింపు (హౌస్ లిస్టింగ్) కార్యకలాపాలు 2026 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతాయని భారత జనాభా లెక్కల కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తెలిపారు. ఇది జనాభా లెక్కల మొదటి దశ ప్రారంభాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో మిగతా 2లో..



# బనకచర్లపై రాజీలేదు

## ప్రాజెక్టుపై రేపు ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి పలువురు మంత్రులు

హైదరాబాద్(జనంసాక్షి):బనకచర్లపై రాజీలేని పోరాటం దిశగా రాష్ట్ర ప్రభుత్వం సాగుతోంది. ఈ మేరకు రేపు హైదరాబాద్‌లోని డాక్టర్ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టిలతో పాటు మంత్రి వర్గం హాజరు కానుంది. పాల్గొననున్న లోకసభ,రాజ్యసభ, శాసనమండలి,శాసనసభ్యులతో పాటు కార్పొరేషన్ చైర్మన్ లు,వివిధ కమిషన్ల చైర్మన్ లు,సభ్యులు. కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తల పెట్టిన గోదావరి-బనకచర్ల అంశంపై జులై 1 న రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించాలని నిర్ణయించింది.తెలంగాణా రాష్ట్ర ప్రజాప్రతినిధులందరికి నిజ నిజాలు తెలిపే విధంగా ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా ఆయన నీటిపారుదల రంగ అధికారులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి ఈ ప్రాజెక్టు నిర్మించడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు ఏ రకంగా దెబ్బ తింటున్నాయన్నది సమగ్రంగా వివరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జులై 1 మంగళవారం డాక్టర్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో మద్యాహ్నం 3 గంటలకు జరగనున్న ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు ముఖ్య అతిధులుగా మిగతా 2లో..



# జగన్నాథ యాత్రలో అపశృతి

## తొక్కిసలాటలో ముగ్గురి మృతి.. 50 మందికిపైగా గాయాలు

- దర్యాప్తునకు ఉన్నత స్థాయి కమిటీ..
- జిల్లా కలెక్టర్, ఎస్పీలపై బదిలీ వేటు



పూరీ(జనంసాక్షి):ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందగా..50 మందికి పైగా గాయపడ్డారు. మృతులను ప్రేమకాంత మొహంతి (80), బసంతి సాహూ (36), ప్రభాతి దాస్ (42)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు.పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రథయాత్ర ముగిసిన తర్వాత శనివారం జగన్నాథ ఆలయం నుంచి రథాలు శారద బలి వద్దకు చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 4.20 గంటల సమయంలో రథాలపై ఉన్న దేవతలను చూడటానికి భక్తులు గుండిచా ఆలయం వద్దకు భారీగా చేరుకున్నారు. దర్శనం కోసం అందరూ ఒక్కసారిగా ముందుకు రావడంతో తొక్కిసలాట నెలకొంది. వెంటనే స్పందించిన మిగతా 2లో..



## సమ్మె నిర్ణయం వెనక్కి..

### స్టైఫండ్ పెంపుతో జూనియర్ వైద్యుల ప్రకటన

హైదరాబాద్(జనంసాక్షి): సమ్మెకు వెళ్లడం లేదని తెలంగాణ జూనియర్ వైద్యులు ప్రకటించారు. ప్రభుత్వం స్టైఫండ్ పెంచడంతో సమ్మె నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించారు. స్టైఫండ్‌ను పెంచడంతోపాటు అన్ని వైద్య కళాశాల్లో సదుపాయాలు మెరుగు పరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని జూడాలు తెలిపారు.వైద్య విద్యార్థులకు 15 శాతం స్టైఫండ్ పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం మిగతా 2లో..

## భాజపా తెలంగాణ అధ్యక్షుడి నియామకానికి నోటిఫికేషన్ జారీ

వార్త 2లో

భద్రాచలం ఆదివాసీ మహిళలు

# గ్రేట్

## మిల్లెట్ బిస్కెట్‌ల తయారీపై మోదీ ప్రశంస



న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణలోని భద్రాచలం ఆదివాసి మహిళలు తయారు చేస్తున్న జొన్న బిస్కెట్లు లండన్ వరకు ఎగుమతి అవుతున్నాయని, మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లు తయా రు చేసిన విషయాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. దేశంలోని సామాజిక రక్షణ పథకాల గురించి, అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం, ఎమర్జెన్సీ 50వ వార్షికోత్సవం గురించి కూడా ఆయన మాట్లాడారు.మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. అంతేకాకుండా ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు.భారత జనాభాలో మిగతా 2లో..

# అవినీతిపై ఎందుకు విచారణ జరపరు?

## అమిత్‌షాకు ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్(జనంసాక్షి): కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ దిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంలా మారిందని నిజామాబాద్ గడ్డపై తేల్చి చెప్పిన మీరు.. కేంద్రమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో చెప్పగలరా అని అమిత్‌షాను ప్రశ్నించారు. మిగతా 2లో..

# భారత్ అకారణంగా మాపై రెండు సార్లు దాడికి చేసింది



## మరోసారి మాతో ఘర్షణకు దిగితే నిర్ణయాత్మకంగా ప్రతిస్పందిస్తాం : పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్

ఇస్లామాబాద్(జనంసాక్షి):భారత్ అకారణంగా రెండు సార్లు పాకిస్థాన్‌పై దాడికి పాల్పడిందని ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ నోరుపారేసుకున్నారు. న్యూఢిల్లీకి వ్యూహాత్మక ముందుచూపు కొరవడిందన్నారు. ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొడుతోందన్నారు. మరోసారి తమపై దాడికి పాల్పడితే మిగతా 2లో..



# జయహో హైడ్రా

## 60 ఏళ్లుగా చెరబట్టిన సర్కారు భూములకు విముక్తి

## ఎల్లారెడ్డిగూడ పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా

హైదరాబాద్(జనంసాక్షి): మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలను ఆదివారం హైడ్రా సిబ్బంది తొలగించారు. 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి వచ్చింది. సాయి సారధినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మిగతా 2లో..




## దమ్ముంటే నీ ప్రాణాలు కాపాడుకో..

### ఎంపీ రఘునందన్‌కు మరోసారి బెదిరింపు కాల్స్

హైదరాబాద్(జనంసాక్షి): భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి.'ఆపరేషన్ కగార్' ఆపాలంటూ రెండు వేర్వేరు నంబర్ల నుంచి వ్యక్తులు ఫోన్ చేశారు. ఏపీ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు 5 మిగతా 2లో..

# ఇజ్రాయెల్‌కు బుద్ధిచెప్తాం



## కాల్పుల విరమణ విషయంలో ఆ దేశ నిబద్ధతపై అనుమానం ఉంది

## ఒకవేళ ఉల్లంఘించి దాడులు చేసినా బదులిచ్చేందుకు సిద్ధం: ఇరాన్

టెహ్రాన్(జనంసాక్షి):కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంలో ఇజ్రాయెల్ నిబద్ధతపై పలు అనుమానా లు ఉన్నట్లు ఇరాన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దుల్ రహీం మౌ సావి తెలిపారు. ఒకవేళ శత్రుదేశం ఒప్పందాన్ని ఉల్లం ఘించి మరోసారి దాడులు చేసినా.. బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సౌదీ అరేబియా రక్షణశాఖ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్‌తో ఆదివారం జరిగిన భేటీ సందర్భంగా మౌసావి ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పు ల విరమణ షరతులకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉంటుం దా? లేదా? అన్నదానిపై మాకు చాలా సందేహాలు న్నా యి. అందుకే మేం అప్రమత్తంగా ఉన్నాం. ఒకవేళ శత్రుదేశం మరోసారి దాడులు చేస్తే.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. కచ్చితంగా బదులిస్తాం" అని మౌసావి అన్నారు. ఇరాన్ ఇప్పటి వరకు యుద్ధం ప్రారంభించలేదని, కేవలం ఇజ్రాయెల్ దాడులకు పూర్తి స్థాయిలో ప్రతిస్పందించిందని తెలిపారు. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన 6 రోజుల తర్వాత ఇరాన్ టాప్ మిలిటరీ కమాండర్ ఈ విధంగా స్పందించడం గమనార్హం. ఇరాన్‌లోని అణు స్థావరాలే లక్ష్యంగా జూన్ 13 నుంచి ఇజ్రాయెల్ గగనతల దాడులకు దిగిన సంగతి తెలిసిందే. అక్కడికి 12 రోజుల తర్వాత అమెరికా మధ్యవర్తిత్వంతో ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, రెండు దేశాలూ గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. శత్రుదేశం కదలికలపై దృష్టి పెట్టాయి. ప్రతిదాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి..


## యుద్ధం ముగించి హమాస్‌తో ఒప్పందం చేసుకోండి

### సంధి కుదర్చుకుని బందీలను వెనక్కి తీసురండి

### ఇజ్రాయెల్‌కు సూచించిన ట్రంప్

### ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ సహ వ్యవస్థాపకుడు అల్-ఇస్సా మృతి

వాషింగ్టన్(జనంసాక్షి):గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వేగంగా ముగించి.. సంధి కుదర్చుకోవాలని అమెరికా మిగతా 2లో..



ఉక్రెయిన్‌పై రష్యా సేనల

# ఉగ్రరూపం

## యుద్ధం మొదలయ్యాక అతిపెద్ద దాడి

- 477 డ్రోన్లు, 60 క్షిపణులతో విరుచుకుపడ్డ పుతిన్ సేనలు
- వీటిల్లో 249ని కూల్చేశామని.. మరో 226 ఎలక్ట్రానిక్ జామింగ్ వ్యవస్థల ప్రభావంతో కూలిపోయాయన్న కీవ్
- దాడిలో ఉక్రెయిన్‌కు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానం కూల్చివేత



కీవ్(జనంసాక్షి):యుద్ధం మొదలైన నాటి నుంచి అతిపెద్ద గగనతల దాడి ఉక్రెయిన్‌పై శనివారం రాత్రి జరిగింది. రష్యా మొత్తం 537 ఆయుధాలను ప్రయోగించింది.వీటిల్లో 477 డ్రోన్లు, 60 క్షిపణులు ఉన్నాయని ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. వీటిల్లో 249ని కూల్చేశామని.. మరో 226 ఎలక్ట్రానిక్ జామింగ్ వ్యవస్థల ప్రభావంతో కూలిపోయాయని తెలిపింది. ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమ్యూనికేషన్ కమాండర్ యూరీ ఇహ్నాట్ మాట్లాడుతూ.. గత రాత్రి అతిపెద్ద దాడి జరిగిందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా ఆయుధాలను ప్రయోగించినట్లు చెప్పారు. పోలాండ్ గగనతల రక్షణ కోసం మిత్రదేశాల యుద్ధ విమానాలు రంగంలోకి దిగినట్లు పేర్కొన్నారు. ఖెర్సాన్ ప్రావిన్స్‌లో జరిగిన దాడుల్లో ఒకరు మరణించినట్లు అక్కడి గవర్నర్ వెల్లడించారు. ఈ దాడిలో ఉక్రెయిన్‌కు చెందిన మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
30.06.2025

# జయహో హైడ్రా..

స్పందించి విచారణకు ఆదేశించారు. 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి సారధినగర్ పేరిట 35 ప్లాట్లతో లేఅవుట్ ఏర్పాటు చేశారు. 1,533 గజాల స్థలాన్ని పార్క్‌గా చూపించారు. లేఅవుట్ వేసిన నారాయణ ప్రసాద్ వారసులు పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించారు. అధికారులను మేనేజ్ చేసి ఇంటి నంబర్ కూడా తెచ్చుకున్నారు. ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్‌ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోకపోవటంతో సాయిసారధి నగర్ వాసులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్ర స్థాయిలో వివిధ శాఖలతో కలిసి హైడ్రా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి.. ఇవాళ ఆక్రమణలు తొలగించారు. 60 ఏళ్ల పోరాటం ఫలించిందని స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డిది అవగాహన రాహిత్యం


### మెట్రో డీపీఆర్ ఇచ్చింది గత వారమే

### ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు కిషన్‌రెడ్డి కౌంటర్



**హైదరాబాద్(జనంసాక్షి):** మెట్రో డీపీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. 'రేవంత్‌రెడ్డి కోసమో.. కాంగ్రెస్ పార్టీ కోసమో పని చేయం. తెలంగాణ ప్రజల కోసమే పని చేస్తాం. మెట్రో డీపీఆర్ గత వారమే కేంద్రానికి ఇచ్చారు. మెట్రో రైలు సాధ్యసాధ్యాలపై కేంద్రం పరిశీలిస్తోంది. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నా. దీనికి సంబంధించి సాయంత్రం నోటిఫికేషన్, రేపు నామినేషన్, ఎల్లుండి ఎన్నిక ఉంటుంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. 9 మంది గల్లంతు



**ఉత్తరకాశీ(జనంసాక్షి):** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలోని బార్‌కోట్–యుమునోత్రి మార్గం లో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 9 మంది గల్లంతయ్యారు. మరో 10 మందిని ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి స్పందించారు. తాజా పరిస్థితులపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వరదల కారణంగా చార్‌ధామ్ యాత్రను 24 గంటలపాటు అధికారులు నిలిపివేశారు. హరిద్వార్, రిషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, వికాస్ నగర్ వద్ద యాత్రికులను ఆపాలని స్థానిక యంత్రాంగానికి సమాచారమందించారు.

## భారత్ అకారణంగా మాపై రెండు సార్లు దాడికి చేసింది

నిర్ణయాత్మకంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. కరాచీలోని నేవల్ అకాడమీలో శనివారం జరిగిన కార్యక్రమంలో మునీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయ స్థిరత్వాన్ని పాకిస్థాన్ కాపడుతోందని పేర్కొన్నారు. భారత్ దుందుడుకు తనానికి పాక్ బలంగా స్పందించిందన్నారు. తమ దేశం ప్రాంతీయ శాంతిని దృష్టిలో పెట్టుకొని పరిపక్వంగా స్పందించిందన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేసే స్థితిలో ఉంటే.. భారత్ ఉద్రిక్తతలు సృష్టిస్తోందని వింత వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు కూడా మునీర్ ఇటువంటి వ్యాఖ్యలే చేశారు. శుక్రవారం ఆర్మీ ఆఫీసర్స్ కామన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో మాట్లాడుతూ భారత్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందని విచిత్ర వ్యాఖ్యలు చేశారు. న్యూదిల్లీ నెట్‌వర్క్‌కు అఫ్గానిస్థాన్ వేదికగా మారిందన్నారు. అక్కడి వారితో పాకిస్థాన్‌లో దాడులకు పాల్పడుతోం దన్నారు. 'అఫ్గానిస్థాన్‌తో పాక్ స్నేహ సంబంధాలను కోరుకుంటోంది. కానీ, ఆ దేశం భారత్ పోషిస్తున్న ఉగ్రవాదులకు వేదిక ఇవ్వకూడదని కోరుకుంటున్నామన్నారు. వాస్తవానికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కశ్మీర్ పాక్‌కు జీవనాడి అంటూ మునీర్ వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాతే బైసరన్ వ్యాలీలో ఉగ్రమూక పర్యాటకుల ప్రాణలను తీసింది. ఈ ఘటన ఇరు దేశాల మధ్య ఘర్షణకు దారి తీసింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దెబ్బకు దాదాపు 8 కీలక మిలిటరీ స్థావరాలు దెబ్బతిన్నాయి. వీటిల్లో పాక్ సైనిక ప్రధాన కార్యాలయానికి సమీపంలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్ కూడా ఉంది.

## కుట్రకోణంపైనా దర్యాప్తు

### ఎయిరిండియా దుర్ఘటనలో కేంద్రం విచారణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఎయిరిండియా విమానం ఏఐ 171 దుర్ఘటన కేసులో కుట్ర కోణంపై కూడా దృష్టిపెట్టినట్లు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహొల్ వెల్లడించారు. ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఈ కేసు దర్యాప్తు చేస్తోందని చెప్పారు. పుణెలో జరుగుతున్న ఓ కాన్‌క్లేవ్‌లో ఆయన మాట్లాడారు.

# నక్సలిజాన్ని తుదముట్టిస్తాం

రైతు బిడ్డ పల్లె గంగారెడ్డి ఆ బోర్డుకు ఛైర్మన్ చేశామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం బోర్డును ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా ప్రపంచానికి నిజామాబాద్ పసుపు ఎగుమతి అవుతుందని, నిజామాబాద్ పసుపుకు రాజధానిలా మారాలని అమిత్ షా ఆకాంక్షించారు. మూడు నాలుగు సంవత్సరాల్లోనే నిజామాబాద్ పసుపు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుందని చెప్పారు. ఆర్గానిక్ పసుపు ఉత్పత్తితో పాటు మార్కెటింగ్కు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఒక బిలియన్ డాలర్ పసుపు ఎగుమతులే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తోందని చెప్పారు. ప్రపంచంలో పసుపునకు డిమాండ్ ఉన్న దృష్ట్యా అందులో ఉండే ఔషధ గుణాలపై ప్రచారం నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఎగుమతులకు కావాల్సిన చర్యలను తాము తీసుకుంటామన్నారు. పసుపు ప్రొడక్షన్, ప్యాకేజింగ్, ఎక్స్పోర్ట్స్ తదితర అంశాలపై పసుపు బోర్డు ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామన్నారు. ప్రపంచం అంతా నిజామాబాద్ పసుపు గుబాళిస్తుందన్నారు. భారత్ ఆర్గానిక్ కార్పొరే షన్, ఎక్స్పోర్ట్ కార్పొరేషన్లను కూడా ఇందూరులో ఏర్పాటు చేసి కొనుగోలు, రవాణా, ఎగుమతి పసుపు బోర్డు చూసుకుంటుందని షా వివరించారు.

**నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి**

నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగి పోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. "పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసింది. ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో పాకిస్థాన్‌కు, ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదాన్ని మాత్రమే కాదు.. దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం. నక్సలిజాన్ని తుదముట్టిం చాలా లేదా? మీరే చెప్పండి. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేశారు. తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుం ది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భాజపా విజయం ఖాయమైందని తెలుస్తోందన్నారు. ఇచ్చిన హామీ



ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపు బోర్డు సాధించారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాల యాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తు న్నాం. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారు. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నా యి. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగు మతి అవు తుంది. భారాస సర్కార్ అవినీతికి పాల్ప డిందా? లేదా? ధరణి పోర్టల్, కాళేశ్వరం.. ఇలా అనేక అంశాల్లో భారాస ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిల్లీకి ఏటీఎంగా మార్చేసింది. తెలంగాణలో భారాస పోయింది.. కానీ, అవినీతి పోలేదు" అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన చేసిన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు తెలంగాణ ప్రజలు, రైతాంగం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ కో–ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హోంశాఖ మంత్రి ప్రకటించినట్లు తెలిపారు. నేషనల్ కో–ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్‌కి సంబంధించిన బ్రాంచ్ ఆఫీస్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేయబోతున్నట్లు అమిత్‌షా వెల్లడించారని చెప్పారు. "భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు వాటిని అమలు చేయాలని భాజపాను అడుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాది కాదు. కేవలం భాజపా ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాత్రమే మాది. కాంగ్రెస్ హామీలను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలి. మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు? కిషన్‌రెడ్డి ఏం తెచ్చారనే విచిత్ర వాదన వినిపిస్తోంది. అధికారంలో కాంగ్రెస్ నేతలు ఉండి హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వేయడం ఏంటి? ఇచ్చిన హామీలను కాంగ్రెస్ కచ్చితంగా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నా"అని కిషన్‌రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నిజామాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రసంగించారు.

## తెలంగాణ వ్యవసాయానికి సహకరించండి: తుమ్మల

చేయడం సంతోషకరమన్నారు. అందులోనూ ఇందూరుకు బోర్డు రావడం గర్వకారణమన్నారు. ఇందుకోసం ఎంపీ అర్వింద్ ఎంతో కృషి చేశారన్నారు. ప్రధాని మోదీతో పాటు అమిత్షాను పలుమార్లు కలిసి బోర్డు తీసుకురావడానికి కృషి చేసిన అర్వింద్ను అభినందించారు. తెలంగాణ రైతులను రాజులను చేయడానికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ, అమిత్షా సహకా రంతో ఎంపీ అర్వింద్ పసుపుబోర్డు సాధించారని జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి పేర్కొన్నారు. పసుపు బోర్డు కోసం ఈ ప్రాంత రైతులు ఏళ్లుగా ఎదురుచూశారన్నారు. జాతీయ కార్యాలయం సైతం నిజామాబాద్లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. 30ఏళు గా బీజేపీ కార్యకర్తగా పనిచేశానని.. నాలాంటి సామాన్య కార్యకర్తకు పసుపుబోర్డు జాతీయ అధ్యక్షుడి హోదా ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉన్నతి కోసం మోదీ కృషి చేస్తున్నారన్నారు. పీఎం మోదీ ఆధ్వర్యంలో పసుపు ఎగుమతులను 2030 వరకు మరింత పెంచేందుకు బోర్డు తరపున కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సమ్మె నిర్ణయం వెనక్కి..

ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్, డెంటల్ విద్యార్థులకు ఈ పెంపు వర్తించనుంది. సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల గౌరవ వేతనం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజా పెంపుతో ఇంటర్న్‌లకు నెలకు రూ. 29,792 స్టైఫండ్ లభించనుంది. పీజీ డాక్టర్లకు ఫస్ట్ ఇయర్‌లో రూ. 67,032, సెకండ్ ఇయర్‌లో రూ. 70,757, ఫైనల్ ఇయర్‌లో రూ. 74,782 గౌరవ వేతనం ఇవ్వనున్నారు. కాగా తెలంగాణలో వైద్య విద్యార్థులకు 15 శాతం స్టైఫండ్ పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్, డెంటల్ విద్యార్థులకు ఈ పెంపు వర్తించనుంది. సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల గౌరవ వేతనం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజా పెంపుతో ఇంటర్న్‌లకు నెలకు రూ. 29,792 స్టైఫండ్ లభించనుంది. పీజీ డాక్టర్లకు ఫస్ట్ ఇయర్‌లో రూ. 67,032, సెకండ్ ఇయర్‌లో రూ. 70,757, ఫైనల్ ఇయర్‌లో రూ. 74,782 గౌరవ వేతనం ఇవ్వనున్నారు.

## దమ్ముంటే నీ ప్రాణాలు కాపాడుకో..

బృందాలు రంగంలోకి దిగాయని వారు తెలిపారు. తమ టీమ్‌లు హైదరాబాద్‌లో ఉన్నాయని.. మరికాసేపట్లో చంపేస్తామని హెచ్చరించారు. దమ్ముంటే కాపాడుకోవాలన్నారు. మా ఫోన్లు ట్రేస్ చేసేందుకు యత్నిస్తున్నారని.. తమ సమాచారం దొరకదని చెప్పారు. ఇంటర్నెట్ కాల్స్ వాడుతున్నామని.. ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమన్నారు. జూన్ 23న ఎంపీకి తొలిసారి బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో ఆయన డీజీపీ, మెదక్, సంగారెడ్డి ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. బెదిరింపుల నేపథ్యంలో రఘునందన్‌రావుకు ప్రభుత్వం ఎస్కార్ట్ వాహనంతో పాటు అదనపు సిబ్బందితో రక్షణ కల్పించింది. రఘునందన్‌రావు రెండురోజుల క్రితం యశోద ఆస్పత్రిలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం మళ్లీ బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో రఘునందన్‌రావు మరోసారి ఆస్పత్రి నుంచే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## భాజపా తెలంగాణ అధ్యక్షుడి నియామకానికి నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్(జనంసాక్షి):**

భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామకానికి నోటిఫికేషన్ వెలువడింది. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. భాజపా రాష్ట్ర కార్యాలయంలోనే ఎన్నిక ప్రక్రియ జరగనుంది. ఎల్లుండి నూతన అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భాజపా తెలంగాణ ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ తెలిపారు. కేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కేంద్రమంత్రి శోభా కరంద్లాజే వ్యవహరిస్తారు.

## భద్రాచలం ఆదివాసీ మహిళలు గ్రేట్

64 శాతం కన్నా ఎక్కువ మంది దాదాపు 95 కోట్లమంది ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని ప్రధాని మోదీ వివరించారు. 2015లో సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్ల మందికి అందేవని గుర్తుచేశారు. శాశ్వత అంధత్వానికి దారితీసే ట్రాకోమా వ్యాధి నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ నిర్ధరించిందని 123వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో మోదీ తెలిపారు. చాలాకాలం తర్వాత అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైందన్న ప్రధాని మోదీ, యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తవడాన్ని మన్‌కీ బాత్‌లో ప్రస్తావించిన ప్రధాని, ఎమర్జెన్సీపై పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ వంటి వారిని మనం స్మరించుకోవాలనీ అది రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు.

## బనకచర్లపై రాజీలేదు

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లతో సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం హాజరు కానున్నారు. అంతే గాకుండా తెలంగాణా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యసభ,లోకసభ సభ్యులు,శాసన మండలి,శాసనసభ్యులతో పాటు కార్పొరేషన్ చైర్మన్ లు డైరెక్టర్ లు వివిధ విభాగాలకు చెందిన కమిషన్ల చైర్మన్ లు,సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# జగన్నాథ యాత్రలో అపశృతి



భద్రతా బలగాలు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిం చాయి. ఈ ఘటనపై ఒడిశా మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. పూరీ రథయాత్రకు శనివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక జనసమూహం, అలసట కారణంగా దాదాపు 750 మంది భక్తులు అస్వస్థతకు గురవ్వడంతో అధికారులు వారిని ఆస్పత్రికి తరలించారు. వారిలో చాలామందిని ప్రథమ చికిత్స తర్వాత డిశ్చార్జ్ చేశారు. తీవ్ర అనారోగ్యానికి గురైన 12 మంది భక్తులు కటక్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

దర్యాప్తునకు ఉన్నత స్థాయి కమిటీ..

ఈ ఘటనపై ఒడిశా సీఎం మోహన్ చరణ్ స్పందించారు. ప్రభుత్వం తరపున క్షమాపణలు కోరారు. భద్రతా వైఫల్యంపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామన్నా రు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే తొక్కిసలాట చోటుచేసుకుందని భక్తులు ఆరోపించారు. అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కలెక్టర్, ఎస్పీలపై బదిలీ వేటు

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఒడిశా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్ పూరీ పోలీస్ సూపరింటెండెంట్ వినిత్ అగర్వాల్‌లను బదిలీ చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఖుర్దా కలెక్టర్ చంచల్ రాణా నూతన జిల్లా మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని.. ప్రస్తుతం ఏడీజీ (క్రైమ్)గా ఉన్న సీనియర్ పోలీసు అధికారి పినాక్ మిశ్రా ఎస్పీగా విధుల్లో చేరతారని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున 4.20 గంటల సమయంలో రథాలపై ఉన్న దేవతలను చూడటానికి గుండిచా ఆలయం వద్దకు భక్తులు భారీగా చేరుకోవడంతో తొక్కిసలాట నెలకొంది. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే తొక్కిసలాట నెలకొందని భక్తులు ఆరోపించారు. రద్దీకి అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయలేదని.. అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలమంది భక్తులు రథయాత్రకు వస్తారని తెలిసినా అధికారులు సరైన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ ఘటనపై ఒడిశా సీఎం మోహన్ చరణ్ స్పందించారు. ప్రభుత్వం తరపున క్షమాపణలు భక్తులను క్షమాపణలు కోరారు. భద్రతా వైఫల్యంపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రథయాత్ర ముగిసే వరకు ఎటువంటి అసాధారణ ఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

# జనగణన మొదటి దశ ఏప్రిల్ 1 నుంచి..

పేర్కొన్నారు. పర్యవేక్షకులు, గణకుల నియామకాలు రాష్ట్రాలు, జిల్లా పరిపాలన సహకారంతో జరుగుతుందని వెల్లడించారు. జనాభా లెక్కింపు కార్యక్రమం రెండు దశల్లో జరగనుంది. మొదటి దశలో గణకులు ఇంటింటికి వెళ్లి గృహాల గుర్తింపు ప్రక్రియ చేపట్టనున్నారు. ఇందులో ప్రతి ఇంటి గృహ పరిస్థితులు, ఆస్తులు, సౌకర్యాల గురించి సమాచారం సేకరిస్తారు. ఆ తర్వాత రెండో దశలో ఇంటింటికి వెళ్లి జన గణన చేపడతారు. ప్రతి ఇంట్లోని జనాభా, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వివరాలను తీసుకుంటారు. ఇది 2027 ఫిబ్రవరి 1 నాటికి జరగనుంది. జనగణనతో పాటు కుల గణన కూడా జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటనలో తెలిపింది. జనగణన కార్యకలాపాల కోసం 34 లక్షలకు పైగా గణకులు, పర్యవేక్షకులు, సుమారు 1.3 లక్షల జనాభా గణన కార్యకర్తలను నియమించనున్నారు. మరికొద్ది రోజుల్లో చేపట్టనున్నది 16వ జనాభా గణన. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎనిమిదవది. రాబోయే జనాభా గణనను మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించి డిజిటల్ విధానంలో నిర్వహిస్తారు. డిజిటల్ విధానంతో జనాభా లెక్కించేందుకు అధికారులతోపాటు ప్రజలకూ అవకాశం ఇవ్వనున్నారు. రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణన కమిషనర్ కార్యాలయం పౌరులను అడగడానికి దాదాపు 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసింది. ఈ సర్వేలో ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, బైక్, కారు, జీప్, వ్యాన్), గృహోపకరణాలు (రేడియో, టీవీ, ట్రాన్సిస్టర్) వంటి వస్తువుల యాజమాన్యం గురించి ప్రజలను అడుగుతారు. తృణధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, లైటింగ్, మరుగుదొడ్ల వాడకం, స్నానం, వంటగది సౌకర్యాలు, వంట కోసం ఉపయోగించే ఇంధనం, ఎల్పీజీ/పీఎన్జీ కనెక్షన్ గురించి కూడా అడుగుతారు. ఇంటి ఫ్లోరింగ్, గోడలు, పైకప్పు కోసం ఉపయోగించిన మెటీరియల్, నివాసితుల సంఖ్య, ఇంటి గదుల సంఖ్య, ఇంటి యజమాని గురించి ప్రశ్నలు ఉంటాయి. జనగణన నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సీఎస్?లకు భారత జనాభా లెక్కల కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. జనాభా లెక్కల ప్రక్రియకు తుది తేదీగా పరిగణించే ఈ ఏడాది డిసెంబర్ 31కి ముందు పరిపాలనా యూనిట్ల సరిహద్దుల్లో ఏవైనా ప్రతిపాదిత మార్పులు చేయాలని అందులో కోరారు. జనగణన కోసం అన్ని గ్రామాలు, పట్టణాలను ఏకరీతి గణన బ్లాక్?లుగా విభజించామని పేర్కొన్నారు. జనగణన సమయంలో ఎటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రతి బ్లాక్?కు ఒక గణకుడిని నియమిస్తామని వెల్లడించారు. 2026 ఏప్రిల్ 1 నుంచి హౌస్ లిస్టింగ్ ఆపరేషన్లు, సూపర్ వైజర్లు, గణకుల నియామకం, వారి మధ్య పని విభజన జరుగుతుందని మృత్యుంజయ్ కుమార్ తెలిపారు. 2027 ఫిబ్రవరి 1 నాటికి జనగణన ప్రారంభమవుతుందని వెల్లడించారు. డిసెంబర్ 31 లోపు మున్సిపల్ కార్పొరేషన్లు, రెవెన్యూ గ్రామాలు, సబ్ డివిజన్లు, జిల్లాల సరిహద్దుల్లో ఏవైనా ప్రతిపాదిత మార్పులు చేయాలని అన్ని విభాగాలను ఆదేశించాలని అన్ని రాష్ట్రాల సీఎస్?లను కోరారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. ఆ తర్వాత కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణన నిలిచిపోయింది. తాజాగా 16వ జనగణనకు సిద్ధమైంది కేంద్రం.

## యుద్ధం ముగించి హమాస్‌తో ఒప్పందం చేసుకోండి

అధ్యక్షుడు ట్రంప్ కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు పెట్టారు. "గాజాలో ఒప్పందం చేసుకోండి. బందీలను వెనక్కి తీసురండి" అని పేర్కొన్నారు. ఆయన గతంలో ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆమోదించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ఒత్తిడి తెచ్చినట్లైంది. గాజాలో వచ్చేవారం సంధి కుదురుతుందని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మరోసారి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం గమనార్హం. నెతన్యాహుపై కేసులను వదిలేయాలని ఇజ్రాయెల్ ప్రాసిక్యూటర్లను అభ్యర్థించిన కొన్ని గంటల్లోనే ఈ పోస్టును పెట్టడం విశేషం. ఇజ్రాయెల్ ప్రధాని ప్రస్తుతం హమాస్‌తో చర్చలు జరుపుతున్నారని.. ఆ ఒప్పందం కుదిరితే బందీలు వెనక్కి వస్తారని ట్రంప్ పేర్కొన్నారు. గత బుధవారం ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ ఇజ్రాయెల్ ప్రధానిపై కేసులు కేవలం వేధింపులు అనే అర్థం వచ్చేట్లు పోస్టు పెట్టారు. ఇరాన్‌పై యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడి మద్దతుకు నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్‌కు సహాయన్ని కూడా అగ్ర రాజ్యం గణనీయంగా పెంచింది. వాషింగ్టన్ నుంచి ప్రపంచంలో మరే దేశానికి అంత స్థాయిలో ఆర్థిక సాయం అందలేదు. అక్టోబర్ 7వ తేదీ హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి వందల మందిని హత్య చేసింది. 251 మందిని బందీలుగా పట్టుకుపోయింది. వీరిలో కొందరు ప్రాణాలు కోల్పోగా.. 49 మంద ఇప్పటికీ హమాస్ చెరలోనే ఉన్నట్లు భావిస్తున్నారు.

**ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ సహ వ్యవస్థాపకుడు అల్–ఇస్నా హతం**

గాజాపై శుక్రవారం చేసిన దాడుల్లో హమాస్ సహ వ్యవస్థాపకుడు, సైనిక విభాగ కీలక నేత అయిన మహమ్మద్ ఇస్నా అల్–ఇస్నాను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. గాజాలోని సబ్రా ప్రాంతంలో జరిగిన వైమానిక దాడిలో అతడు మరణించినట్లు తెలిపింది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడికి అతడే ప్రణాళిక రచించి, అమలు చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. టెల్ అవీవ్‌పై హమాస్ చేసిన మరిన్ని దాడుల్లో కూడా ఇస్నా హస్తం ఉన్నట్లు తెలిపింది. దాడుల్లో దెబ్బతిన్న గాజాలోని హమాస్ సంస్థాగత వ్యవస్థలను పునరుద్ధరించడానికీ అతడు పని చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మహమ్మద్ ఇస్నా గతంలో గాజా స్ట్రిప్‌లో హమాస్ బలగాలను తయారు చేయడం, వారికి శిక్షణనివ్వడంలో కీలక పాత్ర పోషించాడు. అక్టోబర్ 7 దాడి తర్వాత ఇజ్రాయెల్ హమాస్‌లోని అనేక మంది ఉన్నత స్థాయి అధికారులను హతమార్చింది. వీరిలో హమాస్ చీఫ్ యాహ్యా సిన్వార్, ముఖ్య నేత సలేహ్ అరౌరీ హెజ్‌బొల్లా నిఘా అధినేత అబ్బాస్ అల్–హసన్ వాహ్బీ, అక్టోబరు 7 నాటి దాడుల కీలక సూత్రధారి అబ్దల్ హదీ సబా (%ఖూఎఝ్రశ్రీ–ఝఒఅ ఝఝుఝెుష్ట%) వంటి వారు ఉన్నారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ (%×ంథువశ్రీ%)పై హమాస్ (%ఝఝుం%) దాడి చేయడంతో సుమారు 1,200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని ఆ సంస్థ బంధించి గాజాకి తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదలవగా.. ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే పలు ఘటనల్లో మరికొందరు మృతి చెందారు. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 45,541 మంది ప్రాణాలు కోల్పోయారు. 1,08,338 మందికి గాయాలయ్యాయని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వ శాఖ పేర్కొంది.

## అవినీతిపై ఎందుకు విచారణ జరపరు?

కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీతో అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణ జరపడానికి ఏం అడ్డు వస్తుందో తెలంగాణ ప్రజలకు వివరించాలన్నారు. "దిల్లీలో కాంగ్రెస్‌తో భాజపా కుస్తీ.. తెలంగాణలో మాత్రం దోస్తీ అన్నట్లుగా సాగుతున్న కుమ్మక్కు రాజకీయాల వల్లే రేవంత్‌ను వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా? తెలంగాణ ప్రజల గొంతుకై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న భారాసను ఒంటరిగా ఎదుర్కోలేక.. రేవంత్‌ను భాజపా పావుగా వాడుకుంటున్న మాట వాస్తవం కాదా? గతంలో ప్రధాని మోదీ వచ్చినప్పుడు ఏకంగా రాహుల్–రేవంత్ కలిసి ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కానీ, దర్యాప్తునకు మాత్రం నేటికీ ఆదేశించలేదు. ప్రధానిగా మోదీ, కేంద్రమంత్రిగా మీరు తెలంగాణకు వచ్చి కేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ దిల్లీకి మూటలు పంపుతున్న కాంగ్రెస్ సీఎం అక్రమాలకు కేంద్రం అడ్డుకట్ట వేయలేదా? దేశంలో నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలక పాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్ట కరం. 8 మంది ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా భాజపా చేస్తున్న అన్యాయన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉన్నారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి? అని అన్నారు

# చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తులకు అద్భుత స్పందన





**బీసీ చేతి వృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు**

**వృత్తి కళాకారులకు త్వరలో శిక్షణ**

**ప్రజల్లో పెరిగిన పర్యావరణ స్పృహ**

**ఐదు రోజుల ఎగ్జిబిషన్ ముగింపు**



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాల సందర్భంగా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదురోజుల ప్రదర్శన నేటితో ముగిసింది. ఈనెల 25 నుంచి ఐదు రోజులుగా నిర్వహించిన బిసి చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శించారు. ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహం పక్కన గల ప్రదేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వివిధ చేతి వృత్తుల వారు మొత్తం 30 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ఐదు రోజుల్లో వేలాది మంది పర్యావరణ ప్రేమికులు విచ్చేశారు. కుమ్మరి వారు తయారుచేసిన మట్టిపాత్రలు, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసలవారి సామగ్రి అలాగే పోచంపల్లి, గద్వాల, నారాయణ పేట మొదలైన చేనేత ఉత్పత్తులు, గౌడన్నలచే 'నీరా' స్టాల్, ఇతర బిసి వర్గాలు తయారుచేసిన వస్తువులను ప్రజలు కొనుగోలు చేశారు. తెలంగాణ వంటకాలు, చేపలు, రొయ్యల వంటకాలను ఆస్వాదించారు.

### సీఎం రేవంత్‌కు, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు

బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. మాకు ఇంత మంచి అవకాశం కల్పించారు. మా చేతివృత్తుల వారికి చేయూత నిచ్చారు. ఇంకా ఇలాంటి ప్రదర్శన లు ఎన్నో ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

**– నర్సింహ, మేదరి కళాకారుడు,**

### పూసల కులం వారికి చేయూత నివ్వాలి

చేతి వృత్తుల వారి సృజనాత్మకత ప్రతిబింబించే ఆ ప్రదర్శనకు ప్రముఖులు, ప్రజలు విచ్చేసి తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేశారు. పూసల కులం వారికి చేయూత నివ్వాలి.

**– ధనలక్ష్మి, నల్లగొండ.**

### మట్టికుండలు బాగా నచ్చాయి

పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచేలా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన అభినందనీయం. వెదురు వస్తువులు, మట్టి కుండల బాగా నచ్చాయి.

**– సౌమ్య, ఐశ్వర్య, హైదరాబాద్**

### నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావడం సంతోషం

బీసీ చేతివృత్తుల వారి పర్యావరణ హితమైన ఉత్పత్తుల ప్రదర్శనకు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావడం సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల వారికి చేయూత నిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఇక్కడికి వచ్చిన చేతివృత్తుల వారికి ఉచితంగా స్టాల్ ఇవ్వడంతో పాటు వసతి భోజన సదుపాయాలు కల్పించాం. ప్రతి ఏడాది ఇలాంటి ప్రదర్శన ఏర్పాటు చేయాలని వృత్తి కళాకారుల నుంచి వస్తున్న అభ్యర్థనను ప్రభుత్వానికి తెలియచేస్తాం. వచ్చే నెలలో వృత్తి కళాకారుల కు ఆధుని పద్ధతులలో శిక్షణ అందిస్తున్నాం.

**– అలోక్ కుమార్, సిఇవో, ఎంబిసి కార్పొరేషన్, బీసీ సంక్షేమ శాఖ.**

### పర్యావరణ హిత వస్తువులు కొనుగోలు చేయాలి

పర్యావరణ హితమైన, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం. ఈ ప్రదర్శన ద్వారా వృత్తి కళాకారుల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం తో పాటు ప్రజలకు అందుబాటులోకి పర్యావరణ హితమైన వస్తువులను కొనుగోలు చేసే అవకాశం కల్పించారు.

**– సురేష్ గుప్త, పర్యావరణ వేత్త**

### మట్టి కుండల బోనాలు ఆకట్టుకున్నాయి

బోనాల సందర్భంగా మట్టి కుండలకు ప్రత్యేక అలంకరణ చేశాం. బోనం కుండలు, మట్టి పాత్రలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయడం సంతోషం గా ఉంది. తాటి ఆకులతో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. ఐదు దశాబ్దాల నుంచి వేలాది మంది కి శిక్షణ ఇచ్చాను. ఇప్పుడు మార్కెటింగ్ కల్పించడం ఆనందంగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి అవకాశం ఇవ్వలేదు.

**– కెబిటి సుందరి, తాటి ఉత్పత్తుల ట్రైనింగ్ హెడ్**

### మట్టి ఇంటికి, వంటికి మంచిది

మట్టి గణపతులు, రాఖీలు, నగలు చేసేందుకు బీసీ కార్పొరేషన్ శిక్షణ ఇచ్చారు. మేం స్వయం గా తయారు చేసిన ఉత్పత్తులను నేరుగా ప్రజలు కు అందించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మట్టి వస్తువులకు ఎంత ఆదరణ ఉంది. ప్రదర్శన కు వచ్చిన వారు చిన్నాపెద్దా తేడా లేకుండా మట్టి కుండలను తయారు చేయడం సంతోషంగా అనిపించింది. మట్టి ఇంటికి, వంటికి మంచిది అన్నవిషయం అందరికీ తెలియాలి అన్నదే మా తాపత్రయం.

**– ధనలక్ష్మి, వర్షిణి, కుమ్మరి కళాకారులు, సంగారెడ్డి**




# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అరుదైన అవార్డు

**వృద్ధి రేటు సాధిస్తున్న విమానాశ్రయాల్లో నాల్గో స్థానం**

**పలు విదేశీ నగరాలకు గణనీయంగా ప్రయాణికులు**

**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** శంషాబాద్ విమానాశ్రయం అరుదైన ఘనత సాధించింది. అంతర్జాతీయంగా అత్యంత వేగంగా వృద్ధి రేటు సాధిస్తున్న విమానాశ్ర యాల్లో నాల్గో స్థానంలో నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 25.6 శాతం ప్రయాణికులు అదనంగా రాజీవ్ గాంధీ ఎయిర్పోర్టు నుంచి ప్రయాణాలు చేశారని ఏవియేషన్ ఏ టూ జెడ్ ఛానెల్ ఒక ప్రకటనలో వెల్లడించింది.

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ ఎయిర్పోర్టు నుంచి రాకపోకలు సాగిస్తున్న విమానయాన సంస్థలు సంవత్సరంలో 3.39 లక్షల అదనపు సీటింగ్ను ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చాయని తెలిపింది. చైనాలోని గ్వాంగ్‌జూ అంతర్జాతీయ విమానాశ్రయం 4.07 లక్షల అదనపు సీట్లతో ప్రథమ, హాంకాంగ్ (4.04లక్షల సీట్లు) ద్వితీయ, షాంఘై (3.53 లక్షల సీట్లు) 3వ స్థానంలో నిలిచాయి. మరోవైపు బెంగుళూరు విమానాశ్రయం ఆరో స్థానం దక్కించుకుందని ఏవియేషన్ ఛానల్ వివరించింది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో శంషాబాద్ ఎయిర్పోర్టు నుంచి మొత్తం 2.13 కోట్ల మంది రాకపోకలు సాగించారు. ఇదే రద్దీ కొనసాగితే వచ్చే సంవత్సరం ఈ సంఖ్య మూడు కోట్లు దాటినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు.

### పెరుగుతున్న ప్రయాణికులు

హైదరాబాద్ నుంచే దుబాయ్, అబుధాబి, దోహ వంటి పలు విదేశీ నగరాలకు వెళ్లేవారు గణనీయంగా పెరుగుతున్నారు. దుబాయ్కు నెలకు 93 వేల మంది వెళ్లగా, దోహాకు 42 వేల మంది, అబుధాబీకి 38 వేల మంది, జెడ్డాకు 31 వేల మంది, సింగపూర్కు 31 వేల మంది ప్రయాణిస్తున్నారని శంషాబాద్ విమానాశ్రయ అధికారులు చెబుతున్నారు. అలాగే తన రోజువారీ గరిష్ఠ సగటు ప్రయాణి కుల సంఖ్యను 75 వేలను కూడా శంషాబాద్ విమానాశ్రయం జనవరి 18న దాటేసింది. ఆ ఒక్కరోజే 94 వేల మంది ఇక్కడి నుంచి రాకపోకలు సాగించారని ఎయిర్పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన వారు కూడా విదేశీ ప్రయాణాలకు ఈ విమానా శ్రయాన్ని ఎంచుకోవడం రాకపోకలు పెరగడా నికి ఒక కారణంగా చెప్పవచ్చు. అలాగే హైదరా బాద్లో తరచూ జాతీయ, అంతర్జాతీయ సద స్సులు జరుగుతుండటం వంటి పరిణామాలు ప్రయాణికుల వృద్ధికి దోహదం చేస్తున్నాయి.

# ఆదిలాబాద్‌లో ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు బోల్తా..

**25 మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

**ఆదిలాబాద్ (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని అమరావతికి వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు గుడిహత్నూర్ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. రాత్రి వేళ వంకరగా ఉన్న రహదారిపై బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న గట్టిపై ఢీకొంది. దీంతో బస్సు బోల్తా పడటంతో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అత్యవసర సేవల బృందాలు స్పందించాయి. గాయపడినవారిని సమీప ఆస్పత్రికి తరలించగా, తీవ్రమైన గాయాలున్న ఒకరిని ఆదిలాబాద్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అధిక వేగం లేదా రోడ్డు పరిస్థితులే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నారు. బస్సులో యాంత్రిక లోపాలు ఉన్నాయా అనే కోణంలోనూ విచారణ కొనసాగుతోంది. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రమాదం ప్రైవేట్ బస్సు సేవల భద్రతాపై మరోసారి ప్రశ్నలు తీసుకొచ్చింది. గతంలో కూడా ఆరెంజ్ ట్రావెల్స్‌కు సంబంధించిన ప్రమాదాలు సంభవించడంతో, డ్రైవర్ల శిక్షణ, వాహన నిర్వహణపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# జర్నలిస్ట్ స్వేచ్ఛ ది ముమ్మాటికి హత్యే!

**స్వేచ్ఛను హత్య చేసిన పూర్ణ చందర్‌ను అరెస్టు చేయాలి**

**చైతన్య మహిళా సంఘం**

జర్నలిస్ట్ స్వేచ్ఛ ది ముమ్మాటికి హత్యేనని, స్వేచ్ఛను హత్య చేసిన పూర్ణ చందర్‌ను వెంటనే అరెస్టు చేయాలని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కో-కన్వీనర్ రాధా, శ్రీదేవి డిమాండ్ చేశారు. వివిధ టీవీ మాధ్యమాల్లో యాంకర్‌గా, జర్నలిస్ట్‌గా వర్క్ చేస్తున్న రచయిత, తెలంగాణ ఉద్యమకారిణి స్వేచ్ఛ కొంత కాలంగా పూర్ణచందర్‌తో లివింగ్ రిలేషన్ లో ఉన్నారని, పూర్ణ చందర్ కూడా వివిధ టీవీ చానెల్స్‌లో పని చేస్తున్నాడని, అతనికి మొదట పెళ్ళై భార్య పిల్లలు ఉన్నప్పటికి అతను స్వేచ్ఛ వెంటపడి వేధింపులకు గురి చేసాడని, అతనితో సహజీవనం కొనసాగించాలని బ్లాక్ మెయిల్‌కు గురి చేసి వేధింపులకు పాలుపడ్డాడని, అంతే కాకుండా ఆమెను హత్య చేసి చంపేశాడని, ధన బలం, రాజకీయ నాయకుల అండదండలు ఉండటం వలన అతను తప్పించుకునే పరిస్థితి ఉందని, పుర్ణచందర్ పరారీలో వున్నడని పోలీసులు చెపుతున్నారు. సంఘటన జరిగి 24 గంటలు కావొస్తున్న అతనిని పట్టుకోలేదని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తో పోలీస్ ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన జరిపి నిజాలను వెలుగు తీసి పూర్ణ చందర్ ను అరెస్ట్ చేయడమే కాకుండా శిక్ష పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 'కలార్పణం'లో పాల్గొన్న ఉప్పల






**హైదరాబాద్ (జనం సాక్షి) :** శివశక్తి ధ్యాన యోగా ట్రస్ట్ ఆధ్వర్యంలో కలార్పణం - అన్సియెంట్ ఆర్ట్, మోడర్న్ పెరల్స్ (సీజన్-1) కార్యక్రమం తెలంగాణ సరస్వత పరిషత్ భవన్, బొఘులకుంట, కోటిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై ప్రసంగించారు. 200 మందికిపైగా పాల్గొన్నారు. చిన్నారులు యోగా, కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చిన్నారులను ఆశీర్వదించి మెమెంటోలు అందజేశారు. 'శివశక్తి ధ్యాన యోగా ట్రస్ట్‌కు ఎల్లవేళలా సహకారం అందిస్తాను' అని అన్నారు. కార్యక్రమాన్ని ట్రస్ట్ ఫౌండర్ యోగా గురు మల్లేశ్, యోగా బ్రదర్స్ పూర్ణ, విజయ్‌లు విజయవంతంగా నిర్వహించారు.



# నకిలీ ఆధార్ కార్డుల ముఠా సభ్యుల అరెస్టు

**ముగ్గురి రిమాండ్**
**ఏఎస్పీ కాజల్ సింగ్**

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లాలో నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసే ముఠా సభ్యులను ఆదివారం జిల్లా పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. ఈసందర్భంగా ఉట్నూర్ ఏ ఎస్పీ కాజల్ సింగ్ ఇచ్చోడ పోలిస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తేదీ 25 రోజున సహని సూరజ్ అనే వ్యక్తి ఇస్లాం నగర్ గ్రామము, అని తప్పుడు నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్ సృష్టించి సిఐఎస్ఎఫ్ నందు ఉద్యోగం సాధించాడు. పోలీసు వెరిఫికేషన్ లో భాగంగా అతన్ని చిరునామా తప్పుగా తేలిందన్నారు. అయితే అతను వాస్తవంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు. పేర్కొన్న ఇంటి నెంబర్ 48-2-2, ఇస్లాం నగర్ ఇంటి నంబరు సరిగా లేదన్న తర్వాత, వివిధ కోణాలలో విచారించడం జరిగిందన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 9 మంది ఇచ్చోడలో కొందరూ వ్యక్తులను సంప్రదించి వారికి ఆధార్ కార్డు మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు కావలసిందిగా ఒక్కొక్కరికి చొప్పున లక్ష రూపాయలు చొప్పున మాట్లాడుకుని, మొదటగా దీపక్ తివారి ఆధార్ కార్డు రూ 4000 లకు చేసి, నివాస ధ్రువీకరణ పత్రంపై పంచాయతీ సెక్రెటరీ వద్దకు వెళ్లగా అందుకు పంచాయతీ సెక్రెటరీ గ్రామస్తులు కాదని సంతకం చేయలేదు, ఇస్లాం నగర్ మాజీ సర్పంచ్ భర్త ఇంక షేక్ ఫరీద్ మరియు షేక్ ఖలీం కలిసి, పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి, మీ సేవలో అప్లై చేసి తప్పుడు రెసిడెన్స్ సర్టిఫికేట్ పొందారు. దీపక్ తివారీ ఉద్యోగంలో చేరిన తర్వాత మిగిలిన 8 మంది కూడా ఇదే విధంగా చేసి మీ సేవలో అప్లై చేయడం జరిగిందన్నారు. సర్టిఫికెట్లను వెరిఫై చేసినప్పుడు వారు ఇస్లాం నగర్ కు చెందిన వారు కాదని నిర్ధారణ అయ్యింది. అయినప్పటికీ షేక్ ఫరీద్ మరియు షేక్ ఖలీం కలిసి మిగిలిన వారికి కూడా తప్పుడు రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు సృష్టించి ఇచ్చారు. దీనికిగాను మొత్తం రూ. 9 లక్షలకు ఒప్పందమయ్యి, ఇందులో రూ. 3 లక్షలు ఈ ఇద్దరికి వచ్చినట్టు తెలిపారు. మిగిలిన రూ. 6 లక్షలు ఉత్తర ప్రదేశ్‌లోని హుర్లిక్ వద్ద ఉన్నట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న జాధవ్ గజానంద్ ఇస్లాం నగర్ వాసి వీరిని బెదిరించి డబ్బు కొట్టడానికి ప్రయత్నించగా, షేక్ ఖలీం మరియు ఫరీద్ అతనికి రూ. 20,000/- ఇచ్చారు. తప్పుడు పత్రాలు తయారు చేసిన షేక్ ఫరీద్, షేక్ ఖలీం మరియు ఈ విషయం తెలిసినప్పటికీ దాచి డబ్బులు తీసుకున్న జాధవ్ గజానంద్‌ను 28.06.2025న రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాల వారికి ఆ సర్టిఫికెట్లను అందజేసి కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగాలలో ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రోత్సహించారన్నారు. ఈ నకిలీ సర్టిఫికెట్లతో వారందరూ ఉద్యోగాలు సాధించి, ప్రస్తుతం ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. విచారణ వారిపై కూడా కొనసాగుతుందని, మిగిలిన విషయాలు త్వరలో తెలియజేస్తానని ఆమె తెలిపారు. సమావేశంలో ఏఎస్పీ తో పాటుగా ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్ఐ వి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

# దొంగ సర్టిఫికెట్లకు అడ్డాగా ప్రగతి విద్యాలయం

**బోగస్ సొసైటీతో ప్రయివేటు పాఠశాల నిర్వహణ**


**మైనర్ బాలికలకి కళ్యాణ లక్ష్మికి దొంగ సర్టిఫికెట్ల జారీ**

**అధికారులు విచారణ చేపట్టి పాఠశాలను సీజ్ చేయాలి.**

**బోగస్ సొసైటీతో పాఠశాల నిర్వహణ**

**ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవిష్యత్**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ సార్ విచారణకు ఆదేశించాలి**







**కూసుమంచి (జనంసాక్షి) :** పేరుకి ప్రయివేటు పాఠశాల కాని,ఆ పాఠశాలలో చదువు మాత్రం ఉండదు.చదువు చెప్పకున్నా ఆ పాఠశాలలో ఇచ్చే దొంగ సర్టిఫికెట్లకు మాత్రం మార్కెట్ లో భారీ డిమాండ్ ఉంటుంది.ఇదెక్కడో కాదు పాలేరు నియోజకవర్గ కేంద్రం కూసుమంచి మండల కేంద్రంలోని ప్ర'గతి' తప్పిన విద్యాలయం.చదువు రాని వాళ్లకి సైతం చదివినట్లుగా దొంగ స్టడీ సర్టిఫికెట్లను ఇష్టారీతిన ఇవ్వడంలో పాఠశాల నిర్వహకునిది అందె వేసిన చెయ్యి.ఒకటికి మూడు,నాలుగు అడ్మిషన్ రికార్డులను మెయింటైన్ చేస్తూ సాఫీగా దొంగ సర్టిఫికెట్ల దందా కొనసాగిస్తున్నాడు.నన్నెవరూ ఏం చేయలేరు అంటూనే, అడిగినంత సొమ్ము మట్ట చెబితే చదువురాకున్నా ఫర్వాలేదు ఒకటి నుండి తొమ్మిదో తరగతి వరకు దొంగ స్టడీ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నాడు. ఇతర పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు సైతం దొంగ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నారు.గతంలో ఓ సారి అడ్డంగా దొరికిపోయిన సదరు పాఠశాల నిర్వాహకుడు విషయం బయటకి పొక్కకుండా గుట్టుగా సమస్యను పరిష్కరించుకున్నాడు.

### ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవిష్యత్

ఈ పాఠశాలలో ఒకటి నుండి పది తరగతుల వరకు పదో తరగతి,ఇంటర్ పాసైన వారిని,ఒకరిద్దరు డిగ్రీ,పీజీ బిఈడి చందివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించి విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడుతున్నారు.కనీస విద్యార్హత లేని వారితో బోధన చేయిస్తూనే,ఫీజులు మాత్రం వేలకు వేలు వసూల్ చేస్తున్నారు.ఇదిలా వుండగా దొంగ సర్టిఫికెట్లను ఇష్టారీతిన ఇచ్చిన విషయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ప్రగతి విద్యాలయంను సీజ్ చేస్తే ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుంది. దీనికి తోడు రికార్డులను స్వాధీనం చేసుకుంటే గతంలో చదివిన విద్యార్థులకు,దొంగ సర్టిఫికెట్లను తీసుకున్న వారి పరిస్థితి సైతం అగమ్యగోచరం అవుతుంది.

### మూడు పువ్వులుగా దొంగ సర్టిఫికెట్ల దందా

బోగస్ సొసైటీ పేరుతో ప్రగతి విద్యాలయం అనే ప్రయివేటు పాఠశాలను నడిపిస్తూ యధేచ్చగా దొంగ సర్టిఫికెట్లను ఇస్తూ లక్షల రూపాయలను అమాయక ప్రజల నుండి దోచుకుంటున్న వైనం కూసుమంచి మండల కేంద్రంలోని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అంతటితో ఆగకుండా మా పాఠశాలలో ఒకటి నుండి పదో తరగతి వరకు అనుమతి ఉందని మీకు ఏ సర్టిఫికెట్ కావాలన్న సరే వెంటనే ఇస్తానని తల్లితండ్రులకు మాయ మాటలు చెబుతూ విద్యార్థుల తల్లితండ్రులను ఆకట్టుకోవడంలో పాఠశాల నిర్వహకుడు పెద్ద దిట్ట.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇష్టారాజ్యంగా దొంగ సర్టిఫికెట్ల దందా కొనసాగిస్తున్న ప్రగతి విద్యాలయం పై విచారణ చేపట్టి పాఠశాల అనుమతులు సీజ్ చేసి, నిర్వహకుని పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# పాశ్చాత్యుల భాషా సేవ



స్వాతంత్ర్యానికి పూర్వం ఆంగ్లేయుల పరిపాలన కారణంగా దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ఏ విధంగా పెను మార్పులు చోటు చేసుకున్నాయో, అదేవిధంగా ఆంగ్ల సాహిత్య పరిచయం కారణంగా భారతీయ భాషలు ప్రభావితమై అనేక ప్రక్రియలు పుట్టుకొచ్చాయి. అందులో కొందరు అధికారులు ప్రజా జీవితంతో మమేకమైనారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట కట్టి పది లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేయటానికి సర్ ఆర్థర్ కాటన్ ఏ విధంగా కారకుడు అయ్యాడో, సి.పి.బ్రౌన్ అలా తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి పరిరక్షణకు కృషి చేసి చరితార్థుడు అయినాడు. ఈనాడు తెలుగు వారి వల్లే తెలుగుకు తెగులు సోకుతున్న నేపథ్యంలో, వారు పాశ్చాతులైన చేసిన సేవ అపారమైనదని చెప్పవచ్చు. ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా డాక్టర్ జానమద్ది హనుమత్ శాస్త్రి రచించిన తెలుగు భాషకు పాశ్చాతుల సేవ అనే పుస్తకం ఎన్నో విషయాలను తెలుపుతుంది. కల్నల్ కాలిన్ మెకంజీ క్రీస్తు శకం 1793- 1916 మధ్యకాలం నాటి గ్రామ చరిత్రలని అక్షరబద్ధం చేయించి వాటి చారిత్రక సాహిత్య విషయాలను తెలియపరిచాడు. కాల్డ్వెల్ 50 ఏళ్ల పాటు మనదేశంలోనే గడిపి ఇక్కడి దక్షిణాది తెలుగు, కన్నడ, తమిళం, మలయాళ భాషల్ని నేర్చుకొని కంపారిటివ్ గ్రామర్ ఆఫ్ ద్రవిడియన్ లాంగ్వేజెస్ అనే గ్రంథాన్ని రచించాడు. భాషా శాస్త్ర అధ్యయనం పరిశోధన లో ఇతనిది అందవేసిన చేయి. సి.పి.బ్రౌన్ కడప కలెక్టర్ గా పనిచేసిన రోజులలోనే వేమనను గురించి తెలుసుకొని అతని పద్యాలను సేకరించి సొంత ఖర్చుతో అచ్చు వేశాడు. బ్రౌన్ స్వయంగా తెలుగు నేర్చుకోవడమే కాకుండా అప్పయ్య శాస్త్రి, బుచ్చయ్య శాస్త్రి, సీతారామశాస్త్రి, రామలింగ శాస్త్రి, తిప్పాభట్ల వెంకట శివ శాస్త్రి, తిరుపతి తాతాచార్యులు మొదలైన పండితులను నియమించుకొని వారి చేత గాసట బీసటగా ఉన్న పలు తాళపత్ర గ్రంథాలను సేకరించి శుద్ధప్రతులను తయారు చేయించాడు, దీనికోసం ఆయన ఎంతో ఖర్చు చేశాడు. పురాణ ఇతిహాసాలను సేకరించాడు. కాశీఖండము, విష్ణు పురాణము, భారతము, భాగవతము మొదలగు వాటికి ప్రతులను తయారు చేయించాడు. కొరవి గోపరాజు సింహాసనా ద్వాత్రింశిక కథా సారాంశాన్ని, గౌరన హరిచంద్ర పాఖ్యానం, వైజయంతి విలాసం, కళాపూర్ణోదయం, తారా శశాంక విజయం, విజయ విలాసం మొదలైన వాటిని ముద్రింపజేశాడు. పాల్కురికి సోమనాథుని బసవ పురాణమును అద్భుత కథల సంకలనం అని భావించి ఇంగ్లీషులో అనువదించాడు. ఇలా కావ్యాలు ప్రబంధాలు ద్విపదలతో పాటు 80కిపైగా శతకాలను సేకరించాడు. బ్రౌన్ రూపొందించిన నిఘంటువు ఇప్పటికీ ప్రామాణికంగా నిలుస్తుంది. గ్రంథ సేకరణ, పండిత పోషణ వంటి కార్యాల కోసమే ఆయన అరవై వేల రూపాయలు ఖర్చు చేశాడట. అవసరమైనప్పుడు వాటి కోసం అప్పు చేశాడట. ఇవన్నీ అతని భాషాభిమానాన్ని తెలియ జేస్తున్నాయి. విదేశాలకు చెందిన అనేకమంది మన కళలను నేర్చుకున్నారు. సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పాశ్చాత్య దేశాలలో ఇప్పటికీ కొన్ని విశ్వవిద్యాలయాల్లో తెలుగు భాషా బోధన సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రజా పాలన విజయవంతం కావాలంటే పాలితుల భాషకే పట్టం కట్టాలి. సచివాలయం నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ప్రజల భాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు సాగాలి. సమాచార వినియోగం జరగాలి. ప్రజలతో నిత్యం సంబంధాలుండే అధికారులందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రజల భాషలో వ్యవహారం కొనసాగించినప్పుడే ప్రజలకు దగ్గరవుతారు. ప్రభుత్వ పథకాలు, విధానాలు ప్రజల వరకు చేరాలంటే ఇది తప్పనిసరి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలితుల భాష, పాలకుల భాషతో పాటు వారి మధ్య వారధిగా నిలిచే కార్యనిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థల వ్యవహారాలన్నీ ప్రజల భాషలోనే సాగాలి అప్పుడే వాటి మధ్య సమన్వయం కుదురుతుంది. బోధన భాష, పాలన భాష, న్యాయ భాష, అధికార భాష అనేవి భాషా వికాసానికి నాలుగు స్తంభాల వంటివి అని చెప్పవచ్చు. తెలుగు భాష, సాహిత్యానికి సంబంధించి ఎన్నో విలువైన గ్రంథాలు అనువాదాలకు నోచుకోకుండా పడి ఉన్నాయి. అనువాదాన్ని కూడా ఒక ప్రక్రియగా గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయంలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. గుంటూరు శేషేంద్ర శర్మగారి ఆధునిక మహాభారతం నాడు నోబెల్ స్థాయి ప్రతిపాదన వరకు వెళ్లిందంటే మూలంతో పాటు అనువాదము కారణమని గుర్తించాలి. తెలుగులోని వివిధ ప్రక్రియలకు చెందిన ముఖ్య రచనలను ఆంగ్లం లోకి అనువాదం చేయగలిగినప్పుడే మన సాహిత్య విశ్వరూపాన్ని దర్శించగలం. జానమద్ది హనుమత్ శాస్త్రి ప్రభృతుల కృషి వల్ల బ్రౌన్ స్మారకంగా కడపలో పరిశోధన కేంద్రాన్ని, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. బ్రౌన్ ను ఆయన తెలుగు సూర్యుడుగా అభివర్ణించేవారు. ప్రస్తుతం ఇది యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కొనసాగుతుంది. తెలుగు భాషా సాహిత్య వికాసం కోసం కృషి చేసిన మహనీయుడు సి.పి.బ్రౌన్ స్ఫూర్తితో భాషా వేత్తలు ముందుకు సాగుతారని ఆశిద్దాం.



**డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్**
**9989148305**

# నేటి పల్లెలు మునుపటి పల్లెలు కాదు

*పల్లె మారుతున్నది. సిటీ పెరుగుతున్నది. పల్లె జనాభా తగ్గుతున్నది. పల్లెనుండి నగరాలకు విదేశాలకు వలసలు పెరుగుతున్నాయి. నగరీకరణ , కేంద్రీకృత అభివృద్ధి విస్తరిస్తున్నది. ప్రపంచీకరణ ప్రారంభమైన 1991 నుండి 35 ఏండ్లు గడిచాయి. ఆనాటికి ఐదేండ్లు దాటిన పిల్లలు అనగా 1986 నుండి పుట్టిన పిల్లలు వెనకటిలా తల్లి దండ్రుల అదుపు ఆజ్ఞలలో పెరుగుతున్న పిల్లలు కాదు. వారిని ప్రపంచీకరణ నడిపిస్తున్నది. వారి ప్రేమలు పెళ్లిల్లు స్నేహాలు అభిరుచులు , అవకాశాలు వేరు. వారి లోకం వేరు.*

ప్రపంచీకరణతో ప్రపంచం ఒక కుగ్రామమైంది అంటుంటారు గానీ దాని పూర్తి అర్థం ఎవరికీ అంత తెలిసినట్టు లేదు. అందుకే పల్లెలు ఇట్లా ఎందుకున్నాయో అర్థం చేసుకోలేక పోతున్నారు. మానవ సంబంధాలు, స్నేహాలు, ప్రేమలు, ఆత్మీయతలు ఎలా మలుపు తిరుగుతున్నాయో అంచనా వేయలేకపోతున్నారు. రెండు ఎడ్లు ప్రధా పాత్రలుగా అక్కినేని నాగేశ్వర రావు నటించిన నమ్మిన బంటు వంటి సినిమాలు , ఆనాటి గ్రామీణ జీవితం, పేదలు, పేదల కష్టాలు చిత్రించిన సినిమాలు, కథలు నవలలు ఈనాడు ఎందుకు రావడం లేదో అర్థం చేసుకోలేక పోతున్నారు. ప్రపంచీకరణ ఎవరికైనా అర్థం కాకపోతే 11 సెప్టెంబర్ 2001 అమెరికాలోని ట్విన్ టవర్సు కూల్చివేత తర్వాతైనా కళ్లు తెరిచి వుంటారు.

జగిత్యాల పాత బస్టాండులో ఉదయం ఎనిమది గంటల నుండి పదకొండు గంటల దాక కేవలం మూడు గంటలు పరిశీలిస్తే చాలు ప్రపంచీకరణ లో ఏం జరుగుతున్నదో తెలుస్తుంది. ఆ సమయం నుండి పల్లెలకు సిటీకి గల రాక పోకలుఅనుబంధాలు, బ్యాంకులు ప్రభుత్వ కార్యాలయాలు , కోర్టులు, కంప్యూటర్ సమంటర్లు , మీ సేవా కేంద్రాలు కిట కిట లాడుతుంటాయి.

గ్రామీణ జీవితం మునుపటిలా లేదు. ఉండాలనుకోవడం నేరం. గ్రామీణ జీవితం లో వ్యయసాయం కుల వృత్తులు కొన్ని కొన సాగుతున్నప్పటికీ సంస్కృతిని నిర్మించే కళలు సాహిత్యం డిష్ కనెక్షన్లు , యూట్యూబ్, టీవీ సీరియల్ లు వార్తా చానల్లు, వెకిలి హాస్య ప్రదర్శనలు టైమున్నవాల్లు చూడడానకి రోజుకు అన్ని చానల్లలో కలిపి 20 సినిమాలు, సీరియల్లు, ఆలోచించే అవకాశం ఇవ్వకుండా టీవీ సీరియల్లు, నిరంతర వార్తా ప్రసారాలు, రాజకీయ పరస్పర ఆరోపణలు, హత్యలు అక్రమ సంబంధాలు, మానభంగాలు, వంటలు అలంకరణలు, ఫ్యాషన్లు, ప్రచారమవుతున్నాయి.

నేడు నగరాల్లోనే దూరం ఎక్కువ. ఈ కొస నుంజి ఆసకు 40,కిలో మీటర్ల దూరం. రెండుగంటల ప్రయాణం. పల్లెలకు ఈ ప్రయాణ కాలం దూరం చాలా తగ్గింది. పల్లెకు జిల్లాల్లోనే దూరం తక్కువ. రోడ్లు బాగయ్యాయి. బస్సులు బైకులు, ఆటోలు పుష్కలం. పల్లెల నుండి పాలు , పూలు, కూరగాయలు , ధాన్యం పండ్లు ఫలాలతోపాటు పొద్దున్నే బడి పిల్లలుకూడా ఆధునిక హంగులున్న సమీప సిటీల బాట పడుతున్నారు. సినిమా టాకీసులు నాలుగు షోలు నడుస్తున్నాయి. బ్యాంకు పనుల మీద, ఆన్ లైన్ లో దరఖాస్తులు నింపడానికి, తహసీల్ ఆఫీసు, కరెంటు ఆఫీసు ,
రిజిస్ట్రేషన్ ఆఫీసు పని మీద సమీప సిటీకి రోజు రాకపోకలు పెరిగాయి. నవోదయ గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్లో దరఖాస్తులు నింపాలి. అన్నిటికీ ఆధార కార్డు ఆధారం. బీడీ కార్మికలకు వారు చేసిన బీడీలకి తోడుగా నెలకు రెండు వేలు ఆసరా పథకం, వంటరి మహిళలకు వృద్దులకు 2 వేలు ఆసరా పథకం,వ్యవసాయానికి ఎకారాకి ఐదువేలు ఉచిత సాయం, కరెంటు బావులకు కరెంటు ఉచితం, గల్ఫ్ దేశాలకు వెళ్ళిన్వారు పంపే డబేబులు, ట్రాక్టర్లు, జెసిబీలు, కార్లు ,ట్రాలీ సరుకు రవాణా వాహనాలు, బోర్లు వేయడం, రక్షిత మంచి నీరు, మద్యానికి బెల్టు షాపులలో ఫారెన్ సరుకులు ( ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్) , రవాణ సౌక్యాలు పెరగడంతో డిమార్టు షాపుల్లో సరుకులు కొనుక్కొని వెళ్లడం , పోలీసు కేసులు, కోర్టుల చుట్టూ తిరగడం, కాలేజీ చదువులకు రోజూ పోయి రావడం, ప్రయివేట్ ఇంగ్లీషు



మీడియం చదులకు స్కూల్ బస్సులో పోయి రావడం, డ్యూటీ మీద సిటీ నుండి పల్లెకు, పల్లె నుండి సిటికి మనుషులు ట్రిప్పులు కొట్టడం...డాబా ఇండ్లు పెరగడం.. భూముల ధరలు ఆకాశాన్ని అంటడం.. ఆర్భాటంగా పెండ్లిల్లు.. ఇవన్నీ నగరాలకు అర్బన్ , సెమీ అర్బన్ కాలనీలా పల్లెలు మారాయి. ప్రతి ఊరిలో స్థానికులో ఇతరులో హొటల్లు... పూరి , దోశ, ఉప్మా, తడి అటుకులు, బజ్జీలు మిర్చీలు, స్వీట్లు , రెండు కిలోమీటర్ల లోపే లభించడం.. మొదలైన సౌకర్యాలు పెరిగాయి. భారీ సెట్టింగులు కమనీయ ప్రకృతి దృశ్యాలు , భారీ తారాణం సినిమాలు చూడడం ద్వారా నగరాలు, నాగరికతలు, క్లబ్ డ్యాన్సులు ప్రేమలు, క్రైం సాంఘిక చారిత్రక సినిమాలు చూసి బొంబాయి కార్మికులు కాసేపు హాయిగా సేద తీరే వారు. అలాంటి సంస్కృతి చూడాలని వాటిని ఆదరించడం పెరిగింది. సాహిత్యంలో కూడ వాటినే ఆదరించారు. మత పరంగా మతతత్వ భావజాలంలో కూరుకు పోయి పండుగలకు, ద్వేషాలకు కొదవ లేకుండా పోయినప్పకీ జీవన విధానం ఆధునికతో కొనసాగుతున్నది. మహిళల అలంకరణలు దుస్తులు సిటీ లను టీవీలను అనుకరించి విస్తరిస్తున్నాయి.

పల్లెల్లో ఒక్క వ్యవసాయంలో నెమ్మది ఎక్కువ. పంట పండేదాక ఎదిరి చూడ వలసినదే. ధాన్యం ఆహర పంటలు వాణిజ్య పంటలు మొదలైన వాటి కోసం అవికాపుకు వచ్చేదా ఎదిరి చూడాల్సిందే. కూరగాయలు పూలు పండ్లు వెంట వెంట తెంపి అమ్మాల్సిందే. తాటి, ఈత కల్లు పాలు, పేడ వెంట వెంట తీయాల్సిందే. మగతా రంగాలలో వేగం పెరిగిన జీవితమే కొనసాగుతున్నది. ఇలా వ్యసాయం, పశువులు మేకలు గొర్రెలు ఉన్నవారి జీవితంలో నెమ్మది తనం కనపడుతుంది. పశువులకు పొద్దు గూకాలి. వ్యవసాయానికి నెలలు తరబడి పంటకై ఎదిరి చూడాలి. వెనకటి యాతాలు లేవు. మోటలు లేవు. రాటు బొక్కెనలు లేవు. స్విచ్ వేస్తే నీళ్ల పారుతాయి. లేదా చెరువునీరు కాలువ నీరు పారకం సాగుతుంది. వ్యవసాయ కూలీల వేగంతోపాటు జీవితంలో వలసలు పెరిగాయి. సగటున ఊరి జనాభాలో పని చేయగలిగే వారు సగానికి పైగా వలసలు పోతున్నారు. సమీపంలోని పెద్ద వూరు మొదలుకొని హైదరాబాద్ ముంబయి భీవండి, గల్ఫ్ దాకా లక్షలాది మంది వలసలు పోతున్నారు. ఉత్పత్తి రంగంలో ఉపాధి లేక పట్టణాల్లో ఇళ్లల్లో పని మనుషులుగా, ఆటో డ్రయివర్లుగా సర్వీస్ సేవా రంగాల్లో జీవనం వెతుక్కుంటున్నారు. స్థానికంగా జిల్లా పరిధిలో ఉపాధి లభించే పరిశ్రమలు లేక పోవడం వల్ల దూర తీరాలకు వలస సాగుతున్నది. అందువల్ల పల్లెలు నెనకటి పల్లెలు కావు.

సినిమాల్లో సాహిత్యం ఇపుడు పేదల కష్టాలు చూపితే మల్లా అవేనా అని ప్రజలు చూడడం లేదు. మిగతా వారు వాటిని ఆనందం కోసం చూస్తారు. ప్రపంచీకరణ జీవితాన్ని ఎంజాయ్ చేయడం నేర్పింది. చివరకు చావును కూడా ఎంజాయ్ చేస్తున్నారు. యుద్ధ వార్తలు దృశ్యాలు తూసి స్పందించే స్వభావం పోయి క్రికెట్ లా చూసి ఎందాయ్ చేసేవస్థితిలపెరిగింది. తన దాకా వస్తే గాని పట్టింకోని తత్వం పెరిగి వ్యక్తి స్వీయ కేంద్రంగా ఆలోచిస్తున్నారు. కుటుంబ వ్యవస్థ దృష్టి సన్నగిల్లుతున్నది. దాంతో మద్యపానం, చెడు అలవాట్లు వృధావ్యయం పెరుగుతున్నది. వలసలు అనేక సమస్యలను సృష్టిస్తున్నాయి. పాత మానవ సంధాలను జానపద యూట్యూబ్ పాటల్లో నాటికల్లో కోట్లాది మంది తూస్తున్నారు. అవి కూడా ఎంజాయ్ చేయడానికే తప్ప కరుణ రసంతో ఇతరుల పట్ల సమాజం పట్ల స్పందించడం కోసం కాదు. ఇలా పల్లెల్లో కూడ మానవ స్వభావం నగర నాగరికతకు సంస్కృతికి చేరువుతున్నది. ఐదు ఎకరాల భూమి ( రెండు వందల గుంటలు) అమ్మి నగరాల్లో రెండు గుంటల భూమి ఇల్లు అపార్టుమెంట్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కనపడుతున్న అభివృద్ధిని అందినకాడికి ఏదో విధంగా అనుభవించాలి., సొంతం చేసుకోవాలి అనే దృష్టి పెరుగుతున్నది. వలసలతో పల్లెలు ఎండిపోయి పాత ఇండ్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. పార్టీలు, రాజకీయ వైరుధ్యాలు కూడా పెరుగుతున్నాయి. ఇలా పల్లెలు ప్రపంచీకరణలో "ఆధునికం"అవుతున్నాయి. తదువుకున్నవారు పెరుగుతున్నారు. గిట్టుబాటులేక గౌరవం లేక వృత్తులు నిరాకరిస్తున్నారు. . ఆధునికతవైపు పరుగులు తీస్తున్నారు. నగర జనాభా పెరుగుతున్నది. పల్లె జనాభా తగ్గుతున్నది. వికేంద్రీకృత అభివృద్ధి నమూనాతో మండల, జిల్లో , నియోజక వర్గం ప్రాతిపదిక గా పేరణాళికలు అభివృద్ధి మారినపుడు జీవన వ్యయం తగ్గి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.



**బిఎస్ రాములు**
**8331966987**

# ఉన్నతమైన సమాజ నిర్మాణానికి పునాదిరాళ్లు యువత

***సమాజంలో గొప్పవారు ఎవరు అన్న ఆలోచనతో మనం ఆలోచిస్తాం. అయితే మనలో ఉన్న టాలెంటును గుర్తించక మనకంటే సమాజంలో గొప్పవారు ఉన్నారని నిత్యం వెతుకుతూ ఉంటాం. క్రింది స్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు ఆలోచిస్తాం. అయితే మనిషి తలుచుకుంటే ఉన్నతమైన వ్యవస్థను నిర్మించడానికి కాదా నీది లేదు. కాబట్టి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు ఉన్నతమైన ఆలోచన విధానంతో చరిత్రను అధ్యయనం చేసి ముందుకు పోతే సమాజ నిర్మాణం పటిష్టంగా ఉంటుంది. దీనికి నేటి యువత పునాదిరాళ్లుగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.***

ప్రణాళికబద్ధమైన జీవన విధానం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూల దృక్పథం, భవిష్యత్తు పైన విశ్వాసం అదే సందర్భంలో లక్ష్యంతో కూడుకున్న ఆలోచన, మెరుగైన జీవన గమనం మనిషిని ముందుకు నడిపి స్తాయి. ఆలోచనలు ఆకాంక్షలు ప్రణాళికలు వ్యూహాలు ఏవి లేకుండా మొక్కుబడిగా బ్రతికే వాళ్ళు ప్రపంచంలో అనేక మంది ఉన్నారు వాళ్లకు లక్ష్యం అంటూ లేకపోవడంతో చుక్కాని లేని నావల ఒడ్డుకు చేరే అవకాశం లేక చిందర వందర కు గురయ్యే ప్రమాదం ఉంటుంది మానవ జీవితం కూడా అంతే .మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ముఖ్యంగా ఉపాధ్యాయ రంగంలో ఉన్నారు కనుక విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి సూచన చేస్తూ " కలలు కనండి ఆ కలలను సాకారం చేసుకోవ దానికి కృషి చేయండి. ఆ క్రమంలో వచ్చే అవాంతరాలు ఆటంకాలను అధిగమించడానికి వ్యూహాలను ప్రదర్శించి ముందుకు వెళ్లాలని" సూచించిన విషయం మనందరికీ తెలుసు. సానుకూల దృక్పథం సమన్వయంతో కూడుకున్న టువంటి ఆలోచన తప్పకుండా మనిషిని విజయపథం వైపు నెడుతుంది అనేది నగ్నసత్యం. భారతదేశ ప్రముఖ సామాజిక కార్యకర్త విశ్లేషకుడు పర్యావరణాన్ని ఆరాదిస్తూ కుష్టి వ్యాధిగ్రస్తుల పట్ల సానుకూల దృక్పధాన్ని ప్రదర్శిస్తూ వారి పునరుద్ధరణ కోసం ఆరోగ్యాన్ని పెంపొందించే క్రమంలో ఆరాటపడినటువంటి ప్రకృతి ప్రేమికుడు మహా మహారాష్ట్రకు చెందినటువంటి బాబా ఆంటే తన జీవిత మంతా కుష్టు వ్యాధిగ్రస్తులకు కేటాయించిన తీరు మనందరికీ తెలుసు. అదే సందర్భంలో గొప్ప మానవతావాది కూడా అయిన ఆయన " కలలు కనడం ఆపితే అభివృద్ధి సాధించలేమని మనుషులు సాధారణమైన వ్యక్తులే అయినప్ప టికీ అసాధారణమైన పట్టుదల కనుక ఉంటే సాధించే భవిష్యత్తు నాలుగు తరాలపాటు గుర్తుంచుకునే స్థాయిలో ఉంటుందని ఆ రకమైన గొప్ప పనులు చేసిన వాళ్లకు స్మారక చిహ్నాలు అక్కరలేదని అదే సందర్భంలో గతాన్ని తలుచు కుంటూ ఉండేవారు ఎప్పుడు కూడా చరిత్రను సృష్టించలేరు చరిత్రను నిర్మించలేరు" అని చేసిన సూచన ప్రస్తుత సమాజానికి ఎంతో దోహదపడుతుంది అనడంలో సందేహం లేదు. నినాదం ఎవరిచ్చారు? సందేశం ఏమున్నది? నిత్య జీవితానికి ఉపయోగపడుతుందా? లేదా ఆ నినాదం ఇచ్చిన వాళ్లు పెద్ద హోదా కలిగిన వాళ్లేనా? అనే అంశం సందర్భచితం కాదు. మానవ జీవితాన్ని ఆకలింపు చేసుకునే క్రమంలో విజయపథాన్ని చేరుకోవడానికి, ఆ టంకాలను అధిగమించడానికి, శక్తిని కూడగట్టుకుని వ్యవస్థలో ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరాన్ని నిక్కచ్చిగా నొక్కి చెప్పిన వాళ్లే చరిత్రలో మహనీయులుగా మిగిలిపోయినారు. ప్రతి వ్యక్తి చరిత్ర సృష్టించాలి కానీ స్మారక చిహ్నాల కోసం కాదు..భారత మాజీ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కూడా " చరిత్రను అధ్యయనం చేయడం అందరికీ తప్పనిసరి అదే సందర్భంలో తమకంటూ ఒక చరిత్రను సృష్టించుకునే క్రమంలో పనులు చేసి చూపాలి వ్యవస్థ మార్పుకు ఆ పనులు దోహదపడాలి ఎంత కష్టాన్ని అయినా భరించడానికి త్యాగాలకు సిద్ధపడాలి ఆ రకంగా కృషి చేసినప్పుడు మాత్రమే చరిత్రను సృష్టించడానికి అవకాశం ఉంటుంది చరిత్రలో నిలబడినటువంటి వేలాదిమంది ప్రముఖులు ఆ రకంగా కృషి చేసిన వాళ్లే"

**మహనీయుల ఆలోచనలకు కొంతవరకైనా సార్థకత చేకూర్చితే అంతే చాలు. బాబా ఆంటే గారి ఆలోచనను పుక్కిట పెట్టుకుని, "సింపుల్ లివింగ్ అండ్ హై థింకింగ్" అనే గాంధీ ఆలోచన మేరకు మన కృషిని కొనసాగించడమే మన ముందున్నటువంటి కర్తవ్యం.**



అంటూ చేసిన సూచన కూడా ఇక్కడ మనకు దోహదపడుతుంది. అయితే చరిత్రను సృష్టించడం మాత్రమే గీటురాయి కాదు ప్రతి వ్యక్తి కూడా తన సామాజిక బాధ్యతను నిర్వర్తించే క్రమంలో తనకు ఉన్నటువంటి నైపుణ్యాలు ప్రతిభ క్రియాశీలత సృజనాత్మకతను బట్టి ఈ వ్యవస్థ కోసం ఆరాటపడవల సినటువంటి అవసరం ఉంటుంది ఈ అన్ని హంగులు ఉండి కూడా వ్యవస్థ కోసం ఆరాటపడకపోతే అతడు నిజంగా మనిషే కాదు అనేది అనేకమంది మేధావులు బుద్ధి జీవుల వాదన ప్రముఖ విప్లవ రచయిత శ్రీశ్రీ కూడా ఒక సందర్భంలో ప్రస్తావిస్తూ కొంతమంది యువకులు పుట్టుకతో వృద్ధులు అంటాడు అదే సందర్భంలో కొంతమంది వృద్ధులు పుట్టుకతో యువకులు అని కూడా వాళ్ల వాళ్ల యొక్క జాగ్యాలను ప్రవృత్తిని చైతన్యాన్ని నొక్కి చెప్పిన తీరు నేటి తరానికి రాబోయే తరాలకు కూడా పూర్తిగా నిలవాల్సినటువంటి అవసరం ఉంది ఒక్క మాట చాలు లక్షలాది మందిని చైతన్యం చేయడానికి ఒక్క నినాదం సరిపో తుంది వ్యవస్థను మార్చడానికి అయితే సామాన్య ప్రధానికం జాగరుకులై ఉండాల్సినటువంటి అవసరాన్ని గుర్తించినప్పుడు మాత్రమే అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి ఉండవలసిన లక్షణాలను ప్రస్తావిస్తూ ప్రజలు చైతన్యవంతులై జాగరుకులైనప్పుడు మాత్రమే రాజ్యాంగం విజయవంతంగా అమలవుతుందని ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అదే ప్రజాస్వామ్యానికి కీలకమైన లక్షణమని చెప్పిన తీరు సందర్భోచితంగా పదులపరుచుకోవడం చాలా అవసరం


**పట్టుదల ఉన్న వారి ద్వారా దేశ భవిష్యత్తు సాధ్యం**

మహారాష్ట్రలో 26 డిసెంబర్ 2014లో జన్మించినటువంటి మురళీధర్ దేవదాస్ అంటే బాబా అంటే గా ప్రసిద్ధులైనప్పటికీ ప్రకృతిని ప్రేమించడం పర్యావరణాన్ని ఆరాధించడంతోపాటు ముఖ్యంగా రోగుల పట్ల తన సానుభూతిని ప్రదర్శించడంతోపాటు తన జీవితమంతా వారి ఆరోగ్య పునరుద్ధరణ కోసం ప్రేమానురాగాలను పంచడం ద్వారా మానవతా వాదిగా చరిత్రలో నిలిచిపోయిన విషయాన్ని మనం గమనించాల్సిన అవసరం ఉంది. సామాజిక కార్యకర్తగా విశ్లేషకునిగా గుర్తింపు తెచ్చుకున్న బాబా అంటే గాంధీ శాంతి బహుమతి, మహారాష్ట్ర భూషణ్ పురస్కారంతో పాటు జాతీయస్థాయిలో రెండవ పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకొని సామాన్యునిగా అసామాన్యమైన రీతిలో చేసిన కృషిని మనం ఈ సందర్భంగా గుర్తించవలసినటువంటి అవసరం చాలా ఉంటుంది. తన జీవితంలో ఆచరించిన టువంటి విధానాన్ని ప్రజలకు దిశా నిర్దేశం చేయడంతో పాటు సమర్థవంత మైన భవిష్యత్తు ఈ దేశంలో సా కారం కావాలంటే కలలు కనడం ద్వారా అభివృద్ధిని సాధించాలని, కలలు కనకుండా అభివృద్ధి సాధించలేమని, అసాధారణ పట్టుదల ఉన్న వారిదే భవిష్యత్తు అవుతుందని హెచ్చరించిన తీరు మనందరికీ రేపటి భవిష్యత్తుకు కూడా నాంది అవుతుంది. చిన్నపాటి పని చేస్తే చాలు మనకు గుర్తి గుర్తింపు కావాలని, స్మారక చిహ్నాలు ఉండాలని, విగ్రహాలు కావాలని కోరుకుంటున్నటువంటి ఈ దుర్మార్గమైన వ్యవస్థలో ఆయన నాలుగు తరాలు గుర్తుంచుకునే పని చేసిన వారికి కూడా స్మారక చిహ్నాలు అక్కరలేదని గతాన్ని తలుచుకుంటూ మౌనంగా ఉండడం కంటే ఏదో ఒకటి చేయడం ద్వారా చరిత్రను సృష్టించవచ్చునని తన నిత్య జీవితంలో ఆచరించి చూపి మానవతావాదిగా చరిత్రలో ముద్ర పడినటువంటి బాబా ఆంటే గురించి మనం ప్రతి ఒక్కరం కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అదే సందర్భంలో వారి వాదాన్ని, ఆలోచనను, ఆచరణను, కార్యశీలతను, సూచనలను కూడా పాటించడం ద్వారా కనీసం ఒక సాధారణ స్థాయిలో మనిషిగా నిలబడడానికైనా అవకాశం ఉంటుంది. ప్రతి పనికి తాత్కాలిక ప్రయోజనాలను స్వార్థాన్ని ఆశించడం సమాజం పట్ల విష ప్రచారాన్ని కొనసాగించడం మానుకొని మన మన స్థాయిలో ఏదైనా చరిత్రను సృష్టించడానికి మనకు ఉన్నటు వంటి ప్రతిభ, సమర్థతను వినియోగించడం ద్వారా వ్యవస్థ మేలు కోసం ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం అంతిమంగా సమసమాజ స్థాపన కోసం కృషి చేయవలసినటువంటి అవసరం చాలా ఉన్నది. ఆ రకమైన కృషి చేయడం ద్వారా మహనీయుల ఆలోచనలకు కొంతవరకైనా సార్థకత చేకూర్చితే అంతే చాలు. బాబా ఆంటే గారి ఆలోచనను పుక్కిట పెట్టుకుని, "సింపుల్ లివింగ్ అండ్ హై థింకింగ్" అనే గాంధీ ఆలోచన మేరకు మన కృషిని కొనసాగించడమే మన ముందున్నటువంటి కర్తవ్యం. అదే వాస్తవంగా ఒక ఉన్నతమైనటువంటి సమాజ నిర్మాణానికి ప్రాతిపదిక కూడా అవసరం. ఏది ఏమైనా నిర్మాణాత్మకమైన సమాజ నిర్మాణం కోసం యువత కష్టపడాల్సి ఉంటుంది.



**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# జర్నలిస్టుల సంక్షేమంపై చేతులెత్తేసిన రేవంత్ ప్రభుత్వం




సహజంగా జర్నలిస్టులు సమాజంలో మిగతా వారందరి కంటే చైతన్యంతో ఉంటారు. సమాజానికి వారు ముందు చూపుతో జ్ఞానాన్ని, ఆలోచనని అందిస్తారు. అలాంటి జర్నలిస్టులే ప్రభుత్వం ఇచ్చిన అలవికాని హామీలకు బోల్తా కొట్టారు. పదేళ్ళ బీఆర్ఎస్ ను ఎన్నికల్లో ఓడించి కాంగ్రెసును అధికారంలోకి తేవడానికి ఆ పార్టీ అనేక హామీలు ఎన్నింటినో గుప్పించింది.అలాగే సాధారణ ప్రజలకు కూడా సాధ్యం కాని హామీలు ఇచ్చింది. ఇప్పుడు అమాయకపు ప్రజలతో పాటు...తెలివితేటలు గల జర్నలిస్టులు కూడా మొసపోయామని ఇప్పుడు గమనించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు కూడా మోసపోయాయి."ఖజానా ఖాళీ"అయింది. "బయట అప్పు కూడా పుట్టడం లేదు " బ్యాంకులకు అప్పు కోసం పోతే... ముఖ్య మంత్రిని దొంగ ను చూసినట్లు చూస్తున్నారట" ఏం చేస్తారో చెసుకోండి. "నన్ను కోసుకు తింటారా" అని స్వయంగా ముఖ్యమంత్రే అంటున్నారు. ప్రజలు, ఉద్యోగ సంఘాలు ఏమనాలో తెలియక నోరెళ్ళబెట్టి చూస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెసు పార్టీ తరపున జర్నలిస్టులకు అనేక వాగ్దానాలు చేశారు.వాటిలో ముఖ్యమైనవి...
'అ ర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తాం..రూ.100 కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం.. ఇండ్ల స్థలాలు కేటా యిస్తాం..రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తాం.. మరణించిన పాత్రికేయుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం' అని హామీలు గుప్పించాడు. తీరా అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు మర్చిపోయింది. ఆచరణలో మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. సంక్షేమ నిధి ఊసే ఎత్తడంలేదు. బాధిత కుటుంబా లకు ఆర్థిక సాయం అటకెక్కించింది. కనీసం కొత్త అక్రెడిటేషన్ల జారీని కూడా మరిచిపోయింది. ఇప్పుడు, అప్పుడు అంటూ ఊరించడం తప్ప ఈ దిశగా కనీస చర్యలు చేపట్టడంలేదు. పదేపదే గడువు తేదీని పొడిగిస్తూ అక్రెడిటేషన్ల జారీని ఓ ప్రహసనంగా మార్చింది. ప్రభుత్వ వైఖరిపై జర్నలిస్టు సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**అటకెక్కిన సంక్షేమ నిధి**

ఎన్నికల్లో జర్నలిస్టులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలును నిర్లక్ష్యం చేస్తున్నదని పాత్రికేయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇండ్ల స్థలాల ఊసెత్తలేదు.. కొత్త అక్రెడిటేషన్ల జారీ కాలేదు. పెన్షన్ హామీ..కూడా
అటకెక్కింది. 100 కోట్ల నిధి కూడా మరుగునపడింది.

**రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై అసహనం ప్రదర్శిస్తున్న జర్నలిస్టు సంఘాలు**

గత ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమానికి రూ.100 కోట్లు నిధులు కేటాయించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నయాపైసా కేటాయించలేదని మండి పడుతున్నారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఆర్థిక సాయాన్ని పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇండ్ల స్థలాల కేటా యింపు ఊసే మరిచిందని విమర్శలు గుప్పిస్తున్నారు. జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి సారించి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**గత బీఆర్ఎస్ ప్రభుత్వం 5 సార్లు అక్రెడిటేషన్ల గడువు పొడిగించింది**

రాష్ట్రంలోని 16,333 మంది వర్కింగ్ జర్నలిస్టులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టులో అక్రె డిటేషన్ కార్డులు జారీచేసింది.అయినా ఈ జర్నలిస్ట్ సంఘాలు అతి ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే ఎక్కువ ఏదో ఒరిగ పెడుతుందని నమ్మి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి మోసపోయాం అంటూ సామాన్య ప్రజల వలే ఇప్పుడు బాధ పడుతున్నారు. 2024 జూన్ లో అక్రేడేషన్ కార్డులు రెన్యువల్ కావాల్సి ఉంది. కానీ అప్పటికే అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రెడిటేషన్ల జారీ గడువును తొలిసారి మూడు నెలలకు 2024 సెప్టెంబర్ 30 వరకు వాయిదా వేసింది. ఆ తర్వాత మళ్లీ డిసెంబర్ 30 వరకు రెండోసారి వాయిదా వేసింది. మళ్లీ మార్చి 30, 2025 వరకు మూడోసారి, జూన్ 30 2025 వరకు నాలుగోసారి, తాజాగా సెప్టెంబర్ 30, 2025 వరకు ఐదోసారి గడువు పొడిగించింది. ఇప్పట్లో కొత్త అక్రెడిటేషన్ కార్డులను జారీ చేయబోమని పరోక్షంగా స్పష్టం చేసింది.ఇకనైనా ఈ జర్నలిస్ట్ సంఘాలు గుణపాఠం నేర్చుకొంటే మంచిది.

**పెండింగ్‌లో ఇండ్ల స్థలాల సమస్య**

సుదీర్ఘ కాలం పెండింగ్లో ఉన్న హైదరాబాద్ లోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో గట్టిగా వాగ్దానం చేసింది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున పరిష్కరించలేమని కొంతకాలం నాన్చుతూ వచ్చింది. నిరుడు అక్టోబరులో కోర్టు తీర్పుకూడా వచ్చింది. ఆ తీర్పు అనంతరం ఇండ్ల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటన చేయకపోవడంపై జర్నలిస్టు సంఘాలనేతలు అసహనం వ్యక్తంచేస్తున్నారు.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# డ్రైవర్లకు ప్రమాద భీమా సౌకర్యం ఏర్పాటు చేసిందే బీఆర్ఎస్..

- మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**తుంగతుర్తి, జూన్ 29 (జనం సాక్షి) :** అసంఘటిత కార్మికులు డ్రైవర్ల సంక్షేమం కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించిందని శాసనసభ్యులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రానికి చెందిన శీలం శ్రీను డ్రైవర్ గత కొన్ని నెలల క్రితం భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలి గోడ కూలి మరణించడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆమెకు ప్రమాద బీమా ద్వారా వచ్చిన ఐదు లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఇచ్చి మాట్లాడారు. ఆరోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డ్రైవర్ల కోసం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా సౌకర్యం అమలు పరచడం వల్లే ఐదు లక్షల రూపాయల చెక్కు ప్రమాద బీమా సౌకర్యం కింద వచ్చిందని అన్నారు. ఈ మేరకు అట్టి చెక్కును మృతుడి భార్య శీలం పద్మకు అందజేశారు. అసంఘటిత కార్మికుల కోసం 2015 వ సంవత్సరంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డ్రైవర్ల కోసం ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రవేశపెట్టారని అన్నారుఆనాడు తెలంగాణ అసంఘటిత కార్మిక సంక్షేమం కోసం, డ్రైవర్ల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు డ్రైవర్లకు ప్రమాద భీమా ఏర్పాటు చేశారని అన్నారు రోడ్డు ప్రమాదాల వల్ల గాని, వాటర్లో మునిగిగాని, కరెంటు షాకు తో గాని అకస్మికంగా మరణిస్తే ప్రతి డ్రైవర్, జర్నలిస్ట్, హెూంగార్డ్ సోదరులకు ఈ భీమా వర్తించేలా కృషి చేసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక వేసులు బాటు కల్పించారు ఈ ఎంతో మంది డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల వలన ప్రాణాలు కోల్పోతున్నారు, తద్వారా వారి కుటుంబాలు రోడ్డు మీద



పడుతున్నాయి.. వారు బతికి ఉన్న కాలంలో కూడా జీవిత భీమా కట్టుకోలేని పరిస్థితి వారిది.అలాంటి వారికి మన కెసిఆర్ డ్రైవర్ల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 2015లో వారికి 5 లక్షల ప్రమాద భీమా అమలుజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ దావుల హుజూర్నగర్ ఇంచార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, బోనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్ రావు, నేవూరి ధర్మేందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రజాక్, నియోజకవర్గం ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ, నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య సంకేపల్లి రఘువర్ధన్ రెడ్డి కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి గుండగాని సోమేశ తాటికొండ సీతయ్య, టిఆర్ఎస్కెవి తుంగతుర్తి నాయకులు గడ్డం సోమేశ్, జలందర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- అధిక వడ్డీలు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
- ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**కొండమల్లేపల్లి, జూన్ 29 (జనంసాక్షి) :** గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గంజాయి డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు యువత పూర్తి అవగాహనతో జాగ్రత్తలు తీసుకోవాలని కొండమల్లేపల్లి మండలంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, మత్తుమందులు గంజాయి నిషేధం, సోషల్ మీడియా, మహిళలు, పిల్లల భద్రత గురించి ఆదివారం పోలీసులు ప్రత్యేక అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్, గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై కఠినశిక్షలు తప్పవన్నారు. గంజాయి అమ్మే వారి పట్ల తగిన సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని యువత గంజాయి అమ్ముతూ పట్టుబడితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులని తీవ్ర నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. గంజాయి, గుట్కా, సిగరేట్‌కు యువత బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు. కొందరు విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని అలాంటి వారిని తల్లిదండ్రులు గుర్తించి మాన్పించాలన్నారు. గంజాయి, గుట్కాలు వినియోగిస్తున్న, సరఫరా చేస్తున్న వారి జాబితాలను తయారు చేశామని వారు పద్ధతి మార్చుకోకుంటే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆల్కహాల్ సేవించి వాహనాలు నడిపినా, ఓవర్ స్పీడ్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపే వారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రజల భద్రతలకు, స్వేచ్ఛకు ఆటంకాలు కలిగించినా, దొంగతనాలకు పాల్పడినా, మత పరమైన అల్లర్లు సృష్టించినా, అనవసరమైన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ చేసినటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. యువత చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపారస్తులు అన్ని రకాల కొనుగోళ్లను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. అధిక వడ్డీల లేవా దేవీలపై పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతోందని ఎవరైనా అధిక వడ్డీలు బలవంతపు వసూళ్లకు పాల్పడితే సహించేది లేదన్నారు. ప్రజలకు వ్యాపారస్తులకు యువతకు గంజాయి మత్తు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన వారిలో పోలీస్ కానిస్టేబుల్స్ విజయ భాస్కర్, వెంకటేశ్వర్లు, హెూంగార్డ్స్ చందు నాయక్, శేఖర్ తదితరులున్నారు.

# తెలంగాణ నాయర్ సేవా సొసైటీ ఆవిర్భావం..

- ముఖ్య అతిథులు హాజరైన కేరళ ఎంపీ ప్రేవమ్‌చందర్, గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్ళై

**కాప్రా, జూన్ 29 (జనం సాక్షి) :** తెలంగాణ నాయర్ సేవా సొసైటీ ఆవిర్భావ సభ కాప్రా డివిజన్‌లోని ఎర్ర లలిత గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేరళ ఎంపీ ఎన్.కే.ప్రేమచంద్రన్, గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్ళై వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయర్ సేవా సంస్థ దేశవ్యాప్తంగా చేస్తున్న సేవలు అభినందించారు. తెలంగాణలో నాయర్ సేవా సొసైటీ ఏర్పడటం చాలా సంతోషించదగ్గ విషయమని, తెలంగాణలో నాయర్ సేవా సొసైటీ విద్యా, ఉపాధి, సేవ లాంటి పలు అంశాలలో ముఖ్య పాత్ర పోషిస్తుందని గవర్నర్ శ్రీధరన్ పిళ్ళై వర్చువల్ గా అన్నారు. ఎంపీ ఎన్.కే.ప్రేమచంద్రన్ మాట్లాడుతూ తెలంగాణ నాయర్ సేవా సొసైటీ ఆవిర్భావం ఏర్పాటు చేయడం నాయర్ సేవా సొసైటీకి చారిత్రక అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాయర్ సేవా సొసైటీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నాయర్ సొసైటీ సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, భగీరథుడు గంగను భూమికి తెప్పించడం కోసం ఘోర తపస్సు చేసి శివుడిని ఒప్పించి గంగను భూమండలానికి రప్పించినట్లు నాయర్ సొసైటీ సంక్షేమం, అభివృద్ధి, నాయర్ సొసైటీ అభ్యున్నతి, సర్వతోముఖాభివృద్ధి కోసం



పాటుపడాలని ఎంపీ ఎన్.కే.ప్రేమచంద్రన్ ఆకాంక్షించారు. కుల, మతాలకతీతంగా నిస్వార్థ సేవలందించడమే లక్ష్యంగా తెలంగాణ నాయర్ సేవా సోసైటీ ఏర్పాటు చేసి ఆవిర్భావ సభను అభినందనీయమన్నారు. అనంతరం బాలికలు చేసిన సాంస్కృతిక నృత్యాలు,గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ కె.విజయ చంద్రన్,సొసైటీ ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షుడు కె.సురేంద్రన్, ప్రధాన కార్యదర్శి ఎంకే.శశి కుమార్, కోశాధికారి పి.సేతు మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుంది

- సమైక్యత వజ్రోత్సవాల్లో 7.5 లక్షల అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్ కౌన్సిలర్ ధర్మవరపు బ్రహ్మం



**సిద్ధిపేటబ్యూరో, జూన్ 29 (జనంసాక్షి) :** సిద్ధిపేట మున్సిపాలిటీలో అవినీతి రాజ్యామేలుతుందని సిద్ధిపేట పట్టణ 38 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆరోపించారు. ఆదివారం సిద్ధిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 2022లో జరిగిన తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల్లో దాదాపు 7.5 లక్షల రూపాయల అవినీతి జరిగిందన్నారు. సిద్ధిపేట మున్సిపల్ అధికారులు వజ్రోత్సవాలకు సంబంధించిన ఖర్చు రూ, 30లక్షలు చూపెట్టారని వాటికి సంబందించిన బిల్లులు కలెక్టర్ కార్యాలయానికి అందించగా వారు రూ 7,50,000/-, 15,00000/- లక్షలను చెక్కుల రూపం లో అందించారన్నారు. మిగతా రూ 7,50000/- క్యాష్ రూపం లో అందించారని అధికారులు స్వయంగా ఆర్ టి ఐ దరఖాస్తు ద్వారా తెలిపారని అన్నారు. మున్సిపల్ ఎజెండా లో కేవలం రెండు చెక్కులు రూ 22,50000/- లెక్కలు మాత్రమే చూపించారని మరి క్యాష్ రూపంలో వచ్చిన రూ 7,50,000/- ఎందుకు చూపెట్టలేదని ప్రశ్నించారు. మరి ఆ నగదు రూపంలో ఉన్న డబ్బులు ఎటు వెళ్ళాయన్నారు. ఇలాంటి అవినీతి సిద్ధిపేట మున్సిపాలిటీ లో రాజ్యం ఎలుతున్నారని ఇది మచ్చుకు మాత్రమే ఇలాంటి మరెన్నో అవినీతి జాడలు అక్కడ రాజ్యమేళుతున్నాయాన్నారు. సిద్ధిపేట మున్సిపాలిటీ అధికారులపై సిబిఐ, విజిలెన్స్‌తో సమగ్ర విచారణజరిపించాలన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవలన్నారు.

# విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

- పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి
- బిఆర్ఎస్ పార్టీ దుర్గం చెరువు గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలి కృష్ణ



**మోమిన్‌పేట, జూన్ 29 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన బస్సు పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని బి ఆర్ ఎఫ్ పార్టీ దుర్గం చెరువు గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మోమిన్ పేట మండలంలోని కేశవరం గ్రామంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బస్ పాస్ ఛార్జీలు 20 శాతం పెంచడం సరికాదు గతంలో .1150 ఉంటే ఇప్పుడు 1400 వందలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లా లో మారు మూల ప్రాంతాలనుండి చదువుకోడానికి పేద విద్యార్థులు మండలాలకు అలాగే జిల్లా కేంద్రానికి వస్తుంటారు. ఇప్పటికే విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలు కట్టలేక తల్లితండ్రుల పై ఒత్తిడి తెస్తుంది,బస్సు చార్జీలు తగించాల్సింది పోయి ప్రభుత్వం ఆర్టిసి పాస్ చార్జీలను 20% పెంచడం సరికాదు అలాగే విద్యార్థుల పై ఒత్తిడి తీసుకురావడమే కాక విద్యార్థుల తల్లిదండ్రులు చెమట చిందించి పూట గడవక ఇబ్బంది పడుతూ విద్యార్థుల భవిష్యత్తు చదువు ఆ విద్య అందుకోవడానికి విద్యార్థులని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి పనిచేస్తూ విద్యార్థులను చదువుల కోసం మండలాలలకి జిల్లా కేంద్రంలోనీ కళాశాలకు పంపడం జరుగుతుంది ఇట్లాంటి పరిస్థితులలో ఛార్జీల పెంపు నిర్ణయం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్ పాస్ చార్జీలను తగ్గించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందించాలని అదే విధంగా ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి వాటిని సమయానికి అనుకూలంగా నడిపించాలని వీఆర్ఎస్ మైనార్టీ సెల్ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.

# సకాలంలో రైతులందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలి

- డిసిసిబి చైర్మన్ కొత్త కురువ సత్తయ్య



**చేవెళ్ల, జూన్ 29 (జనంసాక్షి) :** సకాలంలో రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని అందించాలని డీసీసీబీ చైర్మన్ కొత్త కురువ సత్తయ్య తెలిపారు. చేవెళ్ల పట్టణం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంను డిసిసిబి చైర్మన్ కొత్త కురువ సత్తయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల సొసైటీకి తమ వంతు సహకారాలు అందిస్తానని తెలుపుతూ... సకాలంలో రైతులందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట రెడ్డిని తన సొంత డబ్బుతో భవనాన్ని నిర్మించినందుకు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రవి గౌడ్, చేవెళ్ల సొసైటీ డైరెక్టర్ లు పైండ్ల మధుసూధన్ రెడ్డి, నరసింహులు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఏజిఏమ్ ప్రభాకర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయి




**రామన్నపేట, జూన్ 29 (జనంసాక్షి) :** కమ్యూనిస్టులను గ్రామాల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని డబ్బు ప్రలోబాలకు లొంగకుండా నిబద్ధత కలిగిన కమ్యూనిస్టులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో జరిగిన సిపిఎం విస్తృత స్థాయి సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టమొచ్చినా నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులే అని ఉద్యమించే కమ్యూనిస్టులను ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తే ప్రజల పక్షాన నిలబడతారన్నారు. కులం, మతం,డబ్బు ప్రలోబాలకు లొంగి ఐదు సంవత్సరాల భవితవ్యాన్ని తాకట్టు పెట్టొద్దన్నారు. కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కేరళ దేశానికే ఆదర్శంగా నిలిచి విద్యా, వైద్యం, కనీస వేతనాల అంశాల్లో అగ్ర బాగాన నిలిచిందాన్నారు. రాష్ట్రంలో గంగాదేవిపల్లి, ప్రగతినగర్ గ్రామాలు కమ్యూనిస్టుల పాలనలో ఆదర్శ గ్రామాలుగా నిలిచాయన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో నర్రా రాఘవరెడ్డి వంటి ఆదర్శ నాయకులను ఏకంగా ఆరు సార్లు గెలిపించి ఆదరించారని అన్నారు. గ్రామాల్లో ప్రజల గోడు పట్టని పెట్టుబడిదారులు గ్రామాలకు వచ్చి ఎన్నికల ముందు డబ్బులతో ప్రజలను మోసాగించాలని చూస్తున్నారని వారికి ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాలని అన్నారు.

# మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**హయత్‌నగర్, జూన్ 29 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఎల్బీనగర్, హయత్ నగర్, సరూర్ నగర్, బాలాపూర్ మండలాల రాజకీయ శిక్షణ తరగతులు ఎల్బీనగర్ లో నిర్వహించారు. "ప్రస్తుత రాజకీయాలు సిపిఎం కర్తవ్యాలు" "మతోన్మాదంపై పోరాట కర్తవ్యాలు" అనే అంశాలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు లు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలో బిజెపి హిందూ అనే పేరుతో మనువాద సిద్ధాంతాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నం చేస్తుందని వారన్నారు. పాఠ్యాంశా లలో కాషాయీకరణ చేయడానికి పూనుకుందని దీనిని ప్రజలు ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్యన విభజన రేఖను సృష్టిస్తుందని, దేశంలో ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని వారు అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో పేద ప్రజల కోసం పోరాడే వారిపై దాడి చేసి ఎన్కౌంటర్ చేసి ఫారెస్ట్ లో ఉన్న ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ సంపదను, ప్రభుత్వ రంగ పరిశ్రమలను, బ్యాంకులను, రైల్వే, విమానాశ్రయాలను, స్టీల్ ఇండస్ట్రీని కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని దీన్ని ప్రతిఘటించి పోరాడే వారిని మీరు నక్సలైట్లని, అర్బన్ నక్సలైట్లని తప్పుడు ప్రకటనలు చేసి నిర్బంధిస్తున్నారని వారు అన్నారు. దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య , పేదరిక నిర్మూలన, కష్టజీవులకు మెరుగైన సౌకర్యాలు కల్పించకుండా, వారి హక్కులను హరించి వేస్తూ కొత్త లేబర్ కోడులను తీసుకొచ్చిందని వారు చెప్పారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి పాలకులు తప్పుడు విధానాలు అనుసరిస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రజలను



కదిలించి పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. నేడు బిజెపి అనుసరిస్తున్న విధానా లతో సమాజం లో అసమానతలు పెరిగి పేదలు మరింత పేదలు గాను కార్పొరేట్ శక్తులకు కోట్లాది కోట్ల రూపాయల్ని బ్లాక్ మనీ వెనుకేసుకుంటున్నారు. నేడు బిజెపి రాజ్యాంగం లోని మౌలిక అంశాలైన సోషలిజం, లౌకిక వాదాన్ని తొలగించి దాని స్థానంలో హిందూ రాజ్యం స్థాపించడానికి ఈరోజు పూనుకుంటుంది దానిని ప్రతి ఒకరు ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులలో 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరం ప్రిన్సిపాల్‌గా కీసరి నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సరూర్నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, బాలాపూర్ మండల కన్వీనర్ యాదయ్య, వీరయ్య, కనకయ్య, మంతెన యాదయ్య, రామస్వామి, కట్ట శ్రీనివాస్, గణేష్ గౌడ్, గంధం మనోహర్, సిహెచ్ మల్లేశం, సంధ్య, అరుణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఘన సన్మానం

**హైదరాబాద్ సిటీ, జూన్ 29 (జనంసాక్షి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా సంవత్సరం అయిన సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటి వారు బొల్లారం రిసాలబజార్‌లోని సాధన మందిర్ ఎక్స్ రోడ్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అథితులుగా గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు సీఎల్ యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ కెఎ లక్ష్మీ, ఎక్స్ బోర్డు నెంబర్ లోక్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ...మీ అందరి ఆశీర్వాదంతోనే ఈ సంవత్సరం అంతా పనిచేయగలిగాను.మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు ఈ జీవితాంతం మీకు రుణపడి ఉంటాను.ఏ సమస్య వచ్చినా



ఉదయం 9.30 నుండి 11వరకు ఆఫీసులో అందరికి అందుబాటులో ఉంటాను.భవిష్యత్తు లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డెవలప్మెంట్ చేయనున్నారు కాబట్టి నేను ఒక్కరోజు గానీ ఒక్క నిమిషం గానీ వేస్ట్ చేయదలచుకోలేదు. గత ఐదున్నర సంవత్సరాల నుండి బోర్డు ఎలక్షన్స్ లేకపోవడం స్థానిక సంస్థ ఎలక్షన్స్ తీసుకువచ్చిందే అట్టడుగు వర్గాల దాకా నాయకత్వం ఉంటే వారి సమస్యలు పరిష్కారం అవుతాయి.బిజేపి ప్రభుత్వం దీనిని ఖునీ చేసింది. ఈ ఐదున్నర సంవత్సరాలుగా ఎంతో మంది ఆశిస్తున్నా కూడా వారికి అవకాశం రాకుండా చేస్తుంది.అన్ని విషయాలు పైదాకా తీసుకెళ్లడానికి ప్రజలకు కష్టం అవుతుంది.ఈ బోర్డు నెంబర్ ఎలక్షన్ లు ఉంటే ప్రజలకు ఇబ్బంది ఉండకుండా సమస్యలు పైదాకా తీసుకెళ్లడానికి సులువు అవుతుంది.మేము ఇంకా ఎక్కువ పని చేయడానికి వీలు అవుతుంది.గతంలో ఎప్పుడూ లేనివిధంగా స్టేట్ గవర్నమెంట్ నుండి రూ.10కోట్ల స్పెషల్ ఫండ్, పొన్నం ప్రభాకర్ నుండి రూ.05 కోట్ల ఫండ్ వచ్చాయని, అలానే మెట్రో కారిడార్ గురించి ఇంకా పలు సమస్యల గురించి, జరగబోయే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు.ప్రజల ఆరోగ్యం కోసం కంటి చికిత్స,పలు ఆరోగ్య సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నామని,వీటి నిర్వహణకు ప్రజా సేవ కోసం తన కొడుకును భాగస్వామ్యం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి డి అశోక్ కుమార్, రమేష్ కమల, ప్రిద్వి రాజ్, కె జి రవి, సంజయ్ కుమార్, ఉదయ్ కుమార్, డి ఎస్ సందీప్, కాశీ, పున్ని, ప్రమోద్, శ్యామ్ చరణ్, శివ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
30 జూన్ 2025

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

- బాధ్యత గల వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేయొద్దు
- కుటుంబసభ్యులను రాజకీయాల్లోకి లాగడం కరెక్ట్ కాదు
- గతంలో జడ్చర్లలో ఎప్పుడు ఇలాంటి సంస్కృతి లేదు
- వంద పడకల హాస్పిటల్ నిర్మాణం కోసం నేను 2 ఎకరాల స్థలం ఇచ్చాను
- ఎమ్మెల్యే పక్కన ఉన్న మరో 2 ఎకరాలు ఇప్పించాలి
- ప్రభుత్వం మీది.. బిఆర్ఎస్ నేతల అవినీతి, కబ్జాలు నిరూపించాలి
- నిరూపిస్తే పార్టీపరంగా కూడా చర్యలు తీసుకుంటాం
- నా రాజకీయ జీవితంలో అవినీతి చేయలేదు

మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, జూన్ 29 (జనం సాక్షి) :** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, బాధ్యత గల వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేయరాదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జడ్చర్లలో ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే మా మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని, జడ్చర్ల రాజకీయాల్లో కుటుంబ సభ్యులను లాగడం ఎప్పుడు లేదన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా మాకు అవకాశం ఇచ్చినప్పుడు చేతనైన అభివృద్ధి చేశామన్నారు. తరువాత వచ్చిన వాళ్ళు ఏదైనా తప్పులు ఉంటే సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు. జడ్చర్ల వంద పడకల ఆసుపత్రి సమీపంలో మా అక్క పేరు మీద 2 ఎకరాల భూమి ఎక్కడుందో నిరూపిస్తే ఇచ్చేస్తామన్నారు. వంద పడకల హాస్పిటల్ నిర్మాణం కోసం నేను 2 ఎకరాలు కొనుగోలు చేసి నిర్మాణం చేస్తే మా మీద ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ఆస్పత్రి పక్కనే ఉన్న మరో 2 ఎకరాలు కూడ హాస్పిటల్కి ఇప్పించాలన్నారు. నియోజకవర్గంలో చాలా చోట్ల అసైన్ మెంట్ ల్యాండ్ తీసుకొని వారికి డబ్బులు ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సొంత గ్రామంలో కూడా ఇదే విధంగా చేశామని తెలిపారు. ప్రభుత్వం మీది బిఆర్ఎస్ నేతల అవినీతి, కబ్జాలు నిరూపించాలని, నిరూపిస్తే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని, నా రాజకీయ జీవితంలో అవినీతి చేయలేదన్నారు. హాస్పిటల్ రోడ్డు నిర్మాణం కోసం అయ్యే ఖర్చు భరిస్తానని తెలిపారు. 167 వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సిగ్నల్ గడ్డ వద్ద పాత బజార్ కు భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బంది లేదని, అంబేద్కర్ చౌరస్తా వద్ద డివైడర్ ఓపెన్ ఉంటుందని, పాత బజార్ వెళ్లే వాహన దారులు తమ వాహనాలను నెమ్మదిగా చేసుకొని కుడి వైపుకు తీసుకొని వెళ్లొచ్చన్నారు. ఎర్రగుట్టలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులకు దక్కాలన్నారు. అర్హులైన వారికి కేటాయించి మిగతా వారిని ఖాళీ చేయిస్తే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల తరువాత ఇండ్లను కొంతమంది ఆక్రమించుకుంటే మాకు సంబంధం లేదన్నారు. అయిన అధికారులు విచారణ చేపట్టి నిజమైన లబ్దిదారులకు ఇండ్లు కేటాయించాలన్నారు. ఉద్దండపూర్ పరిహారం విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి సీఎం కేసీఆర్ ను ఒప్పించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి 30 శాతం పెంచామని గుర్తు చేశారు. ఇప్పుడు మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్వాసితులకు 25 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు పిట్టల మురళి రామ్మోహన్, వల్లూరు వీరేష్, ప్రణీల్ చందర్, రఘుపతి రెడ్డి, శంకర్ నాయక్, కరాటే శ్రీను, రెహమాన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పోలీస్ విధులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల నడిగడ్డ, జూన్ 29 (జనం సాక్షి) :** రాత్రి వేళల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, బీట్ డ్యూటీలను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు శనివారం అర్ధ రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా గద్వాల పట్టణం లోని వై ఎస్ ఆర్ చౌక్, న్యూ బస్ స్టాండ్, కృష్ణ వేణి చౌక్ ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేసి పెట్రోలింగ్, బీట్, బ్లూ కోల్ట్స్ డ్యూటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా విధులలో ఉన్న అధికారులతో సిబ్బంది తో ఎస్పీ మాట్లాడుతూ అర్ధ రాత్రి రోడ్లమీదకు వారిని తనిఖీలు చెయ్యాలని, అనుమానాస్పద వ్యక్తులను ఫ్రింగర్ ప్రింట్ ద్వారా పాపీలన్ డివైస్ లో చెక్ చెయ్యాలని అన్నారు. ప్రతి వాహనదారుడిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చెయ్యాలని, వాహనాలను తనిఖీ చెయ్యాలని ఆదేశించారు. లాడ్జీలలో తనిఖీలు చేపట్టి కొత్తగా ఉండే వారి వివరాలు పరిశీలించాలని, బీట్ సిబ్బంది కాలనీలలో విస్తృతంగా తిరగాలని, ప్రాపర్టీ నేరాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట డి.ఎస్పీ మొగిలయ్య, సి ఐ టంగుటూరీ శ్రీను, ట్రాఫిక్ ఎస్సై బాలచందర్ అన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**చేవెళ్ల, జూన్ 29 (జనంసాక్షి) :** కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని జులై 9 వ తేదీన దేశవ్యాపిత సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి అన్నారు. ఆదివారం చేవెళ్లలోని పట్టణ కేంద్రంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పైన రైతుల పైన దాడి మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పజెప్పడం జరుగుతుందని, కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలు పోయి 12 గంటల పని దినాలు రావడం జరుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దానికి అనుగుణంగా కార్మికుల యొక్క జీతభత్యాలు పెరగడం లేదని పెద్ద నోట్ల రద్దు జిఎస్టి తీసుకురావడం వల్ల అనేక రకాల చిన్న మధ్యతరహా పరిశ్రమలు మూతపడి వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారి జీవనం అస్తవ్యస్తంగా మారిపోయిందని దానికి కారణం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వమే అని తెలిపారు. అందుకే జూలై 9 వ తేదీన దేశవ్యాపిత సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు అన్ని ఒకే తాటిపైకి వచ్చాయన్నారు. ఈ సమ్మెలో కార్మికులు కర్షకులు ప్రజలు రైతులు పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు వేలాది అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, బికెసి జిల్లా కార్యవర్గ సభ్యుడు జయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మట్టి రవాణా

- నాలుగు టిప్పర్లు, ఒక జెసిబి సీజ్
- తహసీల్దార్ బి.అశోక్, ఎస్సై సోమేశ్వరి



**కొండాపూర్, జూన్ 29 (జనం సాక్షి) :** అక్రమంగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. అనుమతి లేకుండా మట్టిని తవ్వడం రవాణా చేయడం చట్టవిరుద్ధమని తెలిసిన కొంతమంది యదేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. కొండాపూర్ పెద్ద చెరువు నుంచి అక్రమ మట్టి రవాణ జోరుగా సాగుతుంది. మండలంలో గత రెండు రోజుల క్రితమే కొండాపూర్ పెద్ద చెరువు నుండి తరలించిన మట్టిని కొండాపూర్ స్థానిక గ్రామస్తులు అడ్డుకొని ప్రభుత్వ అధికారుల సమక్షంలో పోలీస్ స్టేషన్కు తరలించిన విషయం తెలిసిందే.. శనివారం అర్ధరాత్రి సమయంలో హరిదా పూర్ గ్రామంలోని పట్టా భూమి నుండి ఎటువంటి అనుమతులు లేకుండ గ్రామ పరిధిలోని ప్రైవేట్ వెంచర్కు నాలుగు టిప్పర్ల సహాయంతో అక్రమ మొరం రవాణా చేస్తున్నారు. విషయాన్ని స్థానిక మండల తాహసిల్దార్ బి.అశోక్, ఎస్సై సోమేశ్వరి లకు వచ్చినటువంటి సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లి ఒక జెసిబి, నాలుగు టిప్పర్లను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి మొరం రవాణా తవ్వకాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత



**జడ్చర్ల, జూన్ 29 (జనం సాక్షి) :** డ్రైనేజీ నిర్మాణపు పనులను నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సత్యనారాయణ స్వామి కాలనీలో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధుల నుండి రూ. 3 లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం చైర్ పర్సన్ పుష్పలత భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో విడతలవారీగా డ్రైనేజీ వ్యవస్థను, అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, నాయకులు కోనేటి నరసింహులు, రాజేష్, నరసింహ, రమేష్, కృష్ణ నాయక్, దిగంబర రావు, నార్య నాయక్, శ్రీనివాసులు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలి

- సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**సదాశివపేట, జూన్ 29 (జనం సాక్షి) :** పట్టణంలో విచ్చలవిడిగా లాభాలే పరమావధిగా ప్రైవేట్ పాఠశాలలు పనిచేస్తున్నాయని సిపిఎం కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానురీతంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలలో డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని, ప్రభుత్వ యంత్రాంగం ప్రతి ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సదాశివపేట సిపిఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఆవరణంలోనే బుక్స్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫాంలో, స్కేలు ,పెన్సిళ్లు బాక్సులు, డ్రెస్లను మార్కెట్ ధర కంటే అధిక రేట్లకు విద్యార్థులకు బలవంతంగా అంటగడుతున్నాయి. ఈ రూపంలో స్కూల్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. విద్య అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ ఉన్నారని, ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి. ప్రభుత్వ అనుమతి లేకుండా అనేకమైన పాఠశాల నడుస్తున్న ఎందుకు విద్య అధికారులు చర్యలను తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు కేవలం వ్యాపారం కోసమే నడుస్తున్నాయని స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ప్రభుత్వం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనియెడల ప్రైవేట్ పాఠశాలల ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ భూషణం అనిల్ ఎండి ఖయ్యూం నర్సింలు దశరథ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నిధులతోనే పేటలో అభివృద్ధి పనులు

- మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి



**సదాశివపేట, జూన్ 29 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కృషితో మంజూరైన టియుఎఫ్ఐడిసి నిధులతోనే ప్రస్తుతం పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, 25 వార్డ్ బిఆర్ఎస్ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని 25న వార్డులో జరుగుతున్న సీసీ డ్రైన్, సీసీ రోడ్ పనులు గత ప్రభుత్వంలో వార్డ్ అభివృద్ధికి నలభై లక్షల రూపాయలు మంజూరు జరిగిన విషయం మరిచి, నేడు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టడంలో ముందుంటున్నారని అన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని ప్రోటోకాల్ దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి ఏ హోదాతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కొబ్బరి కాయలు కొడుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ప్రోటోకాల్ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, టిఆర్ఎస్ నాయకులు నవాబు రాచిరెడ్డి, ముగిటి అశోక్, రాజేష్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులుండవు

- పార్టీ విధేయులకు ప్రాధాన్యత
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి, జూన్ 29 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు ఉండవని, బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. నాగవరం సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పట్టణ పార్టీ అద్యక్షుడు పలుస రమేశ్ గౌడ్ అధ్యక్షత వహించారు. ముందుగా మాజీ రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మెన్,ప్రముఖ గాయకులు సాయిచంద్ గారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారికి మౌనం పాటించి సంతాపం, నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పోరాటస్ఫూర్తికి బ్రాండ్ అంబాసిడర్గా నిలిచిందని గుర్తు చేశారు. పార్టీ పట్ల విధేయత, నిబద్ధత కనబరచిన వారికే టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రజలలో విశ్వాసం ఉన్నవారే అభ్యర్థులని తేటతెల్లం చేశారు. ఉన్న కొద్ది సమయములో చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించామని, నాయకులు వార్డులో పర్యటించి మనం చేసిన అభివృద్ధి గుర్తుచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు అపనమ్మకంతో ఉన్నారని ప్రజలు మళ్ళీ బి.ఆర్.ఎస్ అధికారంలోకి రావాలని, కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నిత్యం అసత్యాలు చెప్పి ప్రజలను మభ్యపెడుతే తమ పార్టీ నిత్యం నిజాలు చెప్పి అభివృద్ధి చేసి చూపిందని అన్నారు. మన హయాములో విద్య,వైద్యం, రవాణ వ్యవస్థ అయిన రోడ్ల విస్తరణ, చెరువుల పునరుద్ధరణ, ఐ.టి.టవర్, జె.ఎన్.టి.యు కాలేజ్, ఎకో పార్క్, అర్ధచంద్రాకారంలో బైపాస్, మెడికల్ కాలేజ్, మాత శిశు సంరక్షణ కేంద్రం వంటి ఉన్నత అభివృద్ధి చేశామని అన్నారు. మనం చేసిన అభివృద్ధి మరియు కాంగ్రెస్ పార్టీ 18 నెలలో చేసిన అభివృద్ధి బేరీజు వేసుకొని నిర్ణయం తీసుకోవాలని ప్రజలను అభ్యర్థించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజలలో ఉండి ప్రజాసమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తున్న నాయకులను పార్టీ గుర్తిస్తుందని,పార్టీ పట్ల నిబద్ధత నాయకుని పట్ల విధేయత ఉన్న అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని అందుకే తన చుట్టూ తిరగడం మాని ప్రజల చుట్టూ తిరగాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రజమద్దతు ఉన్న నాయకులను పార్టీలో చేర్చుకోవడానికి కృషి చేయాలని, అదేవిధంగా గతములో చేసిన తప్పులను తెలుసుకున్న నాయకులను ఆదరించాలని సూచించారు. ఈ సమావేశములో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తదితరులు ఎన్నికల వ్యూహాలను వివరించారు. జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కురుమూర్తి యాదవ్,విజయ్ కుమార్,గంధం పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్,ఉంగ్లం తిరుమల్, సమద్,ప్రేమ్ నాథ్ రెడ్డి,గులాం ఖాదర్ ఖాన్,స్టార్ రహీమ్, సయ్యద్ ఇమ్రాన్, జహంగీర్,న్యాయవాది శేశిభూషణ్ ,బీచ్చుపల్లి యాదవ్, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, సయ్యద్. జెమీల్, నందిమల్ల రమేష్, అరీఫ్, పాషా, నందిమల్ల. సుబ్బు, రాము,పెద్దముక్కల రవి, గాలిగల క్రాంతి కుమార్, గౌర్ల ప్రేమ్, సోషల్ మీడియా కార్తీక్, అఖిలేందర్,బాగ్యరాజ్, కుమ్మరి. రామస్వామి, తోట శ్రీను, మహిళా నాయకురాలు నాగమోని నాగమ్మ, సాయిలీలా, కవిత నాయక్, స్వాతి పాల్గొన్నారు.

## అక్రమరవాణాపై చర్యలు తీసుకోని అధికారులు

- అధికారుల మౌఖిక అనుమతుల తో రెచ్చిపోతున్న మట్టి వ్యాపారులు




**తూప్రాన్, జూన్ 29 (జనం సాక్షి) :** మనోహరాబాద్ పరిధిలోని అతిపెద్ద పారిశ్రామిక వాడైన ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్ కాలకల్ గ్రామాలలో పట్టపగలే అధికారుల మౌఖిక అనుమతులతో అక్రమ మట్టి రవాణా చేస్తుండడంతో చర్యలు తీసుకునేవారు లేకపోవడంతో మట్టి అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతుందిపై అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం ఉదయం పక్క జిల్లా లోని పక్క మండలానికి చెందిన ఒక గ్రామం నుండి టిప్పర్ ల ద్వారా సిమెంట్ స్క్రాప్ ను కొండాపూర్ ఇండస్ట్రీకి ఎడతెరిపి లేకుండా గ్రామస్తులను దుమ్ము దుమారానికి గురిచేస్తూ రహదారులను ధ్వంసం చేస్తూ ఇష్టానుసారంగా కంపెనీ యజమానులు కొందరు గ్రామస్తుల ప్రమేయంతో అడ్డవోలుగా మట్టి వ్యాపారం చేస్తున్నారు. అలాగే కొండాపూర్ టిఎస్ఐఐసీకి చెందిన ప్లాట్ నుండి పెద్ద పెద్ద బండారాలను మట్టిని మరో ప్లాటులోకి తరలిస్తున్నారు. పెద్ద పెద్ద బండరాలను కంప్రెసర్తో బ్లాస్టింగ్ చేసి మరో ఫ్లాట్లోకి తరలిస్తున్నారు. ఈ విషయంపై టీఎస్ ఐఎసి పి చెందిన ఒక అధికారికి సమాచారం ఇవ్వగా తామే మౌఖిక అనుమతి ఇచ్చామని ఈ విషయంపై పై అధికారులకు సైతం తెలుసని చెప్పారు. మరికొందరి అధికారులకు ఫిర్యాదు చేసిన మాకు ఎటువంటి సంబంధం లేదు అన్నట్టుగా వారు స్పందిస్తున్నారు. ఇదిలా ఉండగా అధికారులకు నయానో భయానో అందడంతోనే ఇలా చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామానికి వచ్చే రోడ్డు ధ్వంసం అయినా పట్టించుకోకుండా చేయడంపై చర్యలు తీసుకోవాలని ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి ఆదేశాలు బేఖాతరు

- పిల్లల పాలిట శాపంగా న్యూ విజన్
- మీమాంస ఎందుకు..? జీవితాంతం పలుకుబడి.. పైరవీలేనా?

*ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : ఖమ్మంలో కొందరు జీవితాంతం పైరవీలు , పలుకుబడితోనే బతుకీడుస్తున్నారు. ఆంధ్రా మూలాలు తెలంగాణలో పాతుకుపోయి అక్కడి లాగే ఇక్కడ అదే లాబీయింగ్ తో బతకనేర్చిన కొందరు ముఠా గా మారి ఇక్కడి భూములను కొల్లగొట్టి స్థానిక ప్రజల పై రుబాబు ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. తప్పు చేయడం ఆ తప్పు నుంచి బయట పడటం కోసం మరిన్ని తప్పటడుగులు వేయడం వారికి కృష్ణ నీటితో పెట్టిన విద్య.*







ఖమ్మం నగరం ఖబ్జా దారుల కబంధ హస్తాల్లో ఉంది. ఎవరికి వారు మితిమీరిన తెలివితో విపరీత పోకడలు పోవడం సహజం అయ్యింది. గడిచిన రెండేళ్ల నుంచి వర్షాలు భారీగా కురుస్తున్నాయి. దాంతో సుందరమైన ఖమ్మం నగరం వెనుక ఉన్న అశ్లీలాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కాల్వలు పొంగి పొర్లాయి. స్లాబు లెవల్ దాటి వరద ప్రవహించి ఇండ్లన్ని గుల్లై పోయాయి. వేలాది మంది సామాన్యుల జీవితాలు, ఆర్థిక పరిస్థితులు తలకిందులయ్యాయి. దానికి ప్రధాన కారణం ఖమ్మంలో ఖబ్జాలు చేసిన ముఠా , ఆ ఖబ్జాలను చూసి చూడనట్లుగా వ్యవహరించిన ముఠా నాయకుడు. ఇప్పుడు అదే ముఠా తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కొత్త జట్టులోకి చేరాలని విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. వారి పప్పులు ఉడకక పోవడంతో చిన్ని ప్రాణాలను అడ్డు పెట్టి వ్యాపారాన్ని కొనసాగించాలని చూస్తున్నారు.

ఖమ్మం నగరంలో బల్లేపల్లి నుంచి మొదలు అల్లీపురం గంగమ్మ తల్లి ఆలయం వరకు మురుగు కాల్వ ఉంది. ఆ కాల్వకు ఇరు పక్కల అనేక మంది చోటా - మోటా నాయకులు ఖబ్జాలు చేయడంతో కాల్వల్లోని నీరు సాఫీగా ప్రవహించడం లేదు. ఖానాపురం దాటిన తర్వాత మురుగు నీటి ఫ్లోటింగ్ పెరుగుతుంది. బైపాస్ రోడ్డు కి దిగువ భాగానికి వచ్చి రాగానే రోడ్డుతో పాటు పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని కలుపుకొని స్వేర్ గా భవన నిర్మాణం చేపట్టారు. గ్రామ పంచాయతీ అధికారులకు లంచమిచ్చి , అధికార దుర్వినియోగానికి పాల్పడి అనుమతులు తీసుకున్నట్లుగా అతని ఓల్డ్ మ్యాప్ చూస్తే నగ్న సత్యం అర్థమవుతుంది. ఇప్పుడు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున 15 మీటర్ల వెడల్పు నుంచి మొదలుకుంటే 12 మీటర్ల వరకు వెడల్పు చేస్తున్నారు. కానీ గత యేడాది నుంచి పెండింగ్ లో ఉంచి నాన్చుతున్నారు. 4 అంతస్తుల భవనంలో చివరి అంతస్తులో హస్టల్ ని ఏర్పాటు చేసారు. ప్రభుత్వం కాల్వ పూడికతీత పనులు చేస్తుంది. అక్రమంగా కాల్వలో సెప్టిక్ ట్యాంకులు నిర్మించాడు. పూర్తి రోడ్డు ని కబ్జా చేసి భవన నిర్మాణం చేపట్టాడు. మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు హెచ్చరిక నోటిసులు జారీచేశారు. అయినప్పటికి వాటిని పట్టించుకోకుండా విద్యా భవన ప్రమాణాలు పాటించడం లేదు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందిన స్కూల్ పై గత ప్రభుత్వం ప్రేమ ఒలకబోసింది. విజన్ లేని స్కూల్ని న్యూ విజన్ లోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేసింది. అందుకే రోడ్డుని , కాల్వని పట్టపగలు ఖబ్జా చేసి నిర్మిస్తున్నప్పటికి పట్టించుకోలేదు.

## మంత్రి తుమ్మల సీరియస్

తప్పు చేసే వారెవరైనా క్షమించబడరాదు అనేది మంత్రి తుమ్మల సిద్ధాంతం. ఎంత దగ్గరి వారైనా తుమ్మల తప్పు చేస్తే క్షమించరు. ఖమ్మంలో భారీ స్థాయిలో వరదలు వచ్చి ఖమ్మం మునకకు గురైతే మంత్రి తుమ్మలను బిఆర్ఎస్ బద్నాం చేసే ప్రయత్నం చేసింది. తుమ్మలకు ఏ మాత్రం సంబంధం లేకున్న కుటిల రాజకీయ ప్రయత్నం చేసి తుమ్మల అధికారుల ద్వారా చేపట్టిన సహాయక చర్యలను చూసి బిఆర్ఎస్ బ్యాచ్ తోకముడిచింది. ఆ బిఆర్ఎస్ బ్యాచ్ తో అత్యంత సన్నిహితంగా మెలిగిన న్యూవిజన్ స్కూల్ రోడ్డును మింగి నిర్మించారు. ఇప్పుడు అక్కడి ప్రజలు తమ పిల్లల ప్రాణాలకు భరోసా లేదని ఆవేదన చెందుతున్నారు. గట్టిగా ప్రశ్నిస్తే మా పిల్లర్లు లోతుగా ఉన్నాయి ఏం పర్లేదని తల్లిదండ్రులకు కాకమ్మ కబుర్లు చెబుతున్నారు. ఇప్పటికైనా మంత్రి తుమ్మల అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేసి అక్రమ నిర్మాణమైన న్యూ విజన్ స్కూల్ ని కూలగొట్టి ప్రజల్లో భరోసా కల్పించాలని కోరుతున్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**రాయపర్తి,జూన్ 29 (జనంసాక్షి):** రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజీడీ గజేందర్ రెడ్డి,యువజన నాయకులు ఐత ప్రవీణ్,పాడిచర్ల రాకేష్, మైలారం గ్రామానికి చెందిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ గుగులోత్ విజయ్ నామ నాయక్ లు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినా రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ ముఖ్య నాయకులు లేతాకుల మధుకర్ రెడ్డి,స్థానిక నాయకులు అయిన కుక్కల భాస్కర్,బెల్లి పెద్దాపురం, చందు నాయక్, ఊళ్లేంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మూడు గేదెలు మృతి

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం!



**కడెం, జూన్ 29 (జనంసాక్షి) :** విద్యుత్ ఘాతంతో గేదెలు మృతి చెందిన ఘటన కడెం మండలంలోని సారంగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గ్రామస్తుల గేదెలు ఉదయం 10 గంటల సమయంలో మేతకు వెళ్లాయి సాయంత్రం అయినా మందలో నుండి ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామస్తులు గేదెలను వెతకడానికి బయలుదేరగా గ్రామ సమీపంలోని కొంత దూరంలో విద్యుత్ వైరు తగిలి విద్యుత్ ఘాతంతో మూడు గేదెలు మృతి చెంది ఉన్నాయని అన్నారు. ఈ మూడు గేదెలు గ్రామానికి చెందిన ముగ్గురివీ వేరువేరు గేదెలుగా గ్రామస్తులు గుర్తించారు. ఇందులో కోల శ్రీనివాస్ 1, చేపూరి నరసయ్య 1, కోల లచ్చన్న1 లా గేదెలుగా గుర్తించారు. ఈ సందర్భంగా బాధితుడు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా గ్రామంలో ఉన్నటువంటి కరెంటు పోల్స్ కి ఉన్న విద్యుత్ వైర్లు చాలా కిందికి ఉన్నాయని, గాలి వానలకి అవి తెగి కింద పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని అన్నారు. ప్రమాదం ముమ్మాటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయానికై రైతులు విద్యుత్ తీగలు కిందికి ఉన్నాయి హార్వెస్టర్ వచ్చింది తగిలితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది అని ఎల్సి కోసం ప్రయత్నించిన ఇవ్వని పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు ఎన్ని జరిగినా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావడంలేదని సూచించారు. అక్కడికి వచ్చిన విద్యుత్ అధికారులని నిలదీసి అడగగా వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడం గమనార్ధకం. అలాగే ఈ విద్యుత్ ఘాతంతో మరణించిన ఒక్కొక్క గేదెకి 50 నుండి 60 వేల రూపాయల వరకు రైతు నష్టపోయాడని, నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ప్రతి ఒక్క రైతుకి న్యాయం సమకూర్చాలని, అలాగే విద్యుత్ అధికారులపై పలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతోపాటు గ్రామస్తులు రైతులు పలువురు ఉన్నారు.



## కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు

**నిర్మల్ బ్యూరో, జూన్ 29(జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గణాంక శాస్త్ర ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ పి.సి. మహాలనోబీస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి జీవరత్నం మాట్లాడుతూ,దేశానికి బలమైన గణాంక మౌలిక వ్యవస్థను రూపొందించడంలో ప్రొఫెసర్ మహాలనోబీస్ చేసిన సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం ఆయన జయంతి జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.ఆయన చేసిన సేవల్ని స్మరించుకుంటూ 2023-24 సంవత్సరానికి సంబంధించిన జిల్లా గణాంక హ్యాండ్‌బుక్కు ఈ సందర్భంగా విడుదల చేశారు.వేడుకల్లో విశ్రాంత గణాంక శాఖ అధికారులు మోహన్ దాస్,హన్మండ్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు రమేష్,జిల్లా గణాంక శాఖ అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వం మూడు దఫాల రైతు భరోసా ఎగ్గొట్టి సంబరాలా ?
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పండి
- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు రఘునాథ్



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 29 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, అధికారం చేపట్టిన సంవత్సరంన్నర కాలంలో మూడుసార్లు వేయవలసిన రైతు భరోసా నిధులను ఎగ్గొట్టి రైతు భరోసా అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మంచిర్యాల జిల్లా బిజెపి నాయకులు రఘునాథ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్లపెట్ గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి నేతృత్వంలో నాయకులు,కార్యకర్తలు ప్రతి షాప్ కి వెళ్లి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని అలాగే యూరియా, డీఏపీపై సబ్సిడీ అందిస్తూ రైతులకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు .ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

## ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా రోడ్డుకు శంకుస్థాపన చేయడం విడ్డూరం

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మల్హర్, జూన్ 29(జనంసాక్షి) :** తాడిచర్ల మీదుగా కిషన్‌రావుపల్లి అటవీ మార్గం నుంచి నిర్మించే రహదారికి కిషన్ రావుపల్లి వద్ద రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా మంత్రి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేయడం విడ్డూరంగా ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి తీరులో మార్పు వస్తుందని అనేక విషయాలను దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఓట్లు వేసి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు మంత్రిగా అవకాశం కల్పించిన ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. 2023వ సంవత్సరం 09వ నెలలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేజ్1 క్లియరెన్స్‌కు ఆర్డర్ కాపీ తీసుకువస్తే 10వ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఈ క్రమంలో తాము ఫారెస్ట్‌కు చెల్లించాల్సిన రూ. 4.70కోట్లు చెల్లించలేకపోయామన్నారు. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ఆ డబ్బులు చెల్లింపుకు 17నెలలు ఆలస్యం చేశాడని అన్నారు. ఫారెస్ట్‌కు డబ్బులు చెల్లించినప్పటికి ఈరోజు వరకు ఫారెస్ట్ క్లియరెన్స్ రాలేదన్నారు. ఆనాడు రూ. 30కోట్లు మంజూరీ చేయించి పనులు పూర్తి చేశామని, కానీ కేవలం ఏడు కిలోమీటర్లు మాత్రమే ఫారెస్ట్ అనుమతి లేక ఆగిపోయిందన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతోనే గొప్పగా పనులు చేస్తున్నామని చెప్పుకోవడానికే ఈ శంఖుస్థాపన చేశారని, స్థానిక నాయకులకు చిత్తశుద్ధి ఉంటే నాగులమ్మ గుడి నుంచి తాడిచర్ల వరకు శిథిలమైన రోడ్డును వేయించేలా మంత్రిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అలాగే అందుగు తండా వద్ద ఆగిపోయిన రహదారి పనులను పూర్తి చేయించాలన్నారు. ఈనాడు తాడిచర్లను డేంజర్ జోన్ అంటూ మాట్లాడుతున్నాడని, మంత్రిగా డేంజర్ జోన్ క్లియర్ చేయించే సత్తా మంత్రికి లేదా అని ప్రశ్నించారు.మంత్రిగా ఓ ఐటీ కంపెనీనో, ఓ ఇండస్ట్రీనో తీసుకురావాలే కానీ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రం ఏర్పాటు చేస్తామనడం మంత్రి అవివేకానికి నిదర్శమనమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,నాయకులు కోట రవి గౌడ్, తాజోద్దీన్, వాలా యాదగిరి రావు, మాజీ కో ఆప్షన్ అయూబ్ ఖాన్, సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్, రాజేశ్వర్ రావు, సుంకరి సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, శ్రీశైలం,సురేష్, అన్నమనేనీ మధుసుధన్ రావు, నారా రమేష్, వెంకట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపనలా?

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**పాలకుర్తి, జూన్ 29 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంజూరైన పనులకు, కాంగ్రెస్ ప్రభుత్వం తామే మంజూరు చేస్తున్నట్లు శంకుస్థాపన చేస్తుండడం ఏమిటని, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు కృషితో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకలకు అప్గ్రేడ్ చేస్తూ నిధులు మంజూరి చేశారని అన్నారు. 9 అక్టోబర్ 2023న అప్పటి జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి మాజీ మంత్రి దయాకర్రావు 50 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారని అన్నారు. గతంలో మంజూరైన 50 పడకల ఆసుపత్రిని తామే కొత్తగా తెచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శంకుస్థాపన చేయడానికి పూనుకోవడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మంజూరైన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు, బొమ్మెర పాలకుర్తి, వల్మిడి, ప్రాంతాల పర్యాటక పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, సమావేశంలో మాచెర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ మాటూరి యాకయ్య, కత్తి సైదులు, కర్ణాకర్రెడ్డి, పాము శ్రీనివాస్, ఎఫ్ఎస్ సీఎస్ వైస్ చైర్మన్ కారుపోతు వేణు, పాపారావు, గాదెపాక శ్రీనివాస్, కొంరెల్లి, సురేష్ నాయక్, తదితరులు ఉన్నారు.

## నేడు పాలకుర్తిలో మంత్రి పొంగులేటి పర్యటన



**పాలకుర్తి, జూన్ 29(జనంసాక్షి) :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు హాజరవుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ పాలకుర్తిలో 50 పడకలకు ఆస్పత్రిని అప్గ్రేడ్ చేస్తూ రూ. 17. 50 కోట్లు మంజూరి అయ్యాయని తెలిపారు. ఈ అస్పత్రి పనులను ప్రారంభించేం దుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి హాజరవు తున్నారని ఆమె తెలిపారు.

## నిషేధిత గుట్కా అంబర్ ప్యాకెట్లు స్వాధీనం



**నర్సంపేట జూన్ 29 (జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో ఒక ఓమ్ని వాన్ అతివేగంతో ఉన్న వాహనం స్వాధీనం చేసుకున్నట్లు. టౌన్ సీఐ రఘుపతి రెడ్డి. ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుట్కా మరియు అంబర్ లు ప్యాకెట్లను, వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో మా సిబ్బంది . గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు అట్టి విలువ 2 లక్షలు ఉంటుందని తెలిపారు కమలాపురానికి చెందిన ముత్తినేనివీరన్న ను అదుపులో తీసుకొని వాహనం స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతలు అరెస్టు

**నూగూర్ వెంకటాపురం జూన్ 29(జనం సాక్షి ):** వెంకటాపురం మండల కేంద్రంలో శనివారం సాయంత్రం బిసి మర్రి గూడెం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు గంజాయి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు అప్రాంతం లో వెతుకుతుండగా నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారిని పట్టుకొని విచారణ చేశారు. వారి వివరాలు 1) సాధనపల్లి మౌళి తండ్రి చిట్టి బాబు, వయసు (26) వెంగలరావు పేట గ్రామం, వెంకటాపురం మండలం. 2)సంఖ్య ప్రశాంత్ కుమార్ తండ్రి ఆదినారాయణ, వయసు (25) రంగరాజ పురం గ్రామం, వెంకటాపురం మండలం. 3)గుండమళ్ళ రోహిత్ ఏ బాలు తండ్రి చంద్రశేఖర్, వయసు( 24) నెలారిపేట గ్రామం, వెంకటాపురం మండలం. 4)చిడం శివరాం ప్రసాద్ ఏ సిద్దు తండ్రి లాలీబాబు, వయసు( 21)గ్రామం బెస్త గూడెం, వెంకటాపురం మండలం. వీరితో పాటు ఉన్న ఐదవ వ్యక్తి కుర్సం నీల మణికంత, వయసు (24) గ్రామం, మండలం వెంకటాపురం, అనే వ్యక్తి పారి పోవడం జరిగిందని సి ఐ బండారి కుమార్ తెలిపారు. వీరి వద్ద 1,186 కేజీలు గంజాయి ఉందని, దాని విలువ 59,300/-అని అన్నారు. నిషేధిత గంజాయి చతీష్ ఘడ్ రాష్ట్రం లోని బీజాపూర్ జిల్లా లో కొనుగోలు చేసి ఇక్కడికి తరలించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్టు గా విచారణలో తెలిందని అన్నారు. నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. మండలంలో ప్రజలు అందరు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు అమ్మిన, కొన్న, కల్గి ఉన్న సేవించినా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

జనంసాక్షి www.janamsakshi.org
సోమవారం 30 జూన్ 2025

# మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య

- మీడియాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- మహా న్యూస్ కార్యాలయం పై దాడికి నిరసనగా మిర్యాలగూడలో జర్నలిస్టుల నిరసన ర్యాలీ



**మిర్యాలగూడ, జూన్ 29 (జనం సాక్షి) :** అన్యాయాన్ని ప్రశ్నిస్తూ సామాన్యులకు అండగా నిలబడే మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య అని మిర్యాలగూడ జర్నలిస్టు సంఘాలు నిరసన తెలిపాయి. పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తూ హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసిన టిఆర్ఎస్ నాయకులపై తగు చర్యలు తీసుకోవడంతో పాటు నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆదివారం మిర్యాలగూడలోని జర్నలిస్టులు నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం డిఎస్పి కార్యాలయంలో వినతిపత్రం అందించి మాట్లాడారు. ఇటీవల కాలంలో పత్రికలపై దాడులు చేస్తూ పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా సమస్యలను ఎత్తిచూపుతూ వాటి పరిష్కార మార్గాలను తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యే మార్గంగా వ్యవహరిస్తున్న విషయాన్ని మరిచి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసి ఆస్తి నష్టం కలగజేయడం దురదృష్టకరమన్నారు. తప్పు ఎవరిది అయినా మాట్లాడుకుంటూ అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి వాస్తవాలను వెలికి తీయాల్సిన తరుణంలో ఈ విధంగా దాడులకు పాల్పడడం సబబు కాదని హెచ్చరించారు. జర్నలిస్టుల పై దాడులు జరగకుండా ప్రభుత్వాలు కట్టినతరమైన చట్టాలు తీసుకురావాలని పత్రికా స్వేచ్ఛను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు హమీద్, వెంకన్న, అస్లాం ఆయుబ్ ,మహేష్, నాగ చారి,మంద సైదులు, రవికుమార్ ఉప్పతల్ల మహేష్, నాగేందర్, వేణు, నాగరాజు, జయరాజ్,సైదులు, ఉమామహేశ్వర్, సురేష్, రాజ్ కుమార్, ప్రసాద్, విష్ణు, శివారెడ్డి, నక్క శీను, శివకృష్ణ, తదితరులున్నారు.

# నిధులు ఉన్నా.. పనులు సున్నా



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 29 (జనంసాక్షి) :** రైతు దేశానికి వెన్నుముక అని కొందరంటే, జై జవాన్ అని మరికొందరంటారు. ఇంకా ముందుకుపోతే రైతే రాజు అంటారు కానీ రైతులను ఎవరూ పట్టించుకోరు. దానికి నిదర్శనమే ఈ తాడు అపుతోన్న తూము. ఇదేంటంటే తూమును మరమ్మతు చేయకపోవడంతో ఎక్కడ తమ తూము కూలిపోతే చెరువులోని నీళ్లు వెళ్లిపోయి చెరువు ఖాళీ అయిపోతుందోనన్న రైతుల భయం. అందుకే అది కూలిపోకుండా తాడుతో తూమును కట్టి కట్టడి చేశారు మన రైతన్నలు. పూర్తి వివరాలలోనికి వెళితే కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో కోనాపూర్ ఊర చెరువు పరిస్థితి ఇది. ఈ చెరువు సుమారు 93 ఎకరాల విస్తీర్ణంలో ఉండి, నిండు కుండలా రైతుల పంటలకు సరిపడా నీరు ఉన్నప్పటికీ తూము కూలిపోయే ప్రమాద పరిస్థితిలో ఉన్నదన్నదే రైతుల భయం. ఈ చెరువు కింద సుమారు 214 ఎకరాలు పంట పండుతుందని, కానీ పంటలు వేస్తే తూము తెగిపోయి ఉన్న నీళ్లు వెళ్ళిపోయి ఎక్కడ ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందోనని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ తూము మరమ్మతులకు రెండు నెలల క్రితమే సుమారు 90 వేల రూపాయలు మంజూరై ఉండి, ఆ పనులకు టెండర్ సైతం జరిగింది. అయినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ప్రారంభం కాకపోవడం గమనార్హం. రైతులకు ఇంతటి ఇబ్బంది పరిస్థితి ఉన్నా కాంట్రాక్టర్ కనీసం కనికరం చూపకపోవడంతో ఆయకట్టు రైతులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలోనని అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ ఊరచెరువు తూము పనులను చేపట్టి, తమ రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ విషయమై వివరణ కోరేందుకు బాన్సువాడ ఇరిగేషన్ ఏఈ గజానంద్ కు ఫోన్ చేయగా అయన ఫోన్ ఎత్తకపోవడం అయన పని తీరును తెలియజేయగా అనంతరం బాన్సువాడ ఇరిగేషన్ డీఈ జగదీష్ ను ఈ విషయమై వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, ఆ తూముకు నిధులు మంజూరయిన విషయం వాస్తవమేనని, వెంటనే ఆ పనులను ప్రారంభించి త్వరగా పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహాంగీర్

**రామన్నపేట, జూన్ 29 (జనంసాక్షి) :** రామన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన పేదలకు రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. కనీసం ఇండ్లు లేని పేదలను ఎంపిక చేయకుండా గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహారిస్తుందాన్నారు. ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ నాయకులే తమకు నచ్చినట్లుగా ఎంపిక చేశారు. గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేస్తామని చెప్పి గాలికివదిలేశారని అన్నారు. వెంటనే అనర్హులకు బదులుగా అర్హులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మాజీ సర్పంచ్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహ చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, బర్ల బాబురావు, సింగిల్ విండో డైరెక్టర్ పాశం రాంరెడ్డి, ఆవనగంటి స్వామి, కరకంటి మల్లయ్య, కన్నెబోయిన రాజాలింగం, తాటిపాముల సంతోష, మహేష్, తాటిపాముల మంగ, ఆవనగంటి హారీష్,ఎర్రోళ్ళ నర్సింహ, అంకేం నాగరాజు తదితరలు పాల్గొన్నారు.

## ఇన్చార్జి మంత్రికి ఇందల్వాయిలో స్వాగతం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 29 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైన సీతక్క ఆదివారం మొదటిసారి జిల్లాకు వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు ఇందల్వాయి వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం జిల్లాకు విచ్చేశారు. వీరికి ఇందల్వాయి టోల్గేట్ వద్ద రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. సీతక్కను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరికెల నర్సారెడ్డి, మునిపెల్లి సాయి రెడ్డి, ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు. అనంతరం అక్కడి నుండి జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లి కేంద్రం హెూంశాఖ మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కంఠేశ్వర్ బైపాస్ వద్ద డీఎస్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభించి, తదనంతరం పాలిటెక్నిక్ గ్రౌండ్లో జరిగిన రైతుసభలో పాల్గొనేందుకు ఇన్చార్జి మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వచ్చారు. అనంతరం బస్వా గార్డెన్లో రైతులు, కాంగ్రెస్ నాయకులతో పలు విషయాలపై చర్చించనున్నారు.

## జసింతకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు కూతురు జసింత తోట ప్రముఖ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఇటీవల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. ఆదివారం నాడు బంజారాహిల్స్ లో ఓ హెూటల్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ పార్టీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తోట జసింత ను డిప్యూటీ సీఎం భట్టి,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. మరిన్ని ఉన్నత చదువులతో సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు జసింతకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# లోయర్ మానేరు డ్యామ్‌లో మత్స్య కార్మికుడు గల్లంతు

- మైలారం గ్రామంలో విషాద ఛాయలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూన్ 29 (జనంసాక్షి) :** గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు గువ్వ రవి వయస్సు (43)సం, ఆదివారం రోజు మధ్యాహ్నం చేపల వేటకు వెళ్లాడు. మధ్యాహ్నం ఒక్కసారిగా ఈదురుగాలులు రావడంతో తెప్ప పై ఉన్న రవి నీటిలో గల్లంతయ్యాడు. సమీపంలో ఉన్న మత్స్య కార్మికులు ఈ ఘటనను గమనించి తక్షణమే తెప్పలపై సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. రవికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న గన్నేరువరం పోలీసులు గల్లంతయిన అతన్ని ఆచూకీ కోసం స్థానిక జాలర్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సింది.

## పీఎస్ చంద్రమోహన్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ నుండి అదనపు కలెక్టర్ గా పదోన్నతి పొందిన తన ప్రైవేట్ సెక్రెటరీ కె.చంద్రమోహన్ కు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన్ను మంత్రి అభినందించారు. రెవెన్యూ శాఖ లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న చంద్రమోహన్ గతంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీలు ఎస్కే జోషి, సోమేష్ కుమార్ వద్ద ఓఎస్డీ గా,కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు గా ఉన్నారు. ఆయనతో పాటు మరో 32 మందికి ఈ పదోన్నతి లభించింది. ప్రత్యేక చొరవతో కొన్నేళ్లుగా ఉన్న డిమాండ్ ను నెరవేరుస్తూ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల నుండి అడిషనల్ కలెక్టర్లు గా పదోన్నతి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వర్షాలు కురవాలని ఎల్లాకొండ గ్రామంలో వరద పాశం



**నవాబుపేట, జూన్ 29( జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లా కొండ గ్రామంలో అతివృష్టి అనావృష్టిలో కొట్టుమిట్టాడుతున్న రైతాంగానికి సకాలంలో వర్షాలు లేక పండించిన పంటలు ఎండు ముఖం పట్టాయని ఎల్లకొండ పార్వతి పరమేశ్వర దేవస్థానం ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వరుణ దేవుని కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు రాజకీయ పార్టీలకతీతంగా గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని పూజా కార్యక్రమంలో తమ వంతు సహకారంగా పాల్గొన్నారు. పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో వరద పాశం మూసి వాగులో గల శివలింగం దగ్గర భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు అనంతరం సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు వికారాబాద్ జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన అల్లాకొండ పార్వతీ పరమేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో ఇలాంటి మహెూత్తర కార్యక్రమం ఏర్పాటు చేయడం విశేషమని పలువురు పేర్కొంటున్నారు ఆలయ ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి ముందుకొచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే ఆలయ అభివృద్ధి చెందిందని వివిధ పార్టీల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పురోహితులు వివిధ పార్టీల నాయకులు వేలాదిగా తరలివచ్చారు ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది సమీపంలోని గుండంలో స్నానాలు ఆచరించి సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# మూడు నెలల బాలుడు మృతి

- ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 29 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల మూడు నెలల బాలుడు మృతి చెందాడని, ఆ హాస్పిటల్ ఎదుట బాలుని బంధువులు ఆదివారం ఆందోళన చేపట్టారు.తుంగతుర్తి మండలం గుడితండాకు చెందిన జలంధర్ మనిషా దంపతులు తమ కుమారున్ని జిల్లా కేంద్రంలోని ప్రైమ్ పిల్లల హాస్పిటల్ కు తీసుకుని వచ్చి వైద్యం చేయించగా మొదటి రెండు రోజులు మంచిగానే ఉందని చెప్పారని, ఆ తర్వాత రెండు రోజుల నుంచి ఆరోగ్యం క్షీణిస్తుందని చెప్పిన పట్టించుకోలేదన్నారు. వైద్యుని నిర్లక్ష్యం వల్లే తమ బాలుడు మృతి చెందాడని అన్నారు. అధికారులు హాస్పిటల్ ను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు, బంధువులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్ హాస్పిటల్‌ను సందర్శించారు.

# ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయకుండా జాప్యం

- బ్యాంకు చుట్టూ తిప్పించుకుంటున్న టీజీబీ మేనేజర్
- ఆవేదనతో విలేకరులకు వెల్లడించిన బాధితురాలు నాగమణి



**టేకులపల్లి, జూన్ 29 (జనంసాక్షి) :** భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న భార్యకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి ఇవ్వాల్సిన బ్యాంక్ మేనేజర్ గత నెల 15 రోజులుగా బ్యాంకు చుట్టూ రకరకాల పత్రాలు కావాలని, డ్వాక్రా అప్పులు చెల్లించాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండడంతో, అన్ని పత్రాలు బ్యాంకులో సమర్పించి, డ్వాక్రా అప్పు సైతం కట్టడానికి ఒప్పుకున్నప్పటికీ జాప్యం చేయడం పట్ల మనోవేదనతో ఆవేదన చెందుతూ ఆ మహిళ ఆదివారం విలేకరులకు వివరాలు వెల్లడించింది. కేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పెద్దగోని నాగమణి భర్త చనిపోయి బాధల్లో ఉన్న తనను బొమ్మనపల్లిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయకుండా తిప్పిస్తూ ఇబ్బంది పెడుతున్నారని బాధితురాలు పెద్దగోని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 11 నాడు తన భర్త రవి అనారోగ్యంతో మృతి చెందాడని తెలిపారు. తన భర్తకు రెండు లక్షల ఇన్సూరెన్స్ వచ్చిందని క్లెయిమ్ చేయడానికి డాకుమెంట్స్ తేవాలని బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ చెప్పారని అన్నారు. అలాగే డ్వాక్రా అప్పు ఉన్నదని అది చెల్లిస్తేనే ఇన్సూరెన్స్ డబ్బులు ఇస్తానని మేనేజర్ అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చాక ఇస్తానని చెబితే ఒప్పుకోకుండా ఇన్సూరెన్స్ డబ్బుల నుంచి డ్వాక్రా అప్పు కట్ చేసి మిగిలింది ఇస్తానని మేనేజర్ చెప్పడంతో తప్పని సరి పరిస్థితిలో ఒప్పుకుని మేనేజర్ చెప్పిన దాని ప్రకారం 03/05/2025 నాడు నాకు వచ్చే ఇన్సూరెన్స్ డబ్బుల నుంచి డ్వాక్రా అప్పు 50 వేలు జమ చేసుకోవాలని అంగీకారం తెలుపుతూ లేఖతో పాటు మేనేజర్ అడిగిన దాని ప్రకారం ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం కావాల్సిన అన్ని డాకుమెంట్స్ కలర్ జిరాక్స్ లు జత చేసి మేనేజర్ కి ఇస్తే అన్నీ చెక్ చేసి ఓకే అని చెప్పి తీసుకోకుండా మళ్ళీ నాకే ఇచ్చి నేను పిలిచినప్పుడు వచ్చి ఇవ్వు అని చెప్పడంతో వెళ్లిపోయానని పేర్కొంది. రెండు, మూడు రోజులైనా పిలుపు రాకపోవడం తో బ్యాంకు కి వెళ్లి అడిగితె రేపు రా పో అన్నదని వాపోయింది. ఇలా రేపు మాపు అంటూ 03/05/2025 నుంచి తిప్పుతున్నదని ఇదేమిటని అడిగితె అనవసరంగా గట్టిగా అరుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అవకాశం ఉన్నప్పటికీ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయకుండా మేనేజర్ కావాలని ఎందుకు జాప్యం చేస్తున్నదో అర్థం కావడం లేదని వాపోయింది. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలనీ కోరింది.

# మహిళలకు తెలంగాణ ఐకాన్ అవార్డు



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** తెలుగు భాష సాంస్కృతిక శాఖ సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో భాగంగా పలువురికి " తెలంగాణ ఐకాన్" బిరుదుతో పాటు సత్కరించారు. తెలంగాణ సాధనలో ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రముఖ పాత్ర నిర్వహించిన మహిళలను సత్కరించి "తెలంగాణ ఐకాన్ "గా గౌరవించారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో పాటలు, ప్రసంగాలు, పిల్లల నాట్యాలు, నృత్యాలు, కవి సమ్మేళనాలు మొదలైన వాటితో కోలాహలంగా ఉత్సాహపూరితంగా సాగింది. బీసీల రాజ్యాధికారం కోసం, మహాత్మా జ్యోతిరాపూలే, సావిత్రి బాయి పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సభ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోనేక జిల్లాలనుండి మహిళలు పిల్లాపాపలతో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్, సామాజిక తత్వవేత్త, యుగకర్త బిరుదాంకితులు బిఎస్ రాములు, వారికి అన్ని విధాల తోడుగా నిలిచిన జీవన సహచరి శ్యామల పాల్గొన్నారు. వారితోపాటు మాజీ రాజ్య సభ సభ్యులు వి హన్మంతరావు, కర్నాటి మనోహర్ మహేశ్వరం, మరెందరో బహుజన నాయకులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల తరువాత సభ ప్రారంభమైంది. ఉదయం 11 గంటలకు జ్యోతి ప్రజ్వలతో బి ఎస్ రాములుతోపాటు మహిళా ఉద్యమ కారులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పద్మశాలి ముద్దుబిడ్డ ఉద్యమ నాయకుడు కవి రచయిత మేధావి శతాధిక గ్రంథకర్త తెలంగాణ ఐకాన్ గా మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా బి ఎస్ రాములన్న గురించి మహేశ్వరం నుండి హాజరైన కర్నాటి మనోహర్ గా రెండుమాటలు.. "పద్మశాలి సామాజిక వర్గంలో జన్మించిన బిఎస్ రాములన్న ఇంటిలో ఏ మూలన చూసినా పుస్తకాలే. ఏ అలమారలో చూసిన పుస్తకాలే. ఏ రూములో చూసిన పుస్తకాలే. అన్నగారి వద్ద డబ్బులు గానీ నేట్ల కట్టలు కానీ ఉండవు. అన్నగారి ఇంటికి ఎవరు వెళ్లినా కొన్ని పుస్తకాలు చేతుల్లో పెట్టి పంపిస్తుంటారు.

76 ఏళ్ల వయసులో కూడా నవ యువకుడిగా ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ అందరికీ నేనున్నానని భరోసానిస్తున్న మా పద్మశాలి ముద్దుబిడ్డకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ నిన్ను అభిమానించే ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్, మహేశ్వరం అందరివాడు కర్నాటి.




# హైదరాబాద్‌లో అద్దెల మోత

## పట్టాలెక్కిన రియల్ ఎస్టేట్..

**జనంసాక్షి:** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పట్టాలెక్కింది. ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాలు, మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ తదితర అభివృద్ధి ప్రణాళికలతో నగర స్థిరాస్తి రంగం పుంజుకుంది. ఈ ఏడాది తొలి త్రైమాసికం (క్యూ1)లో నగరంలో 10,741 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. గతేడాది క్యూ1తో పోలిస్తే కేవలం 3 శాతం తగ్గుదల కనిపించింది. గృహ కొనుగోలుదారులు ప్రీమియం, హైఎండ్ లగ్జరీ గృహాలకే మొగ్గు చూపిస్తుండటంతో అందుబాటు, మధ్యస్థాయి గృహాల లాంచింగ్స్ స్వల్పంగా తగ్గాయని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక వెల్లడించింది. – సాక్షి, సిటీబ్యూరోలాంచింగ్స్‌లో పశ్చిమ హైదరాబాద్ ఆధిపత్యాన్ని చలాయిస్తోంది. మొత్తం లాంచింగ్స్‌లో ఈ జోన్ వాటా ఏకంగా 51 శాతంగా ఉంది. వెస్ట్ హైదరాబాద్‌లో నానక్‌రాంగూడ ప్రధాన హాట్‌స్పాట్‌గా నిలిచింది. లాంచింగ్స్‌లో ఉత్తర హైదరాబాద్ వాటా 18 శాతంగా ఉండగా.. ఈ జోన్‌లో బాచుపల్లి హాట్‌స్పాట్‌గా ఉంది. ఇక, దక్షిణ హైదరాబాద్ వాటా 17 శాతంగా ఉండగా.. రాజేంద్రనగర్ హాట్‌స్పాట్‌గా ఉంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి పశ్చిమ హైదరాబాద్ చోదకశక్తిగా ఉన్నప్పటికీ.. రెండేళ్లుగా క్రమంగా తగ్గుతోంది. ఇదే సమయంలో భూమి లభ్యత,



హైదరాబాద్‌లో కార్యాలయ స్థలాల అద్దెలు గతేడాది క్యూ1తో పోలిస్తే 13 శాతం మేర పెరిగాయి. అత్యధికంగా మాదాపూర్‌లో అద్దెలు పెరిగాయి. ఈ ప్రాంతంతో పోలిస్తే గచ్చిబౌలిలో కిరాయిలు 20-25 శాతం తక్కువగా ఉన్నాయి. మెట్రో ఫేజ్-2, హెచ్-సిటీ రోడ్ల విస్తరణ వంటి మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళికలతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. దీంతో దీర్ఘకాలంలో అద్దెలు మరింత వృద్ధి చెందుతాయి.

అందుబాటు ధరల కారణంగా ఉత్తర, తూర్పు, దక్షిణ హైదరాబాద్ ప్రాంతాలు క్రమంగా వృద్ధి చెందుతున్నాయి. శివారు ప్రాంతాలలో గృహ నిర్మాణాలు పెరుగుతుండటమే దీనికి ప్రధాన కారణం. 2025 క్యూ1లో దేశంలోని 8 ప్రధాన నగరాలలో లాంచింగ్స్‌లో అత్యధికంగా 83 శాతం హైఎండ్ లగ్జరీ యూనిట్లు హైదరాబాద్‌లోనే లాంచింగ్ అయ్యాయి. నగరంలో 2024 క్యూ1లోని లాంచింగ్స్‌లో ప్రీమియం ఇళ్ల వాటా 34 శాతంగా ఉండగా.. 2025 క్యూ1 నాటికి ఏకంగా 70 శాతానికి పెరిగింది. నానక్‌రాంగూడ, గండిపేట, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాలలో ప్రీమియం ఇళ్లకు అత్యధిక డిమాండ్ ఉంది. లాంచింగ్స్‌లో మధ్యస్థాయి విభాగం గృహాల వాటా 17 శాతంగా ఉంది. అత్యధికంగా బాచుపల్లిలో ఈ తరహా ఇళ్లకు గిరాకీ ఉంది. తూర్పు హైదరాబాద్‌లో ఎక్కువగా ఓపెన్ ప్లాట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. నగరంలో గృహాల అద్దెలు గతేడాది క్యూ1తో పోలిస్తే 7 శాతం పెరిగాయి. బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, మాదాపూర్, గచ్చి‘బౌలి, నార్సింగి, కోకాపేట ప్రాంతాల్లోని అద్దె ఇళ్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఐటీ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్, ఇతర ఉన్నతస్థాయి వర్గాలు ఆయా ప్రాంతాలలో నివసించేందుకు ఆసక్తి చూపిస్తుండటమే అద్దెల పెరుగుదలకు ప్రధాన కారణం. నగరంలో 2025 క్యూ1లో 18.2 లక్షల చ.అ. నికర ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరిగాయి. గతేడాది క్యూ1తో పోలిస్తే ఇది 11 శాతం ఎక్కువ. లక్ష చ.అ. కంటే ఎక్కువ విస్తీర్ణమైన ఆఫీసు లీజులు అత్యధికంగా జరిగాయి. హెల్త్‌కేర్, ఫార్మా, బ్యాంకింగ్ రంగాలలో కంపెనీల విస్తరణల కారణంగా లావాదేవీలలో వృద్ధి నమోదైంది. 2025 క్యూ1లోని ఆఫీసు స్పేస్ లీజులలో అత్యధికంగా 32 శాతం హెల్త్‌కేర్ అండ్ ఫార్మా రంగాలది కాగా.. ఆ తర్వాత ఐటీ–బీపీఎం విభాగం 21 శాతం, బ్యాంకింగ్ అండ ఫైనాన్షియల్స్ విభాగం వాటా 11 శాతంగా ఉంది. మాదాపూర్ (81 శాతం), గచ్చి‘బౌలి (16 శాతం) ప్రాంతాల్లోని ఆఫీసు స్పేస్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది. ఇక నగరంలో 2025 క్యూ1లో కొత్తగా మార్కెట్‌లోకి 13.2 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ సప్లయి అయింది. అయితే గతేడాది క్యూ1తో పోలిస్తే మాత్రం ఇది 55 శాతం తగ్గుదల. ఆఫీసు స్పేస్ ప్రాజెక్టుల అనుమతుల జారీలో జాప్యమే ఈ తగ్గుదలకు ప్రధాన కారణం.

### రియల్‌ఎస్టేట్‌లోకి ‘కొత్త’ కస్టమర్లు..

హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్‌లోకి థర్డ్ జనరేషన్ కస్టమర్లు ఎంట్రీ ఇస్తున్నారు. ప్రవాసులు, హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ (హెచ్‌ఎన్‌ఐ)లు తిరిగి స్థానిక ప్రాంతాలలో స్థిరపడేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మార్కెట్‌లోకి వస్తున్న కొత్తతరం కస్టమర్లకు విదేశాల్లో తరహా ఆధునిక వసతులు, విస్తీర్ణమైన అపార్ట్‌మెంట్లను కోరుకుంటున్నారు. వీరి అభిరుచికి తగినట్టుగానే చాలామంది గ్రేడ్–ఏ డెవలపర్లు అల్ట్రా లగ్జరీ అపార్ట్‌మెంట్లు, హైరైజ్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాల్లోని నివాసితుల రెండు, మూడోతరం వారసులు కూడా సిటీకి వస్తున్నారు. వీరికి ఆయా ప్రాంతాల్లో లగ్జరీ ఇండిపెండెంట్ హౌస్‌లు దొరకడం కష్టం. దీంతో హైరైజ్, అల్ట్రా లగ్జరీ అపార్ట్‌మెంట్ల వైపు మొగ్గు చూపక తప్పని పరిస్థితి. అలాగే విదేశాల్లో స్థిరపడిపోయిన ప్రవాసులు, హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ (హెచ్‌ఎన్‌ఐ)లు తిరిగి స్థానిక ప్రాంతాలకు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కొందరు ఎన్నారైలు ఇప్పటికే స్థానికంగా ఉన్న స్థిరాస్తులను విక్రయించి, లగ్జరీ ప్రాపర్టీలకు అప్‌గ్రేడ్ అవుతున్నారు. అలాగే ఇన్నాళ్లు భార్య, భర్తలిద్దరి సంపాదనతో ఇళ్లు కొనుగోలు చేసిన కస్టమర్లు.. ఇప్పుడు వారి పిల్లలు సంపాదన కూడా తోడైంది. 3–4 ఏళ్లుగా ఈ మూడోతరం సంపాదనతో నగరంలో ప్రాపర్టీలు కొనుగోలు చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కొత్తగా స్థలాలు కొనే వారి కంటే ఉన్న భూమిని విక్రయించి, వచ్చిన సొమ్ముతో నగరంలో ప్రాపర్టీ కొనేందుకే ఆసక్తి చూపిస్తారని, దీంతో ప్రాపర్టీలకు మరింత డిమాండ్ ఉంటోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఆడిట్లలో కోత..

### సీఏలకు కొత్త రూల్.. ఇక ఏడాదికి పరిమితంగానే



**జనంసాక్షి:** వ్యక్తిగతంగా గానీ లేదా ఏదైనా సంస్థలో భాగస్వామిగా గానీ చార్టర్డ్ అకౌంటెంట్లు సంవత్సరానికి ట్యాక్స్ ఆడిట్లు 60 మాత్రమే చేసేలా చార్టర్డ్ అకౌంటెంట్స్ ఇనిస్టిట్యూట్ ఐసీఏఐ నిర్ణయం తీసుకుంది. ఈ పరిమితి 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుంది. ఇప్పుడు కూడా ఈ నిబంధన ఉన్నప్పటికీ, పార్ట్‌నర్స్ కోసం కూడా ఆడిట్ నిర్వహించేందుకు వెసులుబాటు ఉంది. తాజాగా ప్రతిపాదించిన పరిమితిలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఐసీఏఐ ప్రెసిడెంట్ చరణ్‌జోత్ సింగ్ నందా తెలిపారు. అవకతవకలు జరగకుండా చూసేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం యూనిక్ డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నంబర్ సిస్టంను ప్రవేశపెట్టినట్లు వివరించారు. యూడీఐఎన్ అనేది ప్రాక్టీస్ చార్టర్డ్ అకౌంటెంట్ చేత సర్టిఫై చేసిన లేదా ధృవీకరించిన ప్రతి డాక్యుమెంట్ కోసం జనరేట్ చేసే ఒక ప్రత్యేక సంఖ్య. దేశీయ చార్టర్డ్ అకౌంటెంట్ సంస్థలకు విదేశీ నెట్‌వర్కింగ్ మార్గదర్శకాల ముసాయిదాపై అభిప్రాయాలను సమర్పించడానికి గడువును జూలై 16 వరకు పొడిగించింది.

### నిర్మాణం.. మరింత భారం

**జనంసాక్షి:** అధిక రుణాలు, నిధుల లేమితో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న దేశీయ డెవలపర్లకు నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల మరొక గుదిబండలా మారింది. నిర్మాణ వ్యయంలో అధిక వాటా ఉండే సిమెంట్, స్టీల్ ధరలు ఏడాది కాలంలో 20 శాతం మేర పెరిగాయి. దీంతో నిర్మాణ వ్యయం 10–12 శాతం పెరిగిందని కొల్లియర్స్ రీసెర్చ్ తెలిపింది. టోకు ధరల ద్రవ్యోల్బణం, మెటీరియల్ ధరలు రెండంకెల పెరుగుదలను నమోదు చేస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ నాటికి నిర్మాణ వ్యయం అదనంగా 8–9 శాతం మేర పెరగొచ్చని అంచనా వేసింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో రవాణా పరిమితులు, ఇంధన వనరుల ధరలు పెరుగుదల కారణంగా ఇన్‌పుట్ కాస్ట్ పెరిగాయి. 2024 మార్చితో పోలిస్తే ఈ ఏడాది మార్చిలో స్టీల్ ధరలు 30 శాతం, సిమెంట్ 22 శాతం, కాపర్ 40 శాతం, అల్యూమీనియం 44 శాతం, ఇంధన వనరుల ధరలు 70 శాతం మేర పెరిగాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.60 | ₹ 5.62 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 73,070 (22 క్యారెట్లు) | ₹ 89,300 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్

₹ 1,17,800

## పానసోనిక్ ఫ్రిజ్‌లు, వాషింగ్‌మెషీన్లు ఇక ఉండవ్..



జపాన్‌కు చెందిన ప్రముఖ అప్లయెన్సెస్ అండ్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ పానాసోనిక్ నుంచి ఫ్రిజ్‌లు, వాషింగ్‌మెషీన్లు ఇక రావు. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా భారతదేశంలోని రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్ విభాగాల నుండి పానాసోనిక్ నిష్క్రమించింది. ఈ సెగ్మెంట్లు రెండూ భారత్‌లో పానాసోనిక్‌కు నష్టాల్లో ఉన్న వ్యాపారాలు. ఇక్కడ మార్కెట్లో స్థానం సంపాదించడానికి కష్టపడు తున్నాయి. మార్కెట్ రీసెర్చ్ సంస్థ జీఎఫ్‌కే గణాంకాల ప్రకారం.. రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్ విభాగాలలో పానాసోనిక్ చాలా తక్కువ మార్కెట్ వాటాను కలిగి ఉంది. వాషింగ్ మెషీన్లలో దీని వాటా 1.8 శాతం, రిఫ్రిజిరేటర్లలో 0.8 శాతంగా ఉంది. ఈ రెండు సెగ్మెంట్లలో పానాసోనిక్ గత ఆరేళ్లుగా అమ్మకాల్లో నష్టాలను చవిచూస్తోంది. రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్ విభాగాల నుండి నిష్క్రమిస్తున్నప్పటికీ డీలర్ల వద్ద ఇప్పటికే ఉన్న ఆయా ఉపకరణాల అమ్మకాలకు సహకరిస్తామని, విడిభాగాలు, వారంటీ కవరేజీతో సహా పూర్తి కస్టమర్ సేవను అందిస్తూనే ఉంటామని పానాసోనిక్ తెలిపింది. స్తబ్దత నుంచి బయటపడేందుకు, భవిష్యత్తులో బలమైన, పునరుద్ధరించిన వృద్ధి కోసం పానాసోనిక్ గ్రూప్‌ను నిలబెట్టడానికి ప్రపంచవ్యాప్తంగా నష్టాల్లో ఉన్న వ్యాపారాల నుంచి నిష్క్రమించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది

## మస్క్ ట్రంప్‌ల వ్యవహారం.. మళ్లీ మొదటికి..



### మరోసారి బిగ్ బ్యూటిఫుల్ బిల్లుపై మస్క్ విమర్శలు

వాషింగ్టన్: అపరకుబేరుడు ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ల మధ్య వివాదం మళ్లీ మొదటికొచ్చింది. ఈ ఏడాది ట్రంప్ ప్రవేశపెట్టిన ‘వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్’పై ఎలాన్ మస్క్ తాజాగా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఈ బిల్లును అమలు చేసేలా దిశగా దాదాపు చర్చకు సిద్ధమవుతోంది. ఇందుకోసం 1,000 పేజీల ప్రతిపాదనను సిద్ధం చేసింది. ఈ తరుణంలో.. ఆ బిల్లు అవివేకం, విధ్వంసకరం’ అని మస్క్ అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మస్క్ ట్వీట్ చేశారు. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ను చట్టం చేసే ప్రయత్నంలో ‘బిల్లు డ్రాఫ్ట్’ను అమెరికా ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ క్రమంలో బిల్లు డ్రాఫ్ట్‌ను మస్క్ తప్పుబట్టారు. తాజా సెనేట్ డ్రాఫ్ట్ బిల్లు మిలియన్ల మంది ఉద్యోగాలకు ఎసరు పెడుతోంది. దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. అధికార రిపబ్లికన్ పార్టీ లీడర్లకు ఇదే నా హెచ్చరిక. బిల్లు చట్టంగా మారిస్తే విధ్వంసం సృష్టించినట్లే. అంతేకాదు, చట్టం అమలైతే ఇప్పటికే స్థాపించిన పరిశ్రమలు, ప్రారంభించబోయే పరిశ్రమలకు రానున్న రోజుల్లో అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందనే పేర్కొన్నారు. ఇంతకుముందు కూడా హౌస్‌లో ప్రవేశపెట్టిన బిల్లును మస్క్ వ్యతిరేకించారు. ఆబిల్లుకు ఆమోదం లభించడంతో టెస్లా విలువ భారీగా పతనమైంది. నాటి నుంచి గత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్‌ల మధ్య వైరం మొదలైంది. దుబారా ఖర్చుల్ని తగ్గించేందుకు అమెరికా ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (%ఎశీస్రవ%) సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నారు. వరుసగా ట్రంప్ తీరును బహిరంగంగా ఎండగడుతూ వచ్చారు. ఒకానొక దశలో నేను ప్రచారం చేయకపోతే రిపబ్లికన్ అధికారంలోకి వచ్చేదే కాదు. ఆ పార్టీ నేతలు 50కే పరిమితమయ్యేదని వ్యాఖ్యానించారు. ఎప్‌స్టీన్ ఫైళ్లలో ట్రంప్ ఉన్నారంటూ బాంబు పేల్చారు. అందుకే ఎప్‌స్టీన్ ఫైళ్లను బహిర్గతం చేయటం లేదంటూ ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ట్రంప్ సైతం మస్క్‌ను అదే స్థాయిలో ప్రతి విమర్శలు చేశారు. మస్క్ తీరు ఇలాగే కొనసాగితే మస్క్ వ్యాపారాలకు ఉపయోగపడే ప్రభుత్వ కాంట్రాక్టులకు, రాయితీలకు కోత వేస్తానని హెచ్చరించారు. ఈ క్రమంలో ఉన్నట్లుండి ఏమైందో ఏమో.. తాను చేసిన వ్యాఖ్యలకు ట్రంప్ మస్క్ క్షమాపణలు చెప్పారు. అనూహ్యంగా మళ్లీ బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ను వ్యతిరేకిస్తూ కామెంట్లు పెట్టారు. మరి ఈ కామెంట్లకు ట్రంప్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. ట్రంప్ సైతం మస్క్‌ను అదే స్థాయిలో ప్రతి విమర్శలు చేశారు. మస్క్ తీరు ఇలాగే కొనసాగితే మస్క్ వ్యాపారాలకు ఉపయోగపడే ప్రభుత్వ కాంట్రాక్టులకు, రాయితీలకు కోత వేస్తానని హెచ్చరించారు. ఈ క్రమంలో ఉన్నట్లుండి ఏమైందో ఏమో.. తాను చేసిన వ్యాఖ్యలకు ట్రంప్ మస్క్ క్షమాపణలు చెప్పారు. అనూహ్యంగా మళ్లీ బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ను వ్యతిరేకిస్తూ కామెంట్లు పెట్టారు. మరి ఈ కామెంట్లకు ట్రంప్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## ఉక్రెయిన్‌పై రష్యా సేనల ఉగ్రరూపం

ఎఫ్–16 యుద్ధ విమానం కూలిపోయి.. అందులోని పైలట్ ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి మిలిటరీ తెలిపింది. ఇప్పటి వరకూ ఈ యుద్ధంలో మూడు ఎఫ్–16లను రష్యా కూల్చివేసింది. ఇక ఉక్రెయిన్ తీరప్రాంత నగరమైన ఒడెసాలోని ఓ అపార్ట్‌మెంటుపై రష్యా శుక్రవారం రాత్రి చేసిన డ్రోన్ దాడిలో భార్యాభర్తలు మరణించారు. ఈ దాడిలో 17 మంది తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. అపార్ట్‌మెంట్‌లోని మూడు అంతస్తులు దెబ్బతిన్నాయి. మరోవైపు పశ్చిమ రష్యా, క్రిమియాపై ఉక్రెయిన్ ప్రయోగించిన 40 డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలో వేర్పాటువాదాన్ని పశ్చిమ దేశాలు ప్రోత్సహిస్తున్నాయని, ఉక్రెయిన్‌తో చేస్తున్న యుద్ధంలో జోక్యం చేసుకుంటున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. బెలారస్ రాజధాని మిన్స్క్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. “రష్యాకు వ్యతిరేకంగా ఇస్లామిక్ స్టేట్ పనిచేస్తున్నంత కాలం ఎవరూ దానిపై దృష్టి సారించరు. మాస్కోలో పేలుళ్లు నేటికీ జరుగుతున్నాయి. మా దేశంలో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించి, మాపై పోరాటానికి ఉగ్రవాదాన్ని సాధనంగా ఎంచుకున్న పశ్చిమదేశాల విషయంలో కూడా ఇదే జరిగింది. నాటో విస్తరణ, ఉక్రెయిన్‌తో వివాదాన్ని పరిష్కరించడం లాంటి వాగ్దానాలు ఇచ్చి వాటిని నిలబెట్టుకోకుండా పశ్చిమ దేశాలు రష్యాను పదేపదే మోసం చేస్తున్నాయి” అని పుతిన్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## నికర ఇంధన ఎగుమతిదారుగా నిలవనున్న భారత్



- ఆరేళ్లలో సాధిస్తామన్న కేంద్ర మంత్రి గడ్కరీ
- 9 శాతానికి తగ్గనున్న లాజిస్టిక్స్ వ్యయాలు

**జనంసాక్షి:** భారత్ ప్రస్తుతం నికర ఇంధన దిగుమతిదారుగా ఉండగా, వచ్చే ఆరేళ్లలో నికర ఎగుమతిదారుగా అవతరిస్తుందని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైడ్రోజన్‌ను భవిష్యత్ ఇంధనంగా పేర్కొన్నారు. ఇథనాల్, బయోడీజిల్ తదితర బయో ఇంధనాలు, హైడ్రోజన్‌తోపాటు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. పర్యావరణ అనుకూల ఇంధనాలకు మారడం వల్ల కాలుష్యం తగ్గుతుందని, లాజిస్టిక్స్ వ్యయాలు కూడా దిగొస్తాయని మంత్రి చెప్పారు. అదే సమయంలో కొత్త రహదారుల నిర్మాణం వల్ల ఇంధన వ్యయాలు, లాజిస్టిక్స్ (రవాణా) వ్యయాలు ఈ ఏడాది చివరికి 9 శాతానికి దిగిరానున్నట్టు తెలిపారు. దేశంలో లాజిస్టిక్స్ వ్యయాలు ఆరు శాతం మేర తగ్గాయన్న ఒక సర్వే ఫలితాలను ప్రస్తావించారు. “నేడు చైనాలో లాజిస్టిక్స్ వ్యయాలు జీడీపీలో 8 శాతంగా ఉన్నాయి. అమెరికాలో, ఐరోపా దేశాల్లో 12 శాతం మేర ఉన్నాయి. అదే భారత్‌లో 16 శాతంగా ఉన్నాయి”అని మంత్రి గడ్కరీ వెల్లడించారు. ఆర్థికంగా లాభసాటి అయిన బయో ఇంధనాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని గుర్తు చేస్తూ.. ఎగుమతులను పెంచుకోవడం కోసం రవాణా వ్యయాలను తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## బంగారం భారీ రేట్లు.. డిమాండ్‌లో మార్పులు



**జనంసాక్షి:** బంగారం రేట్లు భారీ స్థాయిలో పెరిగిన నేపథ్యంలో వివిధ సెగ్మెంట్లలో డిమాండ్‌లో మార్పులు కనిపించవచ్చని బ్రాండెడ్ ఆభరణాల తయారీ దిగ్గజం టైటాన్ తమ 2024–25 వార్షిక నివేదికలో పేర్కొంది. భౌగోళిక–రాజకీయ అంశాలు, స్థూల ఆర్థిక అనిశ్చితుల వల్ల పసిడి రేట్లు అధిక స్థాయిలోనే కొనసాగవచ్చని వివరించింది. రిటైల్ విస్తరణ, కొత్త కలెక్షన్లు, మార్కెటింగ్‌పై మరింతగా పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రాధాన్యతనివ్వడాన్ని కొనసాగిస్తామని టైటాన్ పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో పసిడి రేట్లు భారీ స్థాయిలో ఉన్నప్పటికీ జ్యువెలరీ డివిజన్ ఆరోగ్యకరంగా 20 శాతం, సేమ్–స్టోర్ అమ్మకాల వృద్ధి 14 శాతం మేర నమోదైందని వివరించింది. తనిష్క్ సబ్–బ్రాండ్ అయిన మియా రూ. 1,000 కోట్ల మార్కును దాటగా, క్యారట్‌లేన్ విభాగం ఆదాయం 30 శాతం పెరిగిందని పేర్కొంది.

## కుక్కల రక్తంతో క్షుద్ర పూజలు

### అపార్టుమెంటులో బెంగాలీ మహిళ అకృత్యం

బనశంకరి(కర్ణాటక): క్షుద్ర పూజల కోసం ఓ మహిళ పెంపుడు శునకాలను హత్యచేసిన ఘటన వెలుగుచూసింది. పశ్చిమ బెంగాల్ కు చెందిన మహిళ బెంగళూరు మహదేవపుర చిన్నప్పలేఔట్‌లోని అపార్ట్‌మెంట్‌లో ఉంటోంది. త్రిపర్ణ పైక్ అనే మహిళ 4 లేబ్రడార్ పెంపుడు కుక్కలను నాలుగురోజులు క్రితం గొంతుకోసి హతమార్చింది. ఆమె ఫ్లాటులో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు సమాచారం అందించారు. మహదేవపుర పోలీసులు, బీబీఎంపీ సిబ్బంది చేరుకుని చూడగా కుక్కల కళేబరాలు కనిపించాయి. మొదట వారు ఇంట్లోకి రావడానికి ఆ మహిళ అంగీకరించలేదు. ఆత్మహత్య చేసుకుంటానని నానా యాగీ చేసింది. చివరకు లోపలకు వెళ్లి చూడగా దారుణమైన దృశ్యాలు కనిపించాయి. చచ్చిపోయిన కుక్కలు, రకరకాల పూజల దృశ్యాలు చూసి హడలిపోయారు. కళేబరాలను శవ పరీక్షల కోసం పశువుల ఆసుపత్రికి తరలించారు.

## ఆస్తి కోసం .. కట్టుకున్న రెండు గంటలకే.. అంతమొందించి..

### జబల్పూర్ భర్తను హత్య చేసిన నవవధువు




జబల్పూర్: దేశంలో ఇటీవలి కాలంలో భర్తలపై హత్యలకు తెగబడుతున్న మహిళల ఉదంతాలు కలకలం రేపుతున్నాయి. ఇటువంటి ఘటనలను విన్నవారు విస్తుపోతున్నారు. తాజాగా మధ్యప్రదేశ్‌లో ఇటువంటి ఉదంతమే చోటుచేసుకుంది. జబల్పూర్‌కు చెందిన ఇంద్ర కుమార్ తివారీ(45)ని పెళ్లి పేరుతో వంచించి, అతనిని అంతమొందించిన సాహిబా బానో అనే మహిళను ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 6న ఉత్తరప్రదేశ్‌లోని కుషినగర్‌లోని హటా ప్రాంతంలోని ఒక కాలువలో ఒక పురుషుని మృతదేహం బయటపడిన దరిమిలా ఈ దారుణం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆ వ్యక్తిని కత్తితో పొడిచి హత్య చేశారు. తొలుత ఈ మృతదేహం ఎవరిదైనదీ తెలియలేదు. దర్యాప్తులో కొన్ని వారాల తర్వాత జబల్పూర్‌లో అదృశ్య వ్యక్తితో ఈ మృతదేహాన్ని పోల్చి చూడగా, అది ఇంద్ర కుమార్ తివారీ మృతదేహమని తేలింది. ఈ హత్య వెనుక సూత్రధారి సాహిబా బానో అని, ఆమె ఖుషీ తివారీగా పేరు మార్చుకుని ఇంద్రకుమార్‌ను ఆకట్టుకున్నదని పోలీసులు తెలిపారు. పెళ్లికాని ఇంద్రకుమార్ ఇటీవల తనకు గల భూమి వివరాలను చెబుతూ ఒక రీల్ చేసి, సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనిని చూసిన సాహిబా బానో ఆ భూమిని దక్కించుకోవాలనే ఆశతో, అతనిని ఆకట్టుకునేందుకు ప్రయత్నించింది. సోషల్ మీడియాలో అతనిని సంప్రదించి, తన పేరు ఖుషీ తివారీ అని పరిచయం చేసుకుని, గోరఖ్‌పూర్‌కు రావాలని ఆహ్వానించింది. తర్వాత తన ఇద్దరు సహచరుల సహాయంతో ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకుంది. కొన్ని గంటల తర్వాత తివారీని హత్య చేసి, అతని మృతదేహాన్ని తన సహచారుల సాయంతో కాలువలో పడేసింది. ఈ కేసులో పోలీసులు సాహిబాతో ఆమెకు సహకరించిన ఇద్దరినీ అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బఫెట్ గొప్ప మనసు

### 94 ఏళ్ల వయసులో రూ.50వేల కోట్ల విరాళం..

**జనంసాక్షి:** విజయవంతమైన గొప్ప ఇన్వెస్టర్, సంపాదనలో తిరుగులేని శక్తి అని బెర్క్‌షైర్ హాత్వే సీఈఓ వారెన్ బఫెట్ గురించి గొప్పగా చెబుతారు. అయితే దాతృత్వంలోనూ తనకు సాటి లేరని చాటుతున్నారు బఫెట్. తాజాగా 6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.50 వేల కోట్లు) విలువైన కంపెనీ షేర్లను ఐదు ప్రధాన స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా ఇచ్చారాయన. ఇప్పుడు 94 ఏళ్ల బఫెట్ మొత్తం 9.43 మిలియన్ల బెర్క్‌షైర్ షేర్లను బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇచ్చారు. తన దివంగత భార్య పేరు మీద ఉన్న సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్ కు 9,43,384 షేర్లను ఇచ్చారు. అంతేకాకుండా తన ముగ్గురు పిల్లల నేతృత్వంలోని స్వచ్ఛంద సంస్థలు హొవార్డ్ జి బఫెట్ ఫౌండేషన్, షెర్వుడ్ ఫౌండేషన్, నోవో ఫౌండేషన్‌లకు 6,60,366 షేర్లను విరాళంగా ఇచ్చారు. బఫెట్ ఇదివరకే ఇలాంటి భారీ విరాళాలను అందించారు. గత జూన్‌లో 5.3 బిలియన్ డాలర్లు, అంతకు ముందు నవంబర్‌లో 1.14 బిలియన్ డాలర్లు విరాళమిచ్చారు. ఈ తాజా విరాళం తర్వాత కూడా బఫెట్ ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. విరాళానికి ముందు ఆయన నికర సంపద (అంచనా) 152 బిలియన్ డాలర్. ఫోర్బ్స్ ప్రకారం బఫెట్ ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉన్నాడు. ఈ విరాళం తర్వాత ఆరో స్థానానికి తగ్గే అవకాశం ఉంది. విరాళాలు ఇస్తున్నప్పటికీ, ఆయన ఇప్పటికీ బెర్క్‌షైర్ హాత్వేలో 13.8% వాటాను కలిగి ఉన్నారు. తన వాటాలను విక్రయించే యోచన లేదని బఫెట్ ఇదివరకే పేర్కొన్నారు. వారెన్ బఫెట్ 1965 నుండి బెర్క్‌షైర్ హాత్వేకు నాయకత్వం వహిస్తున్నారు. దానిని ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన సంస్థలలో ఒకటిగా మార్చారు. తెలివైన పెట్టుబడి సలహాలకు ప్రసిద్ధి చెందిన బఫెట్ కొటేషన్లలో “అద్భుతమైన ధరతో మామూలు కంపెనీని కొనడం కంటే అద్భుతమైన కంపెనీని మామూలు ధరకు కొనడం గొప్ప” అనే ప్రసిద్ధమైంది. తన సంపద ఎలా వినియోగించాలన్నది కూడా బఫెట్ ముందే ప్లాన్ చేసుకున్నారు. తాను మరణించిన తర్వాత మిగిలిన సంపదలో 99.5 శాతాన్ని కుటుంబం నిర్వహించే ట్రస్ట్ ద్వారా స్వచ్ఛంద సంస్థలకు అందేలా గత ఏడాది తన వీలునామాను అప్డేట్ చేశారు.



## కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 29 (జనంసాక్షి):** కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాధా భాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధకృష్ణరెడ్డి, పశువైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

- మంత్రులను కలిసి విన్నవించిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, జూన్ 29 (జనంసాక్షి):** ఆర్మూర్ నియోజకవర్గ సమస్యలను, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి జిల్లా ఇంచార్జి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావుకు విన్నవించారు. నిజామాబాద్ పట్టణంలోని ఆర్అండ్ బిఅతిథి గృహంలో మర్యాద పూర్వకంగా వారిరువురిని సత్కరించారు. వినయ్‌రెడ్డి వెంటఆర్మూర్ కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఏటీసీలో 'పరిశ్రమ 4.0' అధునాతన కోర్సులు

- చేసిన వారికి 90 శాతం ఉపాధి
- తక్షణ ఉపాధి లభించేలా అధునాతన కోర్సులు అప్గ్రేడ్
- ప్రస్తుత విద్యా సంవత్సరానికి 12 వేల సీట్లకు 18 వేల దరఖాస్తులు

**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** తెలంగాణలోని ప్రభుత్వ ఐటీఐలను ఆధునికీకరణ చేస్తున్నారు. ఈ కారణం వల్ల వాటిలో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. చదువుతోపాటు తక్షణ ఉపాధి లభించేలా అధునాతన కోర్సులు(ట్రేడ్లు) డిజైన్ చేసి, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో కలిపి నిర్వహిస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లలో ప్రవేశాలకు భారీగా డిమాండ్ పెరిగింది. ప్రభుత్వ ఐటీఐలు, ఏటీసీల్లో కలిపి మొత్తం 12 వేల సీట్లు ఉండగా, ప్రస్తుత విద్యా సంవత్సరానికి 18 వేల దరఖాస్తులు రావడం గమనార్హం. వారం రోజుల్లో తొలివిడత సీట్ల భర్తీని ప్రకటించేందుకు ఉపాధి కల్పనశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఏటీసీలలో ఆధునిక కోర్సులు**

కర్ణాటక, తమిళనాడుల్లోని ఏటీసీలలో ఆధునిక కోర్సులు చేసినకి 90% ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. అదేమాదిరిగా రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఉండాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా తొలుత 65 ప్రభుత్వ ఐటీఐలను ఎంపిక చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి అప్గ్రేడ్ చేయటానికి పనులు చేపట్టారు. వాటి లో 25 చోట్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం గతే డాదే ఈ 25 ఏటీసీలలోని ఆధునిక ట్రేడ్లలో ప్రవేశాలు కల్పించింది. ఈ సంవత్సరానికి మరో 20 కేంద్రాల్లో ప్రవేశాలు చేపడుతోంది. మిగితా 20 కేంద్రాలకు కేంద్ర ఉపాధికల్పన శాఖ నుంచి అనుమతులు రావాల్సిఉంది. వీటి ల్లో వచ్చే ఏడాది నుంచి ప్రవేశాలు చేపట్టే అవకాశాలున్నాయి. ఇవికాక మరో 45 ఏటీసీలు సైతం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.



**పరిశ్రమ 4.0 ఆధారిత కోర్సులు**

సంప్రదాయ ఐటీఐలకు భిన్నంగా ఏటీసీల్లో 'పరిశ్రమ 4.0' ఆధారిత కోర్సు లను రూపొందించారు. వీటికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గత ఏడాది ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ప్రాక్టికల్స్, ఇతర శిక్షణ కార్యక్రమా లకు అధునాతన మిషనరీ అందుబాటులోకి తెచ్చారు. ఈ సంవత్సరానికి వచ్చిన దరఖాస్తుల్లో ఏటీసీల్లోని రెండు, మూడేళ్ల కాలపరిమితితో ఉన్న ట్రేడ్ల లోనే చేరేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మెకానిక్(ఎలక్ట్రిక్ వెహికల్), మెకానికల్(బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫయర్), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, మాన్యుఫ్యాక్చర్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబో టిక్స్ తదితర కోర్సులు ఉన్నాయి.

# హెలెన్ కిల్లర్ 145వ జయంతి వేడుకలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూన్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆంధ ఉద్యోగుల సంఘం (విజ్యుల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్) ఆధ్వర్యంలో ప్రముఖ మేధావి, విశ్వవిఖ్యాత మానవతావాది, దివ్యాంగుల హక్కుల కోసం పోరాడిన హెలెన్ కిల్లర్ 145వ జయంతిని కరీంనగర్ లోని టీఎన్జీవోస్ భవనంలో రాష్ట్ర స్థాయిలో ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, డిజేబుల్ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిలు హాజరై, ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమ ప్రారంభంగా హెలెన్ కిల్లర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె స్ఫూర్తిదాయక జీవితం, సమాజానికి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు.

**ఉద్యోగుల సమస్యల పై వినతి :**

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆంధ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కరీంనగర్ అంద ఉద్యోగుల అధ్యక్షులు గురుస్వామి, వివిధ శాఖలో పనిచేస్తున్న 'విజ్యుల్లి ఛాలెంజ్' ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా బయోమెట్రిక్ హాజరు విధానం రద్దు, దివ్యాంగుల పరిస్థితులను దృష్టిలో ఉంచు



కుని, వారి హాజరు కోసం బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలన్న డిమాండ్. జనరల్ ట్రాన్స్ఫర్లు, స్థానిక ఎంపికకు ప్రాధాన్యం, ఉద్యోగులు కోరుకునే ప్రాంతాల్లో పోస్టింగులు ఇచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణానికి సంబంధించిన సమస్యల నేపథ్యంలో, బస్సు పాసులకు మినహాయింపులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రతిపాదనలన్నింటి పై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వస్థాయిలో చర్చించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దివ్యాంగ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉంటుందనీ, వారి హక్కులు కాపాడే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ని, జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులను ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ ని, అలాగే ఆర్డీవో మహేష్ ని, టీఎన్జీవోల జిల్లా సంఘం ఆధ్వర్యంలో టిఎన్జీవోల సంఘం తరఫున ఘనంగా గజమాలతో, శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా టీఎన్జీవో కేంద్ర సంఘంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్దార్ హర్మేందర్ సింగ్ , మెన్నేని సందీప్ రావు లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో కె. మహేశ్వర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్, కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, అరసవిల్లి రాజేశ్వరరావు, మహేష్, గిరిధర్, వాస్తవి గౌడ్, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, అజయ్, నారాయణ, నరసయ్య, అస్గరుద్దిన్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తీసుకోవడం లేదా..?

- వారి వివరాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం
- క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదిక సమర్పించిన అధికారులు



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** రేషన్ బియ్యం తీసుకోనటువంటి వారి వివరాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే జిల్లా అధికారులు, రెవెన్యూశాఖ సిబ్బందితో క్షేత్రస్థాయిలో(ఫీల్డ్ లెవల్) సర్వే చేయించారు. ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్న తరుణంలోనూ కొంతమంది రేషన్ కార్డుదారులు చౌకధరల సరుకులు తీసుకోవడం లేదు. ఈ విధంగా మంచిర్యాల జిల్లాలో 1216 మంది లబ్ధిదారులను అనర్హులుగా గుర్తించారు. వీరికి సంబంధించిన వివరాలను జిల్లా అధికారులు కేంద్రానికి నివేదిక పంపించారు. అక్కడి వచ్చే ఆదేశాల ప్రకారంచర్యలు చేపడతామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. మంచిర్యాల జిల్లాలో 2.23 లక్షల పైచిలుకు రేషన్ కార్డ్సు ఉన్నాయి. కార్డుదారులకు నెలకు 4,173 మెట్రిక్ టన్నుల రైస్ను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. తాజాగా 3 మాసాలకు సంబంధించిన కోటా ఒకేసారి 12,518 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేస్తున్నారు. ఇందులో బియ్యం తీసుకోనటువంటి 1,216 రేషన్ కార్డుదా రులను అనర్హులుగా గుర్తించనున్నారు. ఒక్కో రేషన్ కార్డుదారుని ఫ్యామిలీలో సగటున 4 సభ్యులు ఉ న్న4,864 అవుతారు. లబ్ధిదారులకు పంపిణీ బియ్యాన్ని అధికారులు త్వరలో కోత విధించనున్నారు.

## నాంపల్లి నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లు

- ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు వెల్లడించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. ఈ ప్రత్యేక రైళ్లు జులై 2 నుంచి 25వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయని తెలిపింది. హైదరాబాద్-కన్యాకుమారి (07230) రైలు జులై 2 నుంచి 23 వరకు నాలుగు ట్రిప్పులు నడుస్తుందని.. ప్రతి బుధవారం సాయంత్రం 5.20 గంటలకు అందుబాటులో ఉంటుందని పేర్కొం ది. ఈ రైలు నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి.. శుక్రవారం వేకువ జామున 2.30 గంటలకు కన్యాకుమారి స్టేష న్‌కు చేరుకుం టుందని చెప్పింది. ఇక కన్యాకుమారి-హైదరా బాద్ (07229) రైలు జులై 4 నుంచి 25 వరకు రాకపోకలు సాగిస్తుందని పేర్కొంది. ప్రతిరోజు శుక్రవారం ఉదయం 5.30 గంటలకు బయలదేరి.. మరుసటిరోజు సాయంత్రం 2.30 గంటలకు నాంపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుందని చెప్పింది. ఈ రైలు రెండు మార్గాల్లో సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూర్, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పడి, తిరువణ్ణామలై, విల్లుపురం, చిదంబరం, మయిల దుతురై, కుంభ కోణం, తంజావూర్, తిరుచిరా పల్లి, దిండిగుల్, కొడైకెనాల్, మధురై, విరుదునగర్, సాతూర్, కోవిల్‌పట్టి, తిరునల్వేలి, నాగర్ కోయిల్ స్టేషన్ల లో రైలు ఆగుతుందని తెలిపింది. రైలులో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, జనరల్ క్లాస్ బోగీలు అందు బాటులో ఉన్నాయని. .ప్రయాణికులు రైలును ఉపయోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని ఆదివారం ఎస్ఓటీ పోలీసులు పట్టుకొని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి హస్మత్ పేటకు చెందిన లక్ష్మణ్ సింగ్(42) ఆదివారం బోయిన్‌పల్లి సమీపంలోని డైరీ ఫాం రోడ్డులో పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి తీసుకెళ్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు రేషన్ బియ్యాన్ని (సుమారు2టన్నులబరువు బియ్యాన్ని, మహీంద్రా బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు నిందితుడిని బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

## భవనం పై నుంచి దూకి గృహిణి ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** భవనం పైనుంచి దూకి గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరంభ టౌన్‌షిప్‌లో ప్రసాద్ రావు, కుమారి(33) దంపతులు కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. కాగా కుమారి గత కొంత కాలంగా మానసిక రుగ్మతతో బాధపడుతుంది. ఇదే క్రమంలో శనివారం రాత్రి కుమారి భవనంపై నుంచి కిందకు దూకింది.

దీంతో తీవ్రంగా గాయపడిన కుమారి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సూపర్‌బగ్స్'తో జాగ్రత్తగా ఉండాలి

- ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ సంచితా మిత్రా

***'సూపర్‌బగ్స్'తో జాగ్రత్తగా ఉండాలని ఎల్వీ ప్రసాద్‌ఐ ఇన్‌స్టిట్యూట్ కన్సల్టెంట్ మైక్రోబయా లజి స్ట్ డాక్టర్ సంచితా మిత్రా తెలిపారు. ఇవి తీవ్రమైన అనారోగ్య సమ స్యకు దారితీయడం ఆందోళన కలిగించే విషయమన్నారు. బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్, పరాన్నజీవుల తదితర సూక్ష్మజీవులను 'సూప ర్‌బగ్స్'గా చెప్పవచ్చన్నారు. ఇవి మనం వాడుతున్న మందులను పని చేయకుండా చేస్తాయన్నారు. యాంటీబయోటిక్స్, యాంటీవైరల్స్, యాంటీ ఫంగల్స్ వంటి ఔషధాలు ఎటువంటి ప్రభావం చూపవన్నా రు. ఈ సూపర్‌బగ్స్ సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందన్నారు. కానీ, వాటిని ఎదుర్కొనే మందులు తక్కువగా ఉన్నాయన్నారు. ఈ సమస్యలో 'బ్యాక్టీరియా'నే ముఖ్యమైన సూపర్‌బగ్స్ అన్నారు.***

**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** ఎందుకంటే, వేగంగా మార్పులకు గురవుతుందన్నారు. హారిజాంటల్ జీన్ ట్రాన్స్‌ఫర్ అనే ప్రక్రియ ద్వారా జన్యువులను పంచుకుంటుందన్నా రు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. యాంటీబయోటిక్స్‌కి పని చేయని బ్యాక్టీరియా మృతులు హెచ్ఐవీ/ఎయిడ్స్, మలేరియా మృతుల కంటే అధికమన్నారు. మనం ఇప్పుడు 'పోస్ట్ - యాంటీబయాటిక్' యుగంలోకి వచ్చేశామన్నారు. చాలా యాంటీబయోటిక్స్ ఇప్పుడు ప్రతి రోగానికి పని చేయడం లేదన్నారు. హాస్పిటల్స్ సూప ర్‌బగ్స్ ఏర్పడే కేంద్రాలుగా మారాయన్నారు. ఎందుకంటే, ఇక్కడ సూక్ష్మజీవులు యాంటీబయోటిక్స్‌కు నిరంతరం గురవుతుండటంతో వాటిని ఎదుర్కొనే శక్తిని అభివృద్ధి చేసుకుంటున్నాయని తెలిపారు. సమాజంలోనూ, వ్యవసాయంలోనూ, పశు సంవర్ధక రంగంలోనూ యాంటీబయోటిక్స్ అధికంగా వాడటం కూడా వ్యాధికారక బ్యాక్టీరియా పై ప్రభావం చూపుతోందన్నారు. నిరంతరాయంగా వాడటం వల్ల (ఉదాహరణకు మురుగునీళ్లలో, పంట పొలాల్లో) బ్యాక్టీరియాపై 'సెలెక్టివ్ ప్రెషర్' ఏర్పడుతుందన్నారు. ఈ ఒత్తిడి వల్ల తట్టుకునే సామర్థ్యం ఉన్న బ్యాక్టీరియా మాత్రమే బతుకుతుందమ్నారు. అవి తమ జీన్లను ఇతర బ్యాక్టీరియాతో పంచుకుంటూ.. ముందుగా ఉన్న బ్యాక్టీరియాను కూడా సూపర్‌బగ్‌గా మార్చేస్తున్నాయన్నారు. ఏ హాస్పిటల్స్ అయితే, అధికంగా యాంటీబయోటిక్స్ వాడతాయో అక్కడే అత్యధికంగా సూపర్‌బగ్స్ అభివృద్ధి చెందుతాయన్నారు. ఉదాహరణకు.. కోలిస్టిన్ ఔషధాన్ని ఎస్చెరిచియా కోలి వంటి గ్రామ్ నెగటివ్ బ్యాక్టీరియా వల్ల వచ్చే రోగానికి హాస్పిటల్స్ లో చివరి దశ ఔషధంగా ఉపయోగిస్తారన్నారు. ఈ ఔషధం సాధారణ యాంటీబయోటిక్స్‌కి పని చేయని తీవ్ర అంటువ్యాధి కి ఉపయోగించే రిజర్వ్ యాంటీబయోటిక్ అంటారన్నారు. అత్యంత ప్రభావవంతమైన యాంటీబయోటిక్ కార్బాపెనెమ్ పని చేయకపోతే, దీనిని వాడతారన్నారు. 'చివరి దశ ఔషధం' కూడా పని చేయకపోతే, చికిత్స చేయడానికి ప్రత్యామ్నాయం ఉండదన్నారు. హాస్పిటల్స్ ఈ విధమైన మిరాకిల్ మందులు అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. వాపు, అంటువ్యాధులను నివారించి ప్రాణాలు కాపాడడానికి తప్పకుండా వాడాలన్నారు. యాంటీబయోటిక్స్‌ను బాధ్యతతో, సమర్థవంతంగా ఉపయోగించడానికి హాస్పిటల్స్ ఏం చేస్తాయో తెలుసుకోవడం చాలా అవసరమన్నారు. చాలా హాస్పిటల్స్ స్టీవార్డ్‌షిప్ కార్యక్రమాలు నడుపుతున్నాయని తెలిపారు.



ఇవి రోగులలో యాంటీబయోటిక్స్ వాడకానికి సంబంధించిన ఫలితాలను మెరుగుపరిచేందుకు విజయవంతమైన చర్యలు చేపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఔషధం ఎంపిక, మోతాదు (డోస్), ఉపయోగించే వ్యవధి, వాడే పద్ధతి వంటివన్నీ విషపూరిత ప్రభావాలు మధ్య సమతుల్యతగా నిర్ణయిస్తారన్నారు. హాస్పిటల్స్ మైక్రోబయాలజీ పరీక్షలు కూడా నిర్వహిస్తాయన్నారు. ఇందులో శస్త్రచికిత్స గదులు, అవుట్ పేషెంట్ విభాగాలు, ఇన్‌పేషెంట్ వార్డులు వంటి విభాగాల్లోని నమూనాలను పరీక్షించి వాటిలో సూక్ష్మజీవుల ఉనికిని గుర్తిస్తారన్నారు. యాంటీమైక్రోబియల్ వేగంగా మారుతున్న ఒక రంగం అన్నారు. హాస్పిటల్స్ తమ మైక్రోబయాలజీ ల్యాబ్ డేటాను ముందు సంవత్సరంలో సేకరించిన పాథోజెన్స్ (వ్యాధికారక సూక్ష్మజీవులు) పై ఆధారపడి ఒక యాంటీబయోటిక్ ససెప్టిబిలిటీ ప్రొఫైల్ సిద్ధం చేస్తారన్నారు. ఈ ప్రొఫైల్ ఆధారంగా తదుపరి సంవత్సరం కోసం స్టీవార్డ్‌షిప్ కార్యక్రమాన్ని రూపొందిస్తారన్నారు. ఈ విధాన పత్రంలో ప్రతీ రోగి పరిస్థితికి అనుకూలమైన యాంటీబయోటిక్, వాడే పద్ధతిని స్పష్టంగా సూచిస్తారని తెలిపారు.

కంటి సంక్రమణ ఎదురైనపుడు వాడే యాంటీబయోటిక్ కంటి ఉపరితలంపై ఉన్న సంక్రమణకు ఒక ఔషధం, అంతర్గత భాగాల్లో ఒక ఔషధ అవసరం ఉంటుందన్నారు. ఔషధం ఎంపిక కూడా రోగం స్థానం ఆధారంగా మారుతుందన్నారు. హాస్పిటల్స్ సూపర్‌బగ్స్‌ను ఎదుర్కొనేందుకు వ్యూహాత్మకంగా యాంటీబయోటిక్ వాడకాన్ని నియంత్రిస్తాయన్నారు. దీనిలో భాగంగా స్టీవార్డ్‌షిప్ ప్రోగ్రాములు, మైక్రోబయాలజీ డేటా విశ్లేషణ, ససెప్టిబిలిటీ ప్రొఫైలింగ్ వంటి ఆధునిక పద్ధతులను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం హాస్పిటల్ నుంచి పొందిన తాజా డేటా ఆధారంగా ససెప్టిబిలిటీ ప్రొఫైల్స్ (యాంటీబయోటిక్స్‌కు వ్యాధికారక సూక్ష్మజీవుల స్పందన) పునఃపరిశీలించబడతాయని తెలిపారు. కొత్తగా ఎదిగిన ప్రతిరోధకత ఆధారంగా అవి అప్‌డేట్ చేయబడతాయని పేర్కొన్నారు. ఒక యాంటీబయోటిక్ 90 శాతం కంటే తక్కువ శాంపిల్ బ్యాక్టీరియాను చంపితే, అది ఫస్ట్ లైన్ (ప్రథమ శ్రేణి) ఔషధం అన్నారు. 90 శాతం కంటే ఎక్కువ బ్యాక్టీరియాను చంపితే, అది సెకండ్ లైన్ (రెండో శ్రేణి) ఔషధంగా పరిగణించబడుతుందని తెలిపారు. శక్తివంతమైన యాంటీబయోటిక్స్ కోలిస్టిన్ వంటి 'లాస్ట్ లైన్ రిజర్వ్ డ్రగ్స్' కూడా ఎక్కువగా సెకండ్ లైన్ కేటగిరీలో ఉంటాయన్నారు. ఒక డాక్టర్ తన క్లినిక్‌లో నిర్దిష్టమైన అంటువ్యాధి గుర్తించినప్పుడు స్టీవార్డ్‌షిప్ విధానంలో సూచించిన ఫస్ట్ లైన్ యాంటీబయోటిక్ ముందు అందించాలన్నారు. రోగి స్పందించకపోతే లేదా అంటువ్యాధి తీవ్రమైనదైతే మాత్రమే సెకండ్ లైన్ ఔషధానికి మారవచ్చున్నారు. ఈ మార్పును అత్యవసర పరిస్థితిగా పరిగణించబడుతుందని తెలిపారు. ఈ విధానంతో సెకండ్ లైన్ మందుల శక్తిని నిలిపి ఉంచవచ్చున్నారు. ప్రతిరోధకత కలిగిన బ్యాక్టీరియా పై ఇవి ఇంకా ప్రభావవంతంగా పని చేసేలా ఉంటుందన్నారు. ఔషధాలనుదశల వారీగా వాడటం ద్వారా ముఖ్యమైన యాంటీబ యోటి క్స్‌ను రక్షించగలుగుతామన్నారు. ఇది సూపర్‌బగ్స్ వ్యాప్తిని నియం త్రించడంలో కీలకమైన చర్యగా చెప్పవచ్చన్నారు. హాస్పిటల్స్ ఈ విధానాలను ఎంతవరకు పాటిస్తున్నాయో పర్యవేక్షించడం కూడా ఎంతో అవసరం అన్నారు.



Dr Sanchita Mitra
Consultant Microbiologist, L V Prasad Eye Institute.

అమెరికాకు చెందిన ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు, రచయిత అటుల్ గవాండే మాటలలో.. 'వైద్యం ఒంటరిగా ఆలోచించి చేసే పని అని మనం భావించటం సహజం. కానీ వైద్యం విజయవంతం కావాలంటే, అది క్లిష్టమైన నిర్ధారణ కంటే, ప్రతి ఒక్కరూ చేతులు కడుక్కోవడం కచ్చితంగా చూసుకోవడం లాంటిదేనని' అన్నారు. హాస్పిటల్స్ అంటువ్యాధి నియంత్రణకు ప్రాథమిక చర్యలు ఎంతో కీలకమ న్నారు. హాస్పిటల్స్‌లో వ్యాధులు వ్యాపించకుండా ఉండటా నికి కేవలం మం దులు, శస్త్రచికిత్సలు మాత్రమే కాదు, హ్యాండ్ హైజీన్ (చేతులు శుభ్రంగా ఉంచడం) కూడా ముఖ్యవ న్నారు. సిబ్బందికి సరైనరీతిలో టీకాలు వేయించాల న్నారు. దుస్తు లు, పడకలపై బట్టలు శుభ్రంగా ఉండాల న్నారు. వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాల న్నారు. ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఈ బేసిక్ విషయాలే మనలను రక్షిస్తాయన్నారు. కానీ, అవి అమలు చేయడం చాలా కష్టంగా మారతాయన్నారు. హాస్పిటల్స్‌లో శిక్షణ, అవగాహన కల్పిం చడం అత్యవసరం అన్నారు. వైద్య పరిజ్ఞానంతో పాటు వ్యర్థాల నిర్వహణ, శుభ్రత, స్టీవార్డ్‌షిప్ అనుసరణ మాత్రమే అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు.

హాస్పిటల్స్ యాంటీబయోటిక్స్ ఇతర యాంటీమైక్రోబియల్ ఔషధాలను చాలా పరిమాణంలో ఉపయోగించి, చివరికి వాటిని వ్యర్థాలుగా పారవేస్తు ంటాయన్నారు. హాస్పిటల్ మురుగునీరు పర్యావరణంలో ఔషధాలకు పని చేయని వ్యాధులు ప్రబలడానికి కారణంగా మారుతోందని తెలిపారు. వాడి మిగిలిన యాంటీబయోటిక్ స్ట్రిప్స్, గడువు ముగి సిన, ముగియబోతున్న మందులు వంటివి నేరుగా హాస్పిటల్ మురు గునీటి వ్యవస్థలో పారవేయకూడదన్నారు. ఈ రకమైన వ్యర్థ ఔషధాలను జీవ వైద్య వ్యర్థ నిర్వహణ కేంద్రాలకు పంపించాల న్నారు. అక్కడ ఈ మందులను దహనం చేయడం లేదా వేస్ట్ ఆటోక్లేవ్ పద్ధతులతో శుభ్రపరచడం జరుగుతుందన్నారు. ఈ విధానం రాష్ట్ర, కేంద్ర కాలుష్య నియంత్రణ మండళ్ల సమన్వయంలో అమలు చేయబడుతుందని తెలిపారు. హాస్పిటల్స్ లో మిగిలిన లేదా గడువు తీరిన యాంటీబయోటిక్స్‌ను సరిగా నిర్వహించకపోతే, అవి మురుగునీటిలో కలిసి సూపర్‌బగ్స్ తయారయ్యే అవకాశం ఉంటుం దన్నారు. వాటిని సరైన విధానంలో శుద్ధి చేసి పారవేయడం అత్యవ సరం అన్నారు. మన సమాజం మొత్తం యాంటీబయోటిక్స్‌కు అత్యధికంగా గురవుతోందన్నారు. మెడికేటెడ్ సబ్బులు, ఫ్లోర్ క్లీనర్లు, కౌంటర్ వద్ద సులభంగా దొరికే మాత్రలు, సిరప్‌లు, ఈ మందుల మిగులు భాగాలను మురుగు నీటలో పారవేయడం ద్వారా మనకు తెలియకుండానే అనేక యాంటీమైక్రోబియల్ రసాయనాలు పర్యావ రణంలో కలుస్తున్నా యన్నారు. వ్యవసాయం, చేపలు పెంపకం (పిసి కల్చర్), పాడి రంగం ఇవన్నీ నియంత్రణ లేకుండా యాంటీబ యోటిక్స్‌ను భారీగా వాడుతుండటం, పర్యావరణంలో వ్యాధికారక జీవుల్లో విస్తృత స్థాయి ఔషధ నిరోధకత పెరుగడానికి కారణంగా మారిందన్నారు. వైద్యులు, శాస్త్రవేత్తలు, రోగులు, కుటుంబాలు, వ్యాపార రంగం చేయకపోతే ఇన్ఫెక్షన్లపై మనంగత కొన్ని దశాబ్దాలుగా సాధించిన విజయం వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు.

# వాన రాకడపై సరైన సమాచార ప్రయత్నం

• వివిధ విభాగాలతో హైడ్రా సమన్వయం

**హైదరాబాద్ (జనంసాక్షి):** వర్షానికి సంబంధించి సరైన సమాచారం ఇచ్చేందుకు హైడ్రా ప్రయత్నిస్తోంది. ఇందుకు గాను వివిధ శాఖలకు చెందిన విభాగాలతో సమన్వయం కుదుర్చుకునే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో పట్టణ ప్రాంతాల్లో వాతావరణ అంచనా, పర్యవేక్షణ అనే అంశం పై సదస్సును నిర్వహించింది. వర్షానికి సంబంధించి సరైన సమాచారం ముందుగానే నగర ప్రజలకు అందించడానికి అనుసరించాల్సిన పద్ధతులపై చర్చించింది. ఎంత మొత్తంలో, ఏఏ ప్రాంతాల్లో, ఎప్పుడు వర్షం పడుతోంది అనే కచ్చితమైన సమాచారం నగర ప్రజలకు చేరవేయాల్సిన అవసరాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నొక్కి చెప్పారు. ఇందుకు అనుసరించాల్సిన పద్ధతులపై వివిధ శాఖలు, విభాగాలకు చెందిన నిపుణులు కలసి పని చేయాల్సినవసరం ఉందన్నారు.వర్షానికి సంబంధించిన కచ్చితమైన సమాచారం ఇవ్వగలిగితే.. నగరంలో ట్రాఫిక్ సమస్యను కొంతమేర తగ్గించవచ్చునని అన్నారు.



**వివిధ విభాగాలతో వర్కింగ్ గ్రూప్**

హైడ్రా, వాతావరణ శాఖ(ఐఎండీ), తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్, తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నిర్ణయించారు. ఈ విభాగాలన్నీ సమన్వయంతో పని చేసి వర్షాన్ని అంచనా వేయడంతో పాటు.. తర్వాత జరిగే పరిణామాలను ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తాయి. నగరంలో దాదాపు 157 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లున్నాయని, వీటి సంఖ్యను పెంచుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల ను ఇందుకు వేదికలు చేసుకోవాలని సూచించారు. గాలుల తీవ్రతను కూడా అంచనా వేయాల్సినవసరం ఉందన్నారు. ఒక చదరపు కిలోమీటరు పరిధిలో ఒక సెంటీమీటర్ వర్షం పడితే 9.96 మిలియన్ లీటర్ల నీరు అందుబాటులోకి వస్తుందని.. ఆ నీరు ఎంత మేర భూమిలోకి ఇంకుతుం దో చూసుకుని వరదను అంచనా వేయవచ్చునని ఐఎండీ రిటైర్డ్ డీజీ డా. కేజే రమేష్ అన్నారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, రీజనల్ ఫైర్ ఆఫీసర్ జయప్రకాష్, ఐఎండీ తెలంగాణ డైరెక్టర్ నాగరత్న, టీజీడీపీఎస్ కన్సల్టెంట్ రామారావు, ఐఎండీ నుంచి శ్రీధర్, ఎన్ఆర్ఎస్ సీకి చెందిన నరేంద్ర, సురేంద్రబాబు, ఇన్‌కాయిస్ డా. ప్రసాద్, ఐఐటీ ప్రొఫెసర్ వెదర్ మ్యాన్ బాలాజీ ఈ సదస్సులో పాల్గొని పలు సూచనలు చేశారు.

## బిజెపి పార్టీ పగ్గాలు బీసీలకే ఇవ్వాలి



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** రేపో మాపో ప్రకటించబోయే తెలంగాణ రాష్ట్ర బిజెపి సారధిగా జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకే అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో బిజెపి పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి పార్టీ ప్రకటించి, ఎన్నికల తరువాత బిజెపి శాసనసభ పక్ష నేతగా అగ్రకులాలకు చెందిన వ్యక్తికి అవకాశం కల్పించిందన్నారు, అదేవిధంగా ఇప్పటివరకు కూడా అగ్రకుల సామాజిక వర్గ వారికే రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు అప్పాచెప్పిందని, ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పించి భవిష్యత్తులో తాము అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామనే సంకేతం బీసీలకు ఇవ్వాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. చాలా రోజులుగా బీజేపీ పార్టీ అధ్యక్షున్నీ త్వరలోనే మారుస్తామని అదేవిధంగా బీసీని నియమిస్తామని సంకేతం ఇచ్చిందని, తీరా ఈరోజు మీడియా లో వస్తున్న వార్తలు అగ్రకులాల నాయకుల పేర్లు కూడా వినిపిస్తున్నాయని, ఇదే కనుక జరిగితే బిజెపి అధికారానికి దూరం కావలసి వస్తుందని ఆయన హెచ్చరిం చారు. హర్యానా రాష్ట్రంలో మూడోసారి బిజెపి అధికారంలో రావడానికి బిజెపి పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ బీసీ ముఖ్యమంత్రి చేస్తామ ని వాగ్దానం చేసినందునే హర్యానాలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో బీసీ కులగణన జరగడం, కాంగ్రెస్ పార్టీ కూడా ఆ పార్టీ అధ్యక్షునిగా బీసీలకే అవకాశం ఇవ్వడం, ఇటీవల ఎమ్మెల్సీ లుగా, మంత్రులుగా బీసీ ఎస్సీ ఎస్టీ అవకాశం ఇవ్వడానికి కారణం ప్రస్తుతం బీసీలలో రాజకీయ చైతన్యం రోజురోజుకు గ్రామస్థాయి వరకు పెరిగిన విషయాన్ని బిజెపి అధిష్టాన పెద్దలు ఆలోచించాలన్నారు. రాజకీయ సామా జిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని బిజెపిలోని బీసీ భావజాలం ఉన్న వ్యక్తికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ బిజెపి అదృష్టాన్ని కోరారు.

## సైబర్ నేరగాళ్ల కొత్త దందా

• లక్కీ డ్రా పేరిట వల



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** సైబర్ నేరగాళ్లు సందర్భానికి తగ్గట్టుగా రోజుకో కొత్త కోణంలో నేరాలకు పాల్పడుతున్నారు. ఆన్ లైన్లో విక్రయాలు భారీగా పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త దందా మొదలుపెట్టారు. ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల పేరుతో లక్కీ డ్రా, స్క్రాచ్ కార్డు అంటూ రూ.లక్షలు కాజేస్తున్నారు. లక్కీ డ్రాలో మీ పేరు రావాలంటే తాము చెప్పినట్టు చేస్తే నగదు, కారు, విదేశీ విహార యాత్ర లకు ఎంపికవు తారంటూ ప్రజలను మోసగిస్తున్నారు. కొద్దిరోజులుగా ఇలాంటి కేసుల సంఖ్యక్రమంగా పెరుగుతోంది.ఈ-కామర్స్ సంస్థల వినియోగ దారుల డేటా కొట్టేస్తున్న సైబర్ నేరగాళ్లు వాటితో ప్రజల్ని సంప్రదిస్తూ డబ్బు కొల్ల గొడు తున్నారు. ఈ -కామర్స్ వెబ్‌సైట్లు వినియోగదారులు, ఇతర డేటా బాధ్య తను థర్డ్ పార్టీ సంస్థలు నిర్వహిస్తుటాయి. ఈ సంస్థలు వినియోగదారుల సమాచారాన్ని అమ్మేస్తున్నాయి. ఏ వినియోగదారుడు ఏ చిరు నామామీద నమోద య్యారు? ఏయే తేదీల్లో వస్తువులు కొన్నారు? సమాచారం నేరస్థుల చేతుల్లోకి వెళ్తోంది.

**పాటించాల్సిన జాగ్రత్తలు**

ఈ-కామర్స్ సంస్థలు ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీలు పంపి బహుమతులు, స్క్రాచ్‌కార్డులు ఇవ్వవు. వ్యక్తిగతంగా ఫోన్ చేయడం, మెసేజ్ల ద్వారా సంప్రదింపులు జరపవు. గుర్తు తెలియని నంబర్ల నుంచి వాట్సాప్ సందేశాలు పంపించి ఏదైనా లింకు క్లిక్ చేయాలని సూచిస్తే నమ్మొద్దు. ఆఫర్ గెలు చుకోవాలంటే ముందస్తుగా నగదు చెల్లించమంటే అది మోసమని గ్రహిం చాలి. అధికారిక వెబ్‌సైట్లలోనే షాపింగ్ చేయాలి. సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులు, ఆఫర్లని చూసి మోసపోవద్దు. ఒకవేళ మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయాలి. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఊగిసలాట

• విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతున్నాయి
• సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య

**సంగారెడ్డి, జూన్ 29 (జనంసాక్షి):** సమాజంలో దోపిడీ అణచివేత పోవాలన్నా సమ సమాజం రావాలన్నా అది కేవలం మార్క్సిస్టు సిద్ధాంతం ద్వారానే సాధ్యమని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు సంగారెడ్డిలో మూడవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. సోషలిస్టు దేశాలలో మార్క్సిజం ఆధారంగా ఆకలి, దారిద్రం, దోపిడీ, అణిచివేత లేకుండా వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రంగాలలో మిగతా దేశాల కన్నా సోషలిస్టు దేశాలలో మంచి పరిపాలన అందుతుందన్నారు. మహిళల హక్కులు పూర్తిగా రక్షించబడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కులాల పేరిట, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించి కార్పొరేట్లకు, యాజమాన్య వర్గాలకు వత్తాసు పలికే విధంగా పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా




ప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఊగిసలాడుతుందన్నారు. హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా పేదల భూములు బలవంతంగా గుంజు కుంటున్నారని విమర్శించారు. ప్రజలందరూ వాస్తవాలను గ్రహించి భవిష్యత్తులో పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మల్లేశం, మాణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## జల, థర్మల్ విద్యుత్తుకు ప్రత్యామ్నాయం సౌరశక్తి

• బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర


**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** జల,థర్మల్ విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి మెరుగైనదని,నాణ్యతతో కూడినదని,చాలా చౌకగా లభిస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. సూర్య భగవంతుడు దీనిని ప్రపంచానికి ఉచితంగా ప్రసాదిస్తున్నారన్నారు. ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి జోగు రామన్న, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ కొంపల్లిలో ఆదివారం క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, కిలోవాట్లతో మొదలైన ఈ కంపెనీ మెగావాట్లకు చేరుకుందని, విదేశాలకు ఎగుమతులు కూడా చేస్తూ గిగావాట్లకు ఎదగాలని ఆకాంక్షించారు. దినదినాభివృద్ధి చెందుతూ ఈ సొంతంగా భవనం నిర్మించుకుని కార్యకలాపాలు సాగించాలని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణకు ఎంపీ వద్దిరాజు తన ఆశీస్సులు అందజేశారు. తమ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్ర, ఆయన సన్ని



హితులు సీ.విఠల్, రౌతు కనకయ్య, మరికల్ పోత సుధీర్ కుమార్ లకు సత్యనారాయణ, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ తదితరులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఎంపీ వద్దిరాజు,జోగు రామన్న, వివేకానంద, విఠల్, కనకయ్య, సుధీర్ కుమార్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయలు కొట్టారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. అతిథులు రవిచంద్ర,రామన్న, వివేకానందలను సత్యనారాయణ శాలువాలతో సత్కరించారు.

## మాస్కోలో జూలై 5 నుంచి 13 వరకు 'భారత్ ఉత్సవ్'

**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు చాటి చెప్పే ఉద్దేశంతో మాస్కో నగరంలోని ప్రముఖ మనేజ్నాయ స్క్వేర్‌లో సమ్మర్ ఇన్ మాస్కో ప్రాజెక్టులో భాగంగా జూలై 5 నుంచి 13వ తేదీ వరకు 'భారత్ ఉత్సవ్ - ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' జరగనుంది. ఈ ఉత్సవాన్ని మాస్కో ప్రభుత్వంతో కలిసి రష్యాలోని భారత రాయబార కార్యాలయం నిర్వహిస్తోంది. ఈ ఉత్సవ ప్రాంగణాన్ని వందలాది మొక్కలతో అలంకరించనున్నారు. ఉత్సవ సమయంలో ప్రత్యేక స్టాల్స్‌లో భారతీయ సంప్రదాయ వంటకాలు భోజనప్రియులను నోరూరించనున్నాయి. ఈ ఉత్సవంలో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చనున్నాయి. నృత్య ప్రదర్శనలు, డాన్స్ మాస్టర్ క్లాసులు, హిందీ భాషా పాఠాలు తదితర ఎన్నో ఉన్నాయి. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయంలో రష్యన్, భారతీయ కళాకారుల బృందాలు వేదికపై ప్రదర్శన లు ఇవ్వనున్నాయి. విదేశీ కళాకారులు సృజనాత్మక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తారు. ఉదాహ రణకు.. ఈ వర్క్‌షాప్‌లో సందర్శకులు తబలా వాయిద్యాన్ని వాయించే అవకాశం కలుగుతుంది. కథక్, కూచిపూడి నృత్య శైలులలో కీలకమైన కదలికలను నేర్చుకోవచ్చు. హిందీ పాఠాలు కూడా అందుబాటులో ఉంటా యి. భారత్‌లోని వివిధ ప్రాంతాల కళాఖండాలను



ప్రదర్శించే ఒక ప్రత్యేక ప్రదర్శన కూడా మనేజ్నాయ స్క్వేర్‌లో ప్రారంభం కానుంది. మాస్కో, భారత్ వ్యాపారం, సృజనాత్మకత, పర్యాటకం తదితర రంగాలలో పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నాయి. రష్యా రాజధానిని సందర్శించే సీఐఎస్ యేతర దేశాల పర్యాటకులలో భారత్ రెండో స్థానంలో ఉంది. 2025 మొదటి త్రైమాసికంలో దాదాపు 18, 000 మంది భారతీయ పర్యా టకులు మాస్కోను సందర్శించారు. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే సుమారు ఒకటిన్నర రెట్లు అధికం.

# మృత్యు ప్రాంతాలను గుర్తించి చెప్పండి

• రాష్ట్ర పోలీసులకు కేంద్రం లేఖ
• తెలంగాణ - ప్రమాదాల్లో 8, మరణాల్లో 9వ స్థానం



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి):** రాష్ట్రంలో నానాటికీ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం ముందుకు వచ్చింది. జాతీయ రహదారులపై అత్యంత ప్రమాదకరమైన ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్)ను గుర్తించాలంటూ రాష్ట్ర పోలీసు విభాగానికి కేంద్ర ఉపరితల రవాణా శాఖ లేఖ రాసింది. దాంతో పోలీస్‌స్టేషన్ల వారీగా వివరాలు సేకరించే పని ప్రారంభమైంది. దీనిలో భాగంగా హైవేలపై అత్యధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తిస్తారు. ప్రమాదాలకు కారణాలను విశ్లేషిస్తారు. ఆపై వాటి వివరాలను కేంద్రానికి పంపుతారు. ఆయా ప్రాంతాలకు తగ్గట్టుగా చర్యలు చేపట్టేందుకు కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది.

**ప్రమాదాల్లో 8, మరణాల్లో 9వ స్థానంలో రాష్ట్రం**

దేశంలోనే అత్యధిక రోడ్డు ప్రమాదాలు, మరణాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. అత్యధిక ప్రమాదాల్లో 8వ స్థానంలో, మరణాల్లో 9వ స్థానంలో ఉంది. ఇబ్బడి ము బ్బడిగా పెరుగుతున్న వాహనాలతో రహదారులు కిటకిటలాడుతున్నాయి. ఒక్క విజయవాడ-హైదరాబాద్ హైవేలోనే ఏకంగా గంటకు వెయ్యికి పైగా వాహనాలు ప్ర యాణిస్తున్నాయి. ఈ రద్దీ ప్రతి సంవత్సరానికీ కనీసం ఐదు శాతం చొప్పున పెరిగిపో తోంది.రాష్ట్రంలోని హైవేలు అన్నింటిలోనూ ఇదే పరిస్థి తి. పండగలు, ఇతర సెలవుల్లో అయితే సాధారణ ట్రాఫిక్‌కు కనీసం 10 రెట్లు ఎక్కువ నమోదవుతు ంటుంది. ట్రాఫిక్ పెరుగుతున్న కొద్దీ ప్రమాదాల తీవ్రత కూడా పెరుగుతు ంటుంది. మన రాష్ట్రంలో గత సంవత్సరం 25,934 ప్రమాదాలు జరిగాయి. వాటిలో 7,281 మంది మరణిం చారు. మన రాష్ట్రంలో హైవేలపై జరిగే ప్రమాదాల్లో మరణాల సంఖ్య ఎక్కువ. అందుకే ఈ ప్రమాదాల నివారణపై కేంద్రం దృష్టి సారించింది.

**930 బ్లాక్ స్పాట్లు**

రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లే కాదు, రోడ్లపై ఉండే పరిస్థితులూ కారణమవుతున్నాయి. రోడ్లు ఇరుగ్గా ఉండటం, జంక్షన్ల వద్ద వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం, వాహనాల పరిమాణానికి, వేగానికి తగ్గట్టు రోడ్లు నిర్మించకపోవడం ముఖ్యంగా మలుపులు, వంపులు తిరిగి ఉండటం దీనికి ప్రధాన కారణాలు.

తెలంగాణలో జాతీయ రహదా రులపై 930 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. సిగ్నల్ వ్యవస్థ నెలకొల్పడం, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు వెడల్పు, వాహనాల వేగ నియంత్రణ వంటి చర్యలు చేపట్టనున్నారు.

## నిజాముద్దీన్ మరణం పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి

• లింగగిరి చేరుకోనున్న మంత్రి ఉత్తమ్



**హుజూర్ నగర్ రూరల్, జూన్ 29 (జనంసాక్షి):** ప్రస్తుత జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్ అకాల మరణం పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిజాము ద్దీన్ నా చిరకాల మిత్రుడు హుజూర్‌నగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఒక మూల స్తంభంగా వారిని అభివ ర్ణించారు అతని పూర్తి జీవిత కాలం కాంగ్రెస్ పార్టీ బలపరచడా నికి, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడానికి తన జీవితం మొత్తం కృషి చేశారన్నారు. అతని మరణం హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ కి తీరనిలోటు అని ఆయన అన్నారు. ఆదివారం రాత్రి 9 గంటలకు హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలో నిజాంగారి పార్థీవ దేహానికి శ్రద్ధాం జలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లింగగిరి గ్రామానికి రానున్నారు.

## పసుపు రైతుల కల నిజం చేశాం

• కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 29 (జనంసాక్షి) :** పసుపు రైతుల దశా బ్దాల కలను కేంద్ర ప్రభుత్వం నిజం చేసిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ పసుపు సాగవుతున్నా కూడా ఈ ప్రాంతంపై ప్రేమతో ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షాలు నిజామాబాద్లో పసుపుబోర్డు కేంద్ర కార్యాల యం ఏర్పాటు చేశారన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ ప్రాంత రైతులకు కేంద్రం అండగా ఉంటుందన్నారు. రైతులకు ఎరువులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుందన్నారు. ఇందు కోసం రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించిందని గుర్తు చేశా రు. నిజామాబాద్ జిల్లా వారు గొప్ప వాళ్లని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎన్నో పోరా టాలు చేసి పసుపు బోర్డు సాధించారని ఆయన పేర్కొన్నారు. ఇందూరు రైతులు హీరోలు అని ఆయన అభివర్ణించారు. ఎంపీ అర్వింద్ను ఢిల్లీలో పసుపు అర్వింద్ అంటున్నారని ఆయన పేర్కొన్నారు. పసుపు బోర్డు కోసం అర్వింద్ ఎంతో కృషి చేశారన్నారు. రైతును రారాజు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పసుపు రైతుల పోరాటాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇందూరు కేంద్రంగా పసుపు బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. పసుపు అనేది ప్రతిఒక్కరి జీవితంలో భాగంగా మారిందని, అలాంటి పసుపు పంటపైనే తెలంగాణ రైతులు ఆధారపడి ఉన్నారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. అలాగే కశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు నుంచి నక్సల్ ముక్త్ భారత్ వరకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఉన్నో విజయాలను సాధించిందని అన్నారు. తాజాగా ఉగ్రవాదులను అంతం చేయ డంలో సైతం భారత్ చూపిన తెగువను ప్రపంచ దేశాలు అభినందిస్తున్నా యని అన్నారు. ఉగ్రవాదుల అంతం వరకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలే నిద స్పష్టం చేశారు. ప్రతి మహిళ సిందూరంలో పసుపు భాగమైందన్నారు. తెలంగాణలో రైతులంతా బీజేపీ వెంటే ఉన్నారన్నారు. పసుపు రైతులపై ప్రేమతోనే నిజామాబాద్ బిడ్డను జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్గా ఎంపిక చేశారని గుర్తు చేశారు.

## పగడాల విజయ్ ఏ చంటిపై పీడీ యాక్ట్

– శాంతి భద్రతలకు విఘాతం కలిగించడంతో చర్యలు



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి):** చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ ఏ చంటి (35)పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నే రాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇన్ స్పెక్టర్ భా నుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలిం చినట్లు తెలిపారు.


## ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" సేవలు హర్షణీయం

• ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవకార్యం
• ప్రమాద బాధిత కుటుంబానికి రూ.30 వేలు అందజేత



**రఘునాథపాలెం (జనంసాక్షి):** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవ కార్యమని అవామే హింద్ వెల్ఫేర్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫీజ్ మహమ్మద్ జవ్వాద్ అభిప్రాయపడ్డారు. అలా సేవ చేసే వారినే దేవుడు కరుణిస్తాడని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" ఆర్థిక సహాయం ప్రకటించడం హర్షణీయమన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన షేక్ రెహ్మతుల్లా కుటుంబానికి "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" తరపున రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ యువకుడు చికిత్స పొందుతున్న కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లిన సంఘం ప్రతినిధులు హాఫీజ్ మహమ్మద్ జవ్వాద్ చేతుల మీదుగా నగదును అతని తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాద్ మాట్లాడుతూ కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఆపదలో ఉన్న వ్యక్తులకు ఆపన్నహస్తం అందించి అక్కున చేర్చుకుంటున్న "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆపదలో ఉన్న మనిషికి చేతనైన సహాయం చేయడమే దైవ కార్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతి, కార్యదర్శి షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మాలలపై హత్యయత్నానికి పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 29(జనంసాక్షి):** మండలంలోని కప్రాయపల్లి గ్రామ ంలో మాలలపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు చౌటుప్పల్ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. కప్రాయపల్లిలో అగ్రవర్ణాల దాడిలో గాయపడ్డ సుంకరి రవిని స్వగృహంలో ఆదివారం రోజున చౌటుప్పల్ డివిజన్ మాల మహానాడు నాయకులు పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు జువ్వి నరసింహ మాట్లాడుతూ కప్రాయపల్లిలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తుల పై అధికారుల కు ఫిర్యాదు చేసిన సుంకరి రవి పై కక్ష పెంచుకున్న అగ్రవర్ణ కులస్తులు కత్తులతో పొడిచి తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్య అని అన్నారు. దాడి చేసి 15 రోజులు గడుస్తున్నా నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. పోలీసులు నిందితులకు సహకరిస్తు న్నారన్న ఆరోపణలు ఉన్నాయని విమర్శించారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయక పోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిం చారు. అనంతరం పోలీసులను కలిసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మలమా నాడు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివి జన్ నాయకులు సంగం నర్సింగ్ రావు, జువ్వి రఘుపతి, దొడ్డి రాములు, కట్ట శంకర్, ఎన్నమల్ల నాగరాజు, పెరుమళ్ళ రవి, సుంకరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
30 జూన్ 2025

# మాకు కొన్ని పులులు ఇవ్వండి



**తాడోబా నుంచి కవ్వాల్‌కు పులులు తరలించే యోచన**

**తెలంగాణ విజ్ఞప్తికి మహారాష్ట్ర అంగీకారం**

**జులై తొలి వారంలో కవ్వాల్‌కు రానున్న ఎన్టీసీఏ**

**హైదరాబాద్‌, జూన్‌ 29 (జనంసాక్షి) :** తెలంగాణలోని కవ్వాల్‌ ప్రాంతంలో ఉన్న పెద్ద పులుల అభయారణ్యం (టైగర్‌ రిజర్వు ఫారెస్ట్‌)లో ప్రస్తుతం ఒక్క పులి కూడా లేకపోవడంతో మహారాష్ట్రలోని తాడోబా అభయారణ్యం నుంచి పులులను కవ్వాల్కు తీసుకు రానున్నారు. 'ప్రాజెక్ట్‌ టైగర్‌' పేరిట రాష్ట్ర అటవీ శాఖ చేపట్టే ఈ ప్రాజెక్టుకు సహకరించేందుకు మహారాష్ట్ర అంగీకారం తెలిపింది. దీనిపై క్షేత్ర పరిశీలన కోసం 'నేషనల్‌ టైగర్‌ కన్జర్వేషన్‌ అథారిటీ' (ఎన్టీసీఏ) అధికారులు జులై తొలి వారంలో కవ్వాల్‌కు రానున్నారు.

కవ్వాల్‌లో దట్టమైన అటవీ ప్రాంతం ఉంది. 13 ఏళ్ల కిందట ఇక్కడ అభయారణ్యం ఏర్పాటు చేశారు. పులులు వేటాడి తినేందుకు జింకలు, సాంబర్‌, నీల్గాయి వంటి జంతువులు అక్కడ ఉన్నాయి. అడపాదడపా మహారాష్ట్ర నుంచి కవ్వాల్‌కు ఒకట్రెండు పెద్ద పులులు వస్తున్నా, ఒంటరితనంతో తిరిగి వెళ్లిపోతున్నాయి. దీనికి భిన్నంగా మహారాష్ట్రలో భారీ సంఖ్యలో పులులున్నాయి. ఆసిఫాబాద్కు సరిహద్దులో ఉన్న తాడోబా టైగర్‌ రిజర్వులో 40కి పైగా, ఆదిలాబాద్‌ పక్కనే ఉన్న ఇంద్రావతి నేషనల్‌ పార్కులో 20కి పైగా ఉన్నాయి. ఈ నేపథ్యంతో అక్కడున్న పెద్ద పులులను ఇక్కడికి తరలించాలని తెలంగాణ అటవీ శాఖ చీఫ్‌ వైల్డ్‌ లైఫ్‌ వార్డెన్‌ ఏలూసింగ్‌ మేరు, మహారాష్ట్ర చీఫ్‌ వైల్డ్‌లైఫ్‌ వార్డెన్‌ను ఇటీవల కోరగా సుముఖత తెలిపారు. తదుపరి అనుమతుల కోసం రాష్ట్ర అటవీ శాఖ ఎన్టీసీఏకు లేఖ రాసింది.

**5 పులులు కావాలని..**

మహారాష్ట్ర నుంచి కనీసం ఒక మగ పులి, రెండు ఆడ పులులు సహా గరిష్ఠంగా 5 పులులు కావాలని రాష్ట్ర అటవీ శాఖ కోరినట్లు సమాచారం. రెండేళ్లు పైబడిన పులులు స్వతంత్రంగా సంచరిస్తాయి. అలాంటివే తమకు కావాలని మహారాష్ట్రను తెలంగాణ కోరింది. పెద్ద పులులకు ఆవాసం కోసం కవ్వాల్‌ కోర్‌ ఏరియా నుంచి మైసంపేట, రాంపూర్‌ ఊర్ల ప్రజలను 20 కి.మీ.దూరంలోని ప్రాంతానికి తరలించారు. ప్రజలు ఖాళీ చేసిన పాత గ్రామాల ప్రాంతానికి పెద్ద పులుల్ని తరలించనున్నారు. ఒక అడవిలో ఎక్కువగా ఉండే పులుల్ని, వాటి సంఖ్య లేని మరో అరణ్యంలోకి తీసుకెళ్లడాన్ని టైగర్‌ రీ లొకేషన్‌ అంటారు. గతంలో మధ్యప్రదేశ్‌లోని పన్నా టైగర్‌ రిజర్వులో ఇలాగే చేశారు. అక్కడ 2009 నాటికి ఒక్క పెద్దపులి కూడా లేదు. దీంతో అదే రాష్ట్రంలోని అడవుల నుంచి 4 పులులను పన్నా రిజర్వుకు తరలించగా, ప్రస్తుతం పన్నాలో పెద్ద పులుల సంఖ్య 50 దాటింది.

# మెడికోలకు స్టైయిఫండ్‌ పెంపు

**15 శాతం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**డైరెక్టర్‌ మెడికల్‌ ఎడ్యుకేషన్‌ విభాగంలో 16వేల మంది సిబ్బంది పదవీకాలం పొడిగింపు**

**హైదరాబాద్‌, జూన్‌ 29 (జనం సాక్షి) :** రాష్ట్రంలోని వైద్యవిద్యార్థులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్‌ చెప్పింది. ఈ మేరకు మెడికోలకు 15శాతం స్టైఫండ్ను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్‌, డెంటల్‌ విద్యార్థులకు ఈ పెంపు వర్తించనుంది. తాజా పెంపుతో ఇంటర్న్‌కు నెలకు రూ.రూ.29,792 స్టైఫండ్‌ లభించనుంది. పీజీ డాక్టర్లకు ఫస్ట్‌ ఇయర్‌లో రూ.67,032 గౌరవ వేతనం, సెకండ్‌ ఇయర్‌లో రూ.70,757, ఫైనల్‌ ఇయర్‌లో రూ.74,782 గౌరవ వేతనం లభించనుంది. సూపర్‌ స్పెషాలిటీ స్టూడెంట్లకు ఫస్ట్‌ ఇయర్‌లో రూ.1,06,461 స్టైఫండ్‌ ఇవ్వనున్నారు. సెకండ్‌ ఇయర్‌లో రూ.1,11,785, థర్డ్‌ ఇయర్‌లో రూ.1,17,103 చొప్పున స్టైఫండ్‌ అందనుంది.

**సమ్మె నిర్ణయాన్ని ఉపసంహరించుకున్న జూడాలు**

ప్రభుత్వం స్టైఫండ్‌ పెంచడంతో జూనియర్‌ వైద్యులు సమ్మె నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. తాజాగా స్టైఫండ్ల పెంపుతో పాటు సీనియర్‌ రెసిడెంట్ల కాంట్రాక్టును ప్రభుత్వం పొడిగించింది. అన్ని మెడికల్‌ కళాశాలల్లో సదుపాయాలను మెరుగు పరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సమ్మెను విరమించుకున్నారు.

**16వేల మంది సిబ్బంది పదవీ కాలం పొడిగింపు**

వైద్యారోగ్యశాఖలోని డైరెక్టర్‌ మెడికల్‌ ఎడ్యుకేషన్‌ విభాగంలో కాంట్రాక్ట్‌, ఔట్‌ సోర్సింగ్‌, హానరోరియం, మల్టీటాస్కింగ్‌ విధానంలో విధులు నిర్వర్తిస్తున్న 16వేల మంది పదవీ కాలాన్ని మరో ఏడాది కాలం పాటు పొడిగిస్తూ రాష్ట్ర ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డీఎంఈ (డైరెక్టర్‌ ఆఫ్‌ మెడికల్‌ ఎడ్యుకేషన్‌) పరిధిలో రాష్ట్రంలో కాంట్రాక్ట్‌ పద్ధతిలో 4,772 మంది, ఔట్‌ సోర్సింగ్‌ విధానంలో 8,615 మంది, హానరోరియమ్‌ పోస్టుల్లో 3,056 మంది, ఎంటీఎస్‌ విధానంలో 5 పనిచేస్తున్నారు. మొత్తం 16,448 మంది గవర్నమెంట్‌ మెడికల్‌ కాలేజీలు, బోధనా ఆసుపత్రులు, నర్సింగ్‌, డెంటల్‌ కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో బోధనా సిబ్బంది సహా నర్సింగ్‌, డీఈఓలు, పారామెడికల్‌ సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగులు ఉండటం గమనార్హం. డైరెక్టర్‌ ఆఫ్‌ మెడికల్‌ ఎడ్యుకేషన్‌ విభాగంలో సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం. కాగా ఈ ఆదేశాలు 2026 మార్చి 31వరకు కొనసాగనున్నాయి. ఔట్‌ సోర్సింగ్‌ సిబ్బందికి థర్డ్‌ పార్టీ నుంచి, మిగతా విభాగాల వారికి ప్రభుత్వం నుంచి నేరుగా శాలరీలు అందించనున్నారు.



ప్రభుత్వ మెడికల్‌ కాలేజీల్లో ప్రస్తుతం నెలకొన్న ఫాకల్టీ కొరత, ఇతర సమస్యలకు గత ప్రభుత్వం సరియైన ప్రణాళిక లేకుండా ఇబ్బడి, ముబ్బడిగా కాలేజీలు ప్రారంభించడమే కారణం

**- జూడా**

ఒక ప్రణాళికాబద్ధంగా స్టెప్‌ బై స్టెప్‌ అన్ని వసతులు కల్పించి కాలేజీలు ప్రారంభించాలి.. కానీ, గత ప్రభుత్వం ఫాకల్టీ, మౌలిక వసతులు, బిల్డింగులు లేకుండానే గోదాముల్లో కాలేజీలు ప్రారంభించింది.దాని వల్ల ఇప్పుడు మేము ఇబ్బంది పడుతున్నాం

**- జూడా**



# మునీర్‌ యాదిలో మెగా వైద్య శిబిరం

**వినియోగించుకున్న పట్టణ ప్రజలు**

**రామకృష్ణాపూర్‌, జూన్‌ 29 (జనంసాక్షి):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్‌ పాత్రికేయుడు మునీర్‌ యాదిలో పేరిట రామకృష్ణాపూర్‌ పట్టణంలోని ఆర్కేసిఓఏ క్లబ్‌ లో మాజీ కౌన్సిలర్‌ పుల్లూరి సుధాకర్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. కరీంనగర్‌ లోని ప్రముఖ రేని హాస్పిటల్‌, మంచిర్యాల మేడి లైఫ్‌, శరత్‌ మాక్స్‌ విజన్‌ హాస్పిటల్‌ వారి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. వైద్య పరీక్షలో సమస్యలు ఉన్న వారికి ఉచిత మందులు ఇవ్వడంతో పాటు అధిక సమస్యలు ఉన్నవారు ఆరోగ్య శ్రీ కార్డు, లేదా ఇన్సూరెన్స్‌ ఉన్నవారు తమ యొక్క ఆసుపత్రి యాజమాన్యం వారికి పూర్తి వివరాలు ఇవ్వాలని ప్రత్యేక వైద్య నిపుణులు సూచించారు. ఈ వైద్య శిబిరంలో షుగర్‌, బీపీ, ఈసీజీ, టూడి ఈకో, కంటి పరీక్షలు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో పట్టణ ఎస్సై రాజశేఖర్‌, కమిషనర్‌ రాజు తో పాటు పుర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## జూలై 6న విరసం ఆవిర్భావ సందర్భంగా

# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ




**హైదరాబాద్‌ (జనంసాక్షి) :** విప్లవ రచయితల సంఘం (విరసం) ఆవిర్భవించి జులై 6నాటికి 55 ఏళ్లు పూర్తి చేసుకుంటోంది. తొలి అధ్యక్షుడిగా, కె.వి.ఆర్‌. తొలి కార్యదర్శిగా ఏర్పడిన విరసం గత ఐదున్నర దశాబ్దాలుగా సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ప్రజా ఉద్యమాలను, విప్లవ పోరాటాలను గానం చేస్తోంది. ప్రజల గొంతుకగా, నిరంతర ప్రతిపక్షంగా తన ఆచరణను కొనసాగిస్తోంది. విరసం ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా 2025 జుల్కై 6న బాగ్లింగంపల్లి హైదరాబాద్‌ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల దాకా సభ జరగనుంది. ఆదివాసులపై, విప్లవోద్యమంపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్‌ కగార్ను వ్యతిరేకిస్తూ 'కాల్పుల విరమణ ఒప్పందాలు - విప్లవోద్యమ పంథా - మార్క్సిస్టు దృక్పథం' అన్న అంశం కేంద్రంగా ఈ సభ జరగనుంది. కార్పొరేట్‌ ఫాసిస్టు శక్తులచే చుట్టుముట్టు యుద్ధంలో చిక్కుకున్న ఈ విప్లవోద్యమ దశను ఎట్లా అర్థం చేసుకోవాలి? ఎట్లా అంచనా వేయాలి? ఈ ఫాసిస్టు యుద్ధాన్ని దాటి ప్రజాయుద్ధం ముందుకు పోవడానికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి? అని చర్చించనున్నారు. శాంతి చర్చలనగానే పలు రకాల వాదనలను ముందుకు తెస్తున్నారు. అసలు ఇది సాయుధ పోరాటాల కాలమే కాదని సూత్రీకరిస్తున్నారు. ఈ 50 ఏళ్లలో ప్రపంచం చాలా మారిపోయిన మాట నిజమే. విప్లవమే అవసరం లేనంతగా మారిందా? విప్లవాన్ని వదిలేసి లొంగిపోయి ఎన్నికల రాజకీయాలతో సరిపెట్టుకొనేంతగా మారిందా? మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విప్లవోద్యమం గత 30 ఏళ్ల నుంచి చేస్తున్న ప్రయోగాలన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఈ విషయాలు చర్చించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం విరసం మిత్రులు, సాహితీ అభిమానులు, రచయితలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలకు ఆహ్వానం పలుకుతూ.. 29-06-2025 న హైదరాబాద్‌ సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద విరసం సిటీ యూనిట్‌ సభ్యులు సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.. పోస్టర్‌ ఆవిష్కరణలో విరసం కార్యవర్గ సభ్యులు రాము, రాంకి, సుధాకర్‌, సాగర్‌ , విరసం సభ్యులు రవిచంద్ర, కరుణ, చందు, ఉదయ్‌, అరుణ్‌, శశిధర్‌, టి.పి.ఎస్‌.కె బాధ్యులు భూపతి పాల్గొన్నారు.

# కోవిడ్‌తో మరో ఇద్దరు మృతి

**ఢిల్లీలో 21కి పెరిగిన కరోనా మరణాలు!**

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఇద్దరు కొవిడ్‌తో మరణించారు. ఇద్దరూ ఇప్పటికే వేర్వేరు వ్యాధులబారినపడి చికిత్స పొందుతున్నారు. ట్రీట్‌మెంట్‌ తీసుకుంటున్న సమయంలోనే వారికి వైరస్‌ సోకవడంతో పరిస్థితి విషమించింది. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ప్రకారం.. ఢిల్లీకి చెందిన 73 సంవత్సరాల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆయన ఇప్పటికే మెటాస్టాటిక్‌ లంగ్‌ కార్సినోమా, అక్యూట్‌ రెస్పిరేటరీ డిస్ట్రెస్‌ సిండ్రోమ్‌, బీ/ఎటల్‌ న్యుమోనియా, అధిక రక్తపోటుతో బాధపడుతున్నాడు. మరో వ్యక్తికి 76 సంవత్సరాలుంటాయి. అతనికి ఇప్పటికే సెప్టిక్‌ షాక్‌, మల్టిపుల్‌ ఆర్గాన్‌ డిస్‌ఫంక్షన్‌ సిండ్రోమ్‌, న్యుమోనియా, డీఎం, అధిక రక్తపోటు, గుండె జబ్బులతో సెప్టిసిమియాతో బాధపడుతున్నాడు. ఇద్దరు మృతులు చికిత్స పొందుతున్న సమయంలో కొవిడ్‌ సోకింది. వారి పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా.. తాజాగా డేటా ప్రకారం.. ఢిల్లీలో 267 కొవిడ్‌ యాక్టివ్‌ కేసులున్నాయి. ఇందులో 44 మందికి కొత్తగా పాజిటివ్‌గా తేలింది. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి ఢిల్లీలో 3533 మంది కొవిడ్‌ బారినపడి కోలుకున్నారు. తాజాగా 59 మంది కోలుకున్నారు. ఇప్పటి వరకు ఢిల్లీలో 21 మంది మృతి చెందారు.

# ఇకపై 8 గంటల ముందే రైల్వే చార్ట్‌ సిద్ధం!



**హైదరాబాద్‌ (జనంసాక్షి) :** టికెట్ల రిజర్వేషన్లలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు భారతీయ రైల్వేలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. రైలు బయలుదేరడానికి ఎనిమిదిగంటల ముందే రిజర్వేషన్‌ చార్టులను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. అంటే మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరే రైలు రిజర్వేషన్‌ చార్టులు ముందు రోజు రాత్రి 9గంటలకు సిద్ధం చేయబోతున్నది. రైల్వేల్లో ప్రయాణం టికెట్‌ రిజర్వేషన్‌ దశలోనే ప్రారంభమవుతుందని రైల్వే ప్రారంభం కానుండగా.. టికెట్‌ బుకింగ్‌ను సులభతరం చేయడానికి రైల్వేలు అనేక చర్యలు చేపడుతుందని పేర్కొంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ ఇటీవల రైల్వేల్లో తీసుకురానున్న సంస్కరణలకు సంబంధించిన పనుల పురోగతిపై సమీక్షించారని రైల్వేశాఖ తెలిపింది.

టికెటింగ్‌ వ్యవస్థ స్మార్ట్‌గా, పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని చెప్పినట్లు చెప్పింది. ప్రయాణీకుల సౌలభ్యంపై దృష్టి సూచించారని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్‌ చార్ట్‌ రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు తయారవుతున్నది. దాంతో ప్రయాణికుల్లో అనిశ్చితి నెలకొంటున్నది. రైలు టికెట్‌ కన్ఫామ్‌ అవుతుందా? లేదా? అన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికుల్లో అనిశ్చితిని తొలగించేందుకు రైలు బయలుదేరే ఎనిమిది గంటల ముందే రిజర్వేషన్‌ చార్ట్‌ను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనతో రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ ఏకీభవించారు. ఎలాంటి అంతరాయం కలుగకుండా దశలవారీగా దీన్ని అమలు చేయాలని బోర్డుకు సూచించారు. ఈ నిర్ణయంతో వెయిట్‌ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికులపై కొంత వరకు అనిశ్చితి తగ్గుతుంది. వెయిటింగ్‌ లిస్ట్‌ స్టేటస్‌ మరింత ముందుగానే తెలియడంతో దూర ప్రాంతాలు.. శివారు ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు ప్రయోజన కరంగా ఉంటుందని రైల్వే భావిస్తున్నది.

వెయిట్‌లిస్ట్‌ నిర్ధారించబడకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేందుకు మరింత సమయం ఉండనున్నది. కొత్త ప్యాసింజర్‌ రిజర్వేషన్‌ సిస్టమ్‌ ద్వారా ఇప్పుడు నిమిషానికి 1.5 లక్షలకు పైగా టిక్కెట్లను బుక్‌ చేసుకోవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. దాంతో పాటు, జులై ఒకటి నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌, మొబైల్‌ యాప్‌ నుంచి తత్కాల్‌ టికెట్‌ బుకింగ్‌కు సంబంధించి మార్పులు ఉంటాయి. ఇకపై అథెంటికేషన్‌ యూజర్స్‌ మాత్రమే తత్కాల్‌ టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్‌ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. దాంతో పాటు జులై చివరి నుంచి తత్కాల్‌ టికెట్‌ బుకింగ్‌ కోసం వన్‌ టైమ్‌ పిన్‌ ఆధారిత వెరిఫికేషన్‌ జరుగనున్నది. ఈ ఆన్‌లైన్‌ అథంటికేషన్‌ ప్రక్రియలో యూజర్లు డిజి లాకర్‌ అకౌంట్‌ సహాయం తీసుకోవచ్చు. డిజిలాకర్‌, ఏదైనా ఇతర ప్రభుత్వ ఐడీలో సేవ్‌ చేయబడిన ఆధార్‌ కార్డ్‌ డేటాను ధృవీకరణ కోసం ఉపయోగించవచ్చని రైల్వేశాఖ పేర్కొంది.

# బీఆర్‌ఎస్‌ వ్యవహారం ప్రజా విరుద్ధం


**బీజేపీతో బీఆర్‌ఎస్‌ రహస్య ఒప్పందం**

**ఖర్గే సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ : మంత్రి పొన్నం**

**హైదరాబాద్‌ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రానికి తగినదే కాకుండా, నష్టం కలిగించే విధంగా బీఆర్‌ఎస్‌ పార్టీ వ్యవహరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్‌ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్షం తన పాత్రను వదిలి, శత్రుదేశంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇవాళ గాంధీభవన్‌లో హైదరాబాద్‌ జిల్లా కాంగ్రెస్‌ నేతల సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన, సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాల్సిన సమయంలో బీఆర్‌ఎస్‌ మాత్రం కేంద్రంలోని బీజేపీతో ఢిల్లీలో మైత్రి, రాష్ట్రంలో పట్టు పోట్లుతో ఉన్నట్టు బిహేవ్‌ చేస్తోందని విమర్శించారు. "తెలంగాణ రాష్ట్రానికి మీరు ఏం చేసారు?" అని బీఆర్‌ఎస్‌ నేతలను నిలదీశారు. ప్రజలకు నష్టమే కలిగించినందుకు ఎన్నికల్లో సున్నా సీట్లు వచ్చాయన్న మంత్రి, రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్‌ను ప్రజలు పూర్తిగా ఖండిస్తారని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్‌ నేతలు ప్రభుత్వాన్ని అస్థిరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, ప్రభుత్వాన్ని నెల రోజుల్లో పడేస్తామంటూ పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుంటే, ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నాలు బీఆర్‌ఎస్‌ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌ పాలన రాష్ట్రాన్ని అప్పులలో ముంచిందని, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా, తమ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో తగ్గట్లేదని స్పష్టం చేశారు. ఇక జులై 4న జరిగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాల నుంచీ భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు. పార్టీలో కృషి చేసిన వారికి నామినేటెడ్‌ పదవులు అందేలా త్వరలోనే దేవాలయ కమిటీలు, మార్కెట్‌ కమిటీలు సహా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం.. పార్టీ సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజల వరకు తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా, గాంధీభవన్‌లో మాజీ పీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్‌ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌, మాజీ ఎంపీ వి. హనుమంతరావు తదితరులు నివాళులర్పించారు.

# ఢిల్లీలో తెలంగాణ బోనాలు

**తరలివెళ్లిన మహంకాళి ఆలయ కమిటీ..**



**హైదరాబాద్‌ (జనంసాక్షి) :** అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన రాష్ట్ర బోనాల ఉత్సవాలను దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా నిర్వహించనున్నామని లాల్‌ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయం కమిటీ చైర్మన్‌ మారుతి యాదవ్‌ తెలిపారు. ఢిల్లీలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కమిటీ సభ్యులతో కలిసి ఢిల్లీ బయలుదేరివెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం సింహవాహిని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు ఆలయం నుండి లాల్‌ దర్వాజా మోడ్‌ వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడి నుండి సికింద్రాబాద్‌ రైల్వే స్టేషన్‌ వెళ్ళి రైలులో ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌ మారుతి యాదవ్‌ మాట్లాడుతూ.. ఈ నెల 30 తేదీన తెలంగాణ భవన్‌లో ఫోటో ఎగ్జిబిషన్‌ ప్రారంభ కానుందని తెలిపారు. జూలై 1న ఇండియా గేట్‌ నుండి తెలంగాణ భవన్‌ వరకు అమ్మవారి ఘటంతో భారీ ఊరేగింపు నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం ఘటాన్ని తెలంగాణ భవన్‌లో ప్రతిష్ఠాపన చేస్తామని తెలిపారు. 2వ తేదీన పోతరాజును స్వాగతిస్తూ అమ్మవారికి బంగారు, పట్టువస్త్రాలు సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్‌ బి. మారుతీ యాదవ్‌ తెలిపారు. ఢిల్లీ బయలుదేరి వెళ్లిన వారిలో ఆలయ కమిటీ ప్రతినిధులు కె.విష్ణు గౌడ్‌, సి. వెంకటేష్‌, పోసాని సతీష్‌ ముదిరాజ్‌, ఎ.చంద్ర కుమార్‌, ఎ.వినోద్‌ కుమార్‌, ఎస్‌.శేషు నారాయణతో పాటు వంద మంది కమిటీ సభ్యులు ఉన్నారు.

# రెండు మూడు నెలల్లో శివకుమార్‌ సీఎం

**కాంగ్రెస్‌ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**



**బెంగళూరు (జనంసాక్షి) :** కర్ణాటకలోని కాంగ్రెస్‌ ప్రభుత్వంలో త్వరలో మార్పులు జరుగనున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే తెలిపారు. రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్‌ సీఎం అవుతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్‌ హుస్సేన్‌ ఆదివారం రామనగరంలో మీడియతో మాట్లాడారు. ఈ ఏడాది చివర్లో కర్ణాటక ప్రభుత్వంలో నాయకత్వం మార్పు గురించి వస్తున్న ఊహాగానాలపై ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ రెండు, మూడు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్‌ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసని, ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.

కాగా, కర్ణాటకలో కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర కాంగ్రెస్‌ అధ్యక్షుడు కూడా అయిన డీకే శివకుమార్‌ శ్రమ, కార్యాచరణ, వ్యూహాలు కారణమన్నది అందరికీ తెలుసని ఎమ్మెల్యే ఇక్బాల్‌ హుస్సేన్‌ గుర్తు చేశారు. శివకుమార్‌ సీఎం అవుతారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. 'అవును, నేను చెబుతున్నా. విప్లవాత్మక రాజకీయ పరిణామాల కోసం కొంతమంది నాయకులు సూచిస్తున్న తేదీ సెప్టెంబర్‌ తర్వాత జరుగుతుంది. వారు మాట్లాడుతున్నది ఇదే. రెండు మూడు నెలల్లో నిర్ణయం తీసుకుంటారు. డొంక తిరుగుడు కాకుండా నేను నేరుగా చెబుతున్నా' అని అన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370